సమావేశము - V
వాల్యూము - I
నెం. 1

వెల : రూ. 75-00
7 మార్చి, 2020
శనివారం,
(శక సం. 1941,
ఫాల్గుణ శు. - 13)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1. సభా సమక్షంలో పెట్టే పత్రం ... 1
2. సభా సమక్షంలో ఉంచే పత్రాలు ... 1
3. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదన ... 2

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ బి. కమలాకర్
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఐదవ సమావేశము – మొదటి రోజు)

శనివారము, మార్చి 7, 2020

(సభ ఉ.గం. **10.00** లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

MR.SPEAKER:- Please take your seats. I have to acquaint the House that on 6th March 2020, the Governor was pleased to address the Members of this House. A true copy of the Address has been laid on the Table of the House.

ANNOUNCEMENT

I am to announce to the House that Amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary, Legislature up to 12:00 Noon today, i.e., 7th March, 2020.

All the papers included in today's agenda are deemed to have been laid and placed on the Table of the House.

PAPER PLACED:

1. A copy of the report on the **'Decisions of the Business Advisory Committee'** taken at its meeting held on 6th March, 2020.

PAPERS LAID:

1. A copy of the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Ordinance, 2019 **(Telangana Ordinance No.7 of 2019),** as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Telangana Lokayukta (Amendment) Ordinance, 2019 **(Telangana Ordinance No.8 of 2019),** as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

3. A copy in each of the **2nd and 3rd Annual Reports of the Telangana State Technology Services Limited for the Years, 2016-17 and 2017-18 respectively,** as required under Section 394 of the Companies Act, 2013.

4. A copy of the **98th Annual Report & Accounts of the Singareni Collieries Company Limited for the Year, 2018-2019,** as required under Section 394 of the Companies Act, 2013.

ANNOUNCEMENT

MR.SPEAKER:- I am to announce to the House that I have nominated the following Members to be on the panel of Chairman for the Fifth Session.

1. Sri Hanumanth Shinde
2. Sri Manchireddy Kishan Reddy
3. Sri Dharamsoth Redya Naik
4. Mohd Moazam Khan

ఈ రోజు బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులైన శ్రీ షకీల్ ఆమీర్ మహ్మద్‌గారికి మరియు ఆర్మూరు నియోజకవర్గ శాసనసభ్యులైన శ్రీ ఆశన్నగారి జీవన్‌రెడ్డి గారి జన్మదినమైనందున వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరుస్తున్నాను. Now, I request Sri Aroori Ramesh to propose the Motion of Thanks on Address by the Governor.

SRI AROORI RAMESH:- Speaker Sir I beg to move:

That an Address be presented to the Governor as follows:-

"That the Members of Telangana Legislative Assembly, assembled in this Fifth Session are deeply grateful to the Governor for the Address, which she has been pleased to deliver to the Members of Second Telangana Legislative Assembly on 06.03.2020."

MR.SPEAKER:- Now, I request Sri K.P. Vivekananda to second the Motion of Thanks on Address by the Governor moved by Sri Aroori Ramesh.

SRI K.P. VIVEKANANDA:- Speaker Sir, I second the Motion of Thanks on Address by the Governor as proposed by Sri Aroori Ramesh.

MR.SPEAKER:- Motion moved.

శ్రీ ఆరూరి రమేష్ (వర్ధన్నపేట):- అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగంపైన నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా తమరికి ప్రత్యేకంగా చేతులెత్తి నమస్కరిస్తున్నాను. అదే విధంగా, గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారికి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పల్లెల్లో, గూడేలలో, గుడిసెలలో, పట్టణాలలో, తండాలలో, ఆవాసాలలో ఉండే ప్రతి అవ్వ పొందుతున్న అనుభూతిని నిన్న సభలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్‌గారి ప్రసంగంలో స్పష్టంగా చెప్పినట్టు అనిపించింది. గడచిన 5 సంవత్సరాలుగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు చేపట్టిన సంక్షేమ ఫలాలతో పల్లెలు, పట్టణాలు మరియు గ్రామాలలోని ప్రజలు ఎంత సంతోషంగా, ఆనందంగా ఉన్నారో ఒక శాసన సభ్యునిగా నేను ఆ ప్రాంతం తిరిగినప్పుడు అక్కడ ఉన్న గ్రౌండ్ రియాలిటీ ఏ విధంగా ఉన్నదో నిన్న గవర్నర్‌గారి ప్రసంగంలో నేను వినడం జరిగింది.

గత ప్రభుత్వాల పాలకులు తెలంగాణ రాష్ట్రప్రాంతంపైన, లేదా సమైక్య రాష్ట్రంలో ఉన్న పేదలపైన ఏనాడు దూర దృష్టి పెట్టలేదు. దానికి నిదర్శనం గతంలో రూ.200 వృద్ధాప్య పెన్షన్ ఇచ్చి గొప్పలు చెప్పుకున్న అప్పటి పార్టీలు, అప్పటి పాలకులు సమైక్య రాష్ట్రంలో ఉన్న పేదల గురించి కానీ, తెలంగాణ ప్రాంతంలో ఉన్న పేదల గురించి కానీ ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదు. రూ.200లు వృద్ధాప్య పెన్షన్ ఇచ్చి గొప్పలు చెప్పుకున్న ఆ పార్టీలు ఈ రోజు జరుగుతున్న సంక్షేమ పథకాలను గమనిస్తున్నారు. ఏ ఆసరా లేని ముసలవ్వ, వితంతువు, గీత కార్మికులు, నేత కార్మికులు, ఒంటరి స్త్రీలు కేవలం రూ.200లు పెన్షన్ మాత్రమే అందుకునేవారు. కానీ, ప్రస్తుతం రూ.2016లు అందుకుంటున్న ఒంటరి స్త్రీలు, వృద్ధులు ఆత్మవిశ్వాసంతో, ఆత్మ గౌరవంతో నిర్భయంగా ఏ విధంగా జీవనం సాగిస్తున్నారో మన కళ్లముందు కనిపిస్తున్నది. గతంలో ఒక ముసలవ్వకు నలుగురు కొడుకులు ఉంటే, నెలకు ఒక్కరు చొప్పున ఆమె బాగోగులు చూసుకోవాల్సి వచ్చేది. ఆ పరిస్థితి ఈ రోజుల్లో ఉందా? రూ.2016లు వృద్ధాప్య పెన్షన్ వచ్చిన తర్వాత కోడళ్లు పోటీలు పడి అత్తా మా ఇంటి వద్ద ఉండు, నీకు సేవ చేస్తాము, బాగున్నావా, ఛాయ్ తాగుతావా, టిఫిన్ చేశావా అని మాట్లాడే మందలింపు ఉన్నదంటే, కేసీఆర్‌గారు మానవీయ కోణంతో ఆలోచన చేసిన ఈ ఆసరా పెన్షనే దీనికి నిదర్శనం. వృద్ధాప్య పెన్షన్ అమలు విధానం గురించే నిన్న గవర్నర్‌గారు తమ ప్రసంగంలో స్పష్టంగా చెప్పడం జరిగింది.

గతంలో రూ.200లు పెన్షన్ ఇచ్చినప్పుడు ఒక వ్యక్తికి 4కిలోల చొప్పున బియ్యం ఒక కుటుంబానికి 20కిలోల వరకే లిమిట్ ఉన్నదని చెప్పి ఒక కుటుంబంలో ఎంతమంది ఉన్నా 20 కిలోల బియ్యాన్ని మాత్రమే ఇచ్చేవారు. కానీ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రూ.2016 వృద్ధాప్య పెన్షన్‌తోపాటు కుటుంబంలో 10 మంది ఉన్నా ఒక్కొరికి 6 కిలోల చొప్పున 60కిలోల బియ్యాన్ని ఇచ్చి ఆ కుటుంబాన్ని కాపాడుతున్న ప్రభుత్వం ఈ దేశంలో ఏదైనా ఉంది అంటే అది కేవలం తెలంగాణ రాష్ట్రప్రభుత్వమేనని గర్వంగా చెప్పుకుంటున్నాను. ఇప్పుడు సీలింగ్ సిస్టమ్ లేదు, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి ఆరు కిలోల బియ్యాన్ని ఇస్తున్నారు. అధ్యక్షా, మీకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నది. కాబట్టి, ఆ విషయం మీకు తెలియంది కాదు.

గతంలో పాఠశాలల్లో, హాస్టళ్లల్లో పేద పిల్లలకు పెట్టిన భోజనం ఏ విధంగా ఉండేదో మీ అందరికి తెలుసు. గౌరవ

ముఖ్యమంత్రిగారు దూరదృష్టితో ఆలోచించి, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల్లో ఆనందాన్ని చూడాలని, పేద బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని, పేద పిల్లల కోసం ఉన్నత వర్గాల వారు, ముఖ్యమంత్రిగారి పిల్లలు, మనవడు, మనవరాలు ఏ భోజనం అయితే చేస్తున్నారో, అదే భోజనం తెలంగాణ రాష్ట్రంలో వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్న పేద విద్యార్థులకు కూడా అందచేయాలనే గొప్ప ఆలోచనతో సన్నబియ్యం భోజనం ప్రవేశ పెట్టిన దృశ్యం మన కళ్ల ముందు కనపడుతున్నది.

10.10 ఉ. గతంలో ఇంగ్లీషు మీడియం విద్యను అభ్యసించాలంటే ఉన్నత వర్గాలకు చెందిన పిల్లలు కాన్వెంటు స్కూళ్లకో, ప్రైవేటు స్కూళ్లకో వెళ్లేవారు. పేద వర్గానికి చెందిన తల్లిదండ్రులు వారి పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించాలని ఆశపడే వారు. ఈనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కాన్వెంటు స్కూల్ తరహాలో ప్రతి పేద విద్యార్థి సూటు, బూటు, టైవేసుకుని బ్రహ్మాండంగా ఇంగ్లీషు మీడియం చదువుతున్నారని నిన్న జరిగిన గవర్నర్ గారి ప్రసంగంలో పేర్కొన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల వారి కళ్లలో ఆనందాన్ని చూడడంతోపాటు, అన్ని వర్గాల పిల్లలకు హాస్టల్స్‌ను నిర్మించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర రావు గారిదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

గతంలో నేను కూడా సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో చదివాను. ఆనాడు హాస్టల్స్‌లో దొడ్డుబియ్యం పెడుతుంటే, తినలేక హాస్టల్ నుండి పారిపోయి వచ్చిన పరిస్థితులు ఉండేవి. ఈరోజు హాస్టల్స్‌లో ఉండే పిల్లలకు సన్నబియ్యం భోజనంతోపాటు, వారికి మంచి జ్ఞాపక శక్తి పెరగాలని నెయ్యి, పాలు, కోడిగుడ్లతోపాటు వివిధ రకాల టిఫిన్‌లు అందజేస్తున్న పరిస్థితి ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు సెలవు రోజుల్లో కూడా ఇంటికి వెళ్లకుండా హాస్టళ్లల్లో ఉన్న పరిస్థితిని నేను స్వయంగా చూసిన వ్యక్తిగా చెబుతున్నాను. ఎందుకంటే, మా కార్పొరేటర్ రాజు నాయక్ గారి అన్న బిడ్డను వాళ్ల బాబాయ్ హాస్టల్‌కి వెళ్లి తీసుకువద్దామంటే, ఇంటికి వస్తే అదే దొడ్డు బియ్యం, అదే పప్పు చారుతో పెడతారు. మాకు హాస్టల్స్‌లో బ్రహ్మాండంగా మంచి భోజన వసతి ఏర్పాటు చేస్తున్నారు. కాబట్టి మేము సెలవు రోజులలో ఇంటికి రామని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆ విధంగా ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టి కాన్వెంటు స్కూళ్లకు పోటీగా, దీటుగా ప్రభుత్వం స్థాపించిన రెసిడెన్షియల్ గురుకులాలు నడుస్తున్నాయంటే దానికి కారణం ఒక మానవీయ కోణంలో ఈ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి గారి దీక్ష, పట్టుదల ఇందుకు నిదర్శనం.

గతంలో బడుగు, బలహీన వర్గాలలో ఆడబిడ్డ పుడితే అమ్ముకోవడం లేదంటే చంపుకునే పరిస్థితులు ఉండేవి. కాని ఈనాడు వారిని ఉన్నతమైన చదువులు చదివిస్తూ, పెళ్లి వయసు వచ్చేసరికి ప్రభుత్వమే వారికి అండగా నిలబడి, కళ్యాణలక్ష్మి కార్యక్రమం క్రింద రూ.1,00,116/- అందిస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రానిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. 60 సంవత్సరాల భారత స్వాతంత్ర్యంలో అనేక రాజకీయ పార్టీలు ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని పరిపాలించాయి. ఎవరికైనా ఇటువంటి కళ్యాణలక్ష్మి పథకాన్ని తీసుకురావాలనే ఆలోచనే వచ్చిందా అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఒక కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ మాత్రమే కాదు, ఈరోజు మన పేదింటి మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ప్రభుత్వమే అండగా నిలబడి, ఆ మహిళకు ఒక పండంటి బిడ్డను జన్మనివ్వడానికి ఒక పూట భోజనం, పాలతోపాటు కోడిగుడ్డును కూడా ఇచ్చి, ప్రభుత్వ ఆసుపత్రులలో రెగ్యులర్ చెకప్‌లు చేయించి, 8,9 నెలలు వచ్చాక వారు కూలీ పనులకు వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. ఆడబిడ్డ పుడితే రూ.13,000/-లు, మగబిడ్డ పుడితే రూ.12,000/-లు ఇచ్చే సాంప్రదాయం, సంస్కృతి, ఆలోచన ఏ రాష్ట్రంలోనైనా ఉందా అనే విషయం ఒకసారి తమరు ఆలోచన చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రులలో కేసీఆర్ కిట్ అందజేసి, ఆ తల్లిబిడ్డలను ప్రభుత్వ వాహనంలో ఇంటిదగ్గర వదలిపెట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం మన తెలంగాణ

ప్రభుత్వం. ఇలా చెప్పుకుంటూ వెళితే చాలా కార్యక్రమాలున్నాయి. గతంలో కిరణ్‌కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిండు అసెంబ్లీలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం కావాలని అడుగుతున్నారు, తెలంగాణ రాష్ట్రం వస్తే కరెంటు కష్టాలు వస్తాయి, ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది కాబట్టి తెలంగాణ రాష్ట్రం వద్దని చెప్పారు.

ఒక ఉద్యమ నేతే ఈనాడు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తరువాత, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యుత్తు పరిస్థితి ఏవిధంగా ఉందో మనం ఒకసారి ఆలోచన చేయాలి. గతంలో మా నియోజకవర్గానికి చెందిన అప్పటి విద్యుత్తు శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య గారు నిండు సభలో చెప్పారు. కరెంటు కష్టాలుండవు, మీ పంటలు ఎండిపోవు, ఒకవేళ కరెంటు పోతే నేనొక నెంబరు ఇస్తున్నాను, ఆ నెంబరుకు ఫోన్ చేయమని చెప్పారు. కొన్ని రోజులకు వారి సొంత గ్రామమైన కిలాసపూరులో పంటలు ఎండిపోయి, రోడ్డుపై రైతులు ధర్నాలు చేస్తున్న సమయంలో వారు ఇచ్చిన నెంబరుకు ఫోన్ చేస్తే, స్విచ్చాఫ్ వచ్చేది. ఆనాటి ఉద్యమకారులైన కేసీఆర్‌గారు గాని, కేటీఆర్‌గారు గాని, హరీష్‌రావు గారు గాని రోడ్లపైన ధర్నాలు నిర్వహించి కరెంటు కష్టాలను ఎండకట్టిన పరిస్థితిని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈరోజు అటువంటి పరిస్థితి ఉందా అధ్యక్షా?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొన్ని సంవత్సరాలకే సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మనకు రావలసిన విద్యుత్తు వాటా రాకపోయినా, కేంద్ర ప్రభుత్వం నుండి మనకు సహాయం రాకపోయినా బోర్లు, బావులపై వ్యవసాయం చేసుకుంటున్న రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంటును ఇచ్చిన పరిస్థితిని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా వలన పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడమే కాకుండా, గౌరవ ముఖ్యమంత్రిగారు కలలు కన్న కోటి ఎకరాల మాగాణి కూడా సాకారం అవుతున్నది. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలను మరమ్మతు చేసి, వాటిలో గోదావరి జలాలను పారించడం జరుగుతున్నది. వ్యవసాయం దండగా అనే నానుడి నుండి వ్యవసాయం పండుగగా చేయడానికి ఒక వ్యవసాయ బిడ్డ, ఉద్యమనేత అయిన గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో కోటి ఎకరాల మాగాణి చేసి వ్యవసాయం చేసుకునే కుటుంబాలకు అండగా ఉండి, ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయడం చాలా గర్వకారణంగా నేను భావిస్తున్నాను.

మా వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి, హసన్‌పర్తి, హనుమకొండ మండలాల్లో ఇప్పటికీ అక్కడున్న కాలువలు ఎండిపోకుండా, ఎస్సారెస్పీ నుండి నీళ్లు రావడం వలన ఆ ప్రాంత ప్రజలు ఆనందంతో, బ్రహ్మాండంగా వ్యవసాయం చేసుకుంటున్నారు. ఒకవైపు సాగునీరుతోపాటు మరోవైపు రైతుల కోసం ప్రభుత్వం ఆలోచన చేసి మా రైతన్నలు అప్పులకోసం బ్యాంకులు, వడ్డీ వ్యాపారస్తుల చుట్టు తిరగకూడదని రైతుబంధు పథకం క్రింద ఎకరానికి రెండు పంటలకు కలిపి రూ.10,000/-లు చొప్పున అందజేసే కార్యక్రమాన్ని భారతదేశంలో ఏ రాష్ట్రమైన చేస్తుందా, ఒకసారి ఆలోచన చేయాలని మీద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ఒకరైతు అనుకోకుండా మరణించినప్పుడు ఎంఎల్‌సిలు గాని, ఎంఎల్ఏలు గాని, మంత్రులుగాని వెళ్లి వారిని పరామర్శించి, రూ.2,000లో, రూ.3,000లో చేతులో పెట్టి వచ్చేది తప్ప, ఆ కుటుంబాన్ని ఆదుకోలేని పరిస్థితి ఆనాడు ఉండేది. అందుచేత వారి కుటుంబాలు రోడ్డున పడేవి. కాని ఈనాడు అటువంటి పరిస్థితి రాకుండా రైతు చనిపోయిన పది రోజులలో 5 లక్షల రూపాయలు నేరుగా వారి కుటుంబానికి వెళ్లే విధంగా రైతు బీమా పథకాన్ని తీసుకురావడం జరిగింది.

నిన్న గవర్నర్ గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం చిన్న రాష్ట్రమైనా, అనతి కాలంలోనే అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని స్పష్టంగా చెప్పారు. ఈనాడు హైదరాబాదులో పెట్టుబడిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టిఎస్ ఐ-పాస్ ద్వారా ఒక బ్రహ్మాండమైన పారిశ్రామిక విధానాన్ని తీసుకువచ్చి, అనేక పరిశ్రమలను, కంపెనీలను తెలంగాణ రాష్ట్రానికి వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది. వాటివల్ల అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో

చూపించే విధంగా కేటిఆర్ గారు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. భారతదేశంలోని 28 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం క్రింద గోదావరి జలాల నుండి నీటిని తీసుకు వచ్చే కార్యక్రమం ఈరోజు మన కళ్ల ముందు కనిపిస్తోంది.

10.20 ఉ. అదేవిధంగా బిటి రోడ్లు, డబుల్ లైన్ రోడ్లు, సిసి రోడ్లు, రెండు పడకల ఇండ్లు ఇతరత్రా ఏ కార్యక్రమం తీసుకున్నా అన్ని నియోజకవర్గాలకు సమానంగా అభివృద్ధి చేస్తున్న నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదేనని తమరికి మనవి చేస్తున్నాను. గతంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు పులివెందుల అభివృద్ధి చెందింది, చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కుప్పం నియోజకవర్గం అభివృద్ధి చెందింది, కిరణ్‌కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నగరి నియోజకవర్గం అభివృద్ధి చెందింది ఇలా చెప్పుకుంటుపోతే గతంలో సమైఖ్య రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రులు ప్రాంతాలవారీగా, నియోజకవర్గాలవారీగా వివక్ష ఉండేది. కానీ, ఏ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే గౌరవ ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళ్లి విన్నవించకపోయినా ప్రతి పథకాన్ని అన్ని నియోజకవర్గాలకు సంపూర్ణంగా అమలు చేస్తున్న ఘనత మా నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి దక్కుతుందని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ఆర్థిక వాంద్యంతో రాష్ట్రం కొట్టుమిట్టాడుతున్నా, కేంద్ర సహాయం అడగకుండా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఏ ఒక్క పథకాన్ని కూడా నిధులు కోత పెట్టకుండా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. గతంలో కేంద్రం నుండి ఏదైనా కోత జరిగితే నెపం కేంద్రంపైన పెట్టి పథకాలను ఎత్తేసిన సాంప్రదాయం ఉండేది. కానీ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రారంభించిన పథకాలన్నింటిని అమలు చేస్తూ, ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కుంతుందని తమరి ద్వారా మరొక్కసారి మనవి చేస్తున్నాను.

ఆసరా పింఛన్లు, కుటుంబంలో ఒక్కొక్క సభ్యునికి ఆరు కిలోల బియ్యం, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్లు, కంటి వెలుగు, ఇంటింటికి స్వచ్ఛమైన శుద్ధి చేసిన గోదావరి జలాలు పంపించే కార్యక్రమం పథకాలలో ఎక్కడా నిధుల కోత పెట్టలేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 57 సంవత్సరాలు వయస్సు నిండిన వారికి కూడా వృద్ధాప్య పెన్షన్ ఇవ్వడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో ఆలోచన చేస్తున్నారు. గతంలో ఎన్నికల హామీలు ఎన్నికల వరకే కానీ, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన విధానం ఎన్నికల మానిఫెస్టోనే మాకు బైబుల్, ఖురాన్, భగవద్గీతతో సమానంగా భావించి ప్రజల వద్దకు ఎన్నికలకు వెళుతున్నాం కాబట్టే, ఏ ఎన్నికల్లో అయినా ప్రజలు టీఆర్ఎస్ పార్టీకే పట్టం కడుతున్నారు. గతంలో పాలన గురించి రెండు మూడు విషయాలు తమరి దృష్టికి తీసుకువస్తాను. సంక్షేమ కార్యక్రమంలో నెం. 1 రాష్ట్రంగా, అభివృద్ధిలో ప్రథమ స్థానంలో గౌరవ ముఖ్యమంత్రిగారు నిలిచిన పరిస్థితులు, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో సాగునీటి కోసం ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి, పాత ప్రాజెక్టులు పూర్తి చేసి, కాళేశ్వరం పూర్తి చేసి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చెరువులు, కుంటలు నింపే కార్యక్రమం గురించి మీకు స్పష్టంగా చెప్పడం జరిగింది.

గతంలో రాష్ట్రంలో విష జ్వరాలు వచ్చేవి. ఇప్పుడు వస్తున్నాయా? గతంలో కరెంటు కోత, మంచి నీటి కొరత, సాగునీటి కష్టం, మాఫీయా, భూ కబ్జాలు, గుడుంబా బట్టీలు, ఆత్మహత్యలు, ఆకలి చావులు, మత కల్లోలాలు, కర్ఫ్యూలు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉందా అనే విషయాలను ఆలోచన చేయాలని కోరుతున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో స్పష్టంగా తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ, సంస్కృతి విధానంతోపాటు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని కళ్లకు కట్టినట్లుగా ఉన్నందున గవర్నర్ గారి ప్రసంగానికి గౌరవ సభ్యులందరూ మద్ధతు తెలపాలని తమరి ద్వారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.పి. వివేకానంద (కుత్బుల్లాపూర్):- అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు. గవర్నర్ గారి సుధీర్ఘమైన ప్రసంగంలో క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలను చాలా స్పష్టంగా వారు అవిష్కరించారు. అన్ని రంగాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించకపోయినా, ముఖ్యమైన కార్యక్రమాలు, అంశాల గురించి మన దృష్టికి, సభ దృష్టికి తీసుకువచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాను. ముఖ్యంగా వారి ప్రసంగంలో ఉద్యమనాయకుడే ముఖ్యమంత్రిగా ఉండడం మనందరి అదృష్టం అని చెప్పిన మాట వాస్తవం. గౌరవ ముఖ్యమంత్రిగారు 2001వ సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మారుముల గ్రామాలు, గుడాలు, బస్తీలు, వాగులు, వంకలన్నింటీని పేరు పేరున తన మనసులో పెట్టుకున్న సంగతి ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నారాయణ్‌పేట సౌత్‌కి వెళ్లినా, నార్త్‌కి వెళ్లినా, ఏ నియోజకవర్గంలో ఏ వాగులు ఉంటాయి, వనరుల గురించి చెప్పగలిగే శక్తి సామర్థ్యాలు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి తప్ప మరెవ్వరికీ లేదనే విషయం చెప్పక తప్పదు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో గడచిన ఆరు సంవత్సరాల్లో సుస్థిరమైన అభివృద్ధిని సాధించుకున్నాము. దేశ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ప్రభావంతో చాలా రాష్ట్రాలు మెకబుడిపోతుంటే మన తెలంగాణ రాష్ట్రం దానిని అధిగమించి ముందుకు వెళుతున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అంతేకాకుండా సంపద, సుస్థిరాభివృద్ధి విషయంలో ఎప్పటికప్పుడు సరిదిద్దుకుంటూ వనరులను జాగ్రత్తగా కాపాడుకుంటూ ముందుకు పోతున్న విషయాన్ని తమరి ద్వారా గుర్తు చేస్తున్నాను. అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పిస్తూ, సమాజంలో అసమానతలను రూపుమాపుతున్న రాష్ట్రాలలో నూటికి 95శాతం మార్కులతో దేశంలోనే ప్రథమ స్థానంలో మన తెలంగాణ రాష్ట్రం నిలిచిందని చెప్పక తప్పదు. ఐక్యరాజ్యసమితి 2030వ సంవత్సరం వరకు సుస్థిరాభివృద్ధి కోసం ఏ విధంగానైతే లక్ష్యాలను ఏర్పాటు చేసుకున్నారు. మన దేశంలో కూడా నీతి ఆయోగ్ వారు దేశ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ఏర్పాటు చేసి ముందుకు వెళుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా సాధ్యమవుతున్న ఫలితాల ద్వారా నీతి ఆయోగ్ వారు 2018, 2019వ సంవత్సరంలో విడుదల చేసిన ర్యాంకుల జాబితాలో తెలంగాణ రాష్ట్రం మూడవ స్థానంలో ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యమాల సమయంలో అన్ని జిల్లాలు పర్యటించిన ఫ్లోరైడ్ బాధితుల గురించి చాలా సందర్భాలలో ప్రస్తావించిన సంగతి మనం చూశాము. మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ఇంతకు ముందు గౌరవ సభ్యులు రమేష్ గారు చెప్పినట్లు పార్టీలకతీతంగా 119 నియోజకవర్గాల్లో నల్లాల ద్వారా తాగునీరు ఇస్తామని చెప్పి, ఇచ్చిన మాట నిలబెట్టుకుని, గత ఎన్నికల్లో సాధించిన ఘనత కచ్చితంగా మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదేనని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పారిశ్రామిక వాడ, కలుషితమైన ప్రాంతం, భూగర్భ జలాలు కలుషితమై, సరైన తాగునీరు రాక, పదిహేను రోజులకు ఒకసారి వచ్చే తాగునీటి కోసం బిందెలు పట్టుకొని రోడ్డు మీద నిలబడ్డ సంఘటనలు నేను గెలిచిన కొత్తలో చూశాను. కానీ, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నియకత్వంలో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రకటించి ముందుకు వెళ్లిన తరువాత హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో తాగునీరు లేక సతమతమవుతున్న తరుణంలో గోదావరి జలాలను తీసుకువచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది, కేటీఆర్ గారిది అని తమరి ద్వారా తెలుపుతున్నాను.

10.30 ఉ. 2007లో కేసీఆర్ గారి నాయకత్వంలో ఉద్యమంలో పని చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. హైదరాబాదు నగరానికి చెందిన నాయకులందరినీ నల్గొండ జిల్లాలో మండలానికి ఒకరి చొప్పున ఇన్‌ఛార్జ్‌లను పంపించారు. హైదరాబాద్ టీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులుగా పెద్దలు పద్మారావు గారు ఉండేవారు. వారి నాయకత్వంలో మేము నల్గొండ జిల్లాకు వెళ్లాం. నల్గొండ నియోజకవర్గం, కనగల్ మండల ఇన్‌ఛార్జ్‌గా నేను అక్కడికి వెళ్లాను. అక్కడి గ్రామాలలో ఫ్లోరైడ్ బాధితుల పరిస్థితులు

చాలా దారుణంగా ఉండేవి. కానీ ఈరోజు ఎంత శుభ పరిణామమంటే, మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు ఇవ్వడంతో ఫలితాలు బ్రహ్మాండంగా వచ్చాయి. మనం చెప్పడం కాదు, Indian Natural Resource Economics and management (INREM) Foundation అనే ఒక ఎన్‌జీఓ ఇచ్చిన స్టేటుమెంటు ఏమంటే - they categorically stated that there were no new cases of Fluorosis reported in Nalgonda district in the last six years due to the sincere efforts of State Government in implementing Mission Bhagiradha. కేసీఆర్ గారు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. గవర్నర్ గారి ప్రసంగం ముగిసిన తర్వాత ప్రతిపక్షనాయకులు బయటకెళ్లి మాట్లాడిన మాటలు కొంత బాధ కలిగించాయి. కేసీఆర్ గారు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు, అసలు గవర్నర్ ప్రసంగంలో ఏమీ లేదని చెప్పారు. కానీ వాస్తవ పరిస్థితులు చూస్తే పరిస్థితి అర్థమవుతుంది.

మేము చేసిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల 88 సీట్లు గెలుచుకొని మళ్లీ మేము అసెంబ్లీకి రాగలిగాము. ఇక్కడికి రావడమే కాదు, తర్వాత జరిగిన ఫలితాలను కూడా చూశాం. జిల్లా పరిషత్ ఎన్నికలు తీసుకున్నా, గ్రామ పంచాయతీ ఎన్నికలు తీసుకున్నా, మున్సిపల్ ఎన్నికలు తీసుకున్నా, మొన్న జరిగిన సహకార సంఘాల ఎన్నికలు తీసుకున్నా. అన్ని ఎన్నికలలో వార్ వన్‌సైడ్ అయింది, ఎక్కడా పోటీ కనిపించిన పరిస్థితి లేదు. అధ్యక్షా, నా నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల అనుభవాన్ని మీతో పంచుకోవాలి. మా నియోజకవర్గంలో కొత్తగా నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పడింది. అక్కడ సుమారు రెండు లక్షల జనాభా ఉంటుంది. 33 డివిజన్లతో కార్పోరేషన్ ఏర్పడింది. ఈ 33 డివిజన్లలో కాంగ్రెస్ కానీ, బిజెపి కానీ ఒక్కటంటే ఒక్కసీటు కూడా గెలవలేదు. టిఆర్ఎస్, దాని మిత్రపక్షాలు, ఇండిపెండెంట్లు గెలిచారు తప్ప కాంగ్రెస్, బిజెపిలు గెలవలేదు. సగానికి సగం డివిజన్లకు అసలు అభ్యర్థులే వాళ్లకి లేరు. పోటీకి నిలబడడానికి భయపడ్డారు. చివరకి వాళ్లు ఎటువంటి రాజకీయాలకు అలవాటు పడ్డారంటే, టిఆర్ఎస్ పార్టీ టిక్కెట్లు ఇవ్వకపోతే మా పార్టీలోకి వస్తే ఇస్తామని వాళ్లు వెయిట్ చేసిన సందర్భాలున్నాయి. ఇండిపెండెంట్లుగానైనా నిలబడుతాం కానీ కాంగ్రెస్, బిజెపిల తరపున నిలబడమని అభ్యర్థులు అన్నారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించగలిగాం కాబట్టే ప్రజలు జరిగిన అన్ని ఎన్నికలలో మాకు విజయాన్ని కట్టబెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

రెండు గదుల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయా, ఇస్తున్నామని చెబుతున్నారు కానీ ఎక్కడ ఇస్తున్నారో చెప్పాలని ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో 16వేల ఇళ్ల నిర్మాణాల పనులు నడుస్తున్నాయి. వాళ్లకు కనబడకపోవచ్చు, ఈ సభ ద్వారా అందరికీ తెలియాలని ఈ ఫోటోలు తీసుకొచ్చాను సార్ (ఈ సందర్భంగా తన చేతిలో నిర్మాణంలో ఉన్న ఇళ్ల ఫోటోలను సభలో ప్రదర్శించారు). త్వరలోనే అర్హులైన వారికి పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇది మామూలు కన్‌స్ట్రక్షన్ కాదు. ఈ ఇళ్లు బ్రహ్మాండంగా పూర్తయ్యాయి. హైదరాబాదు నగరంలో బెస్ట్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలు ఏవంటే అపర్ణా గ్రూప్ మరియు మైహోమ్ గ్రూప్. కన్‌స్ట్రక్షన్‌లో ఈ రెండు కంపెనీలు పాటించే ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా మన తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ఇచ్చే రెండు గదుల ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. క్వాలిటీలో ఎక్కడా లోపం లేదు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పదే పదే చెప్పారు. ఇది డిగ్నిటీ హౌసింగ్ స్కీము, పేదల ఆత్మ గౌరవం పెంచే విధంగా మనం ఇళ్లు నిర్మించి ఇస్తాం తప్ప గత పాలకుల మాదిరిగా డబ్బా ఇళ్లు ఇవ్వొద్దని చెప్పిన సంగతి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. రెండు గదుల ఇళ్లు కావాలని శాసన సభ్యులందరికీ దరఖాస్తులు వస్తే, సియం గారు, కేటీఆర్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఎక్కడా కూడా తారతమ్యం లేదు. మతం, కులం, ప్రాంతం, పార్టీలు చూడం, పేదవాళ్లయి ఉండి అర్హత కలిగి ఉంటే కచ్చితంగా వాళ్లకు కలెక్టర్ గారి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో ఇళ్లు కేటాయిస్తాం తప్ప గత పాలకుల మాదిరిగా సొంత ఇంటి మనుషులకు, డ్రైవర్లకు, గన్‌మెన్లకు ఇచ్చుకునే పరిస్థితి ఉండదు. అర్హులైన పేదలకే ఇస్తామని పదేపదే కుండ బద్దలు కొట్టినట్లుగా చెప్పిన విషయాన్ని గుర్తు

చేస్తున్నాను. రాబోయే రోజుల్లో ఆ ఇళ్లను పంపిణీ చేస్తే విషయం మీకే తెలుస్తుంది.

విద్యుత్తు విషయానికి వస్తే తలసరి వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్. ఇది అభివృద్ధికి సూచిక. ఇది డెవలప్‌మెంటుకు ఒక బెంచ్‌మార్క్. గతంలో 778 మెగావాట్ల స్థాపిత కెపాసిటీ ఉంటే, ఈరోజు స్థాపిత కెపాసిటీ 16000 పైచిలుకు మెగావాట్లకు చేరింది. ఈ సందర్భంగా ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారు అదే చైర్లో ఉండి చెప్పారు, ఇప్పుడున్న స్థాపిత విద్యుత్తు కెపాసిటీ సరిపోదు, రాబోవు రోజుల్లో దాన్ని డబుల్ చేసి చూపెడతామన్నారు. అప్పుడు ఆరోజు అక్కడున్న ప్రతిపక్ష నాయకులు ఏమన్నారంటే, నిజంగా మీరు డబుల్ చేస్తే మీకు ఇదే కుర్చీలో పాలాభిషేకం చేస్తామన్నారు. కానీ దురదృష్టం ఏమంటే, ఆ నాయకులను ప్రజలు గుర్తించి అసెంబ్లీకి పంపించలేదు, బయటే ఉంచేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని ముందుకు పోతున్న ఘనత కేసీఆర్ గారికే దక్కుతుంది. వారు గవర్నర్ ప్రసంగం ద్వారా చాలా స్పష్టంగా మరొకసారి ఆ విషయాన్ని సభ దృష్టికి తీసుకొచ్చారు.

సాగునీటి ప్రాజెక్టుల విషయం చూస్తే, అమెరికాలో ఉండే మన రాష్ట్ర ప్రజలు కానీ, భారతీయులు కానీ గతంలో ఏమనేవారంటే, అమెరికాలో ఈ ప్రాజెక్టు ఉంది, చైనాలో ప్రాజెక్టు, సిడ్నీలో ఈ ప్రాజెక్టు ఉందని చెప్పేవారు. కానీ ఈరోజు మనందరమూ గర్వపడే విధంగా, తలెత్తుకునే విధంగా ప్రపంచంలోనే అతి పెద్ద మల్టీ లెవెల్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టని పేరొచ్చిన సంగతిని మీకు గుర్తు చేస్తున్నాను. అమెరికాలో చదువుకొని, అక్కడే స్థిరపడ్డవారు ఫోన్లు చేసి, మేము హైదరాబాదుకు వస్తున్నాం, మాకు కాళేశ్వరం ప్రాజెక్టును చూపించమని అడుగుతున్నారు. పాలమూరు నుంచి వలసలు అగిపోయాయి, బయటి దేశాలలో స్థిరపడ్డ భారతీయులు మన రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలను చూసి అభినందిస్తున్నారంటే అది గర్వపడవలసిన సందర్భమని మనవి చేస్తున్నాను. ఇరిగేషన్ ప్రాజెక్టుల ఫలితాలు మన కళ్లకు కట్టినట్లుగా కనబడుతున్నాయి. ఒకసారి అలా తిరిగివస్తే తెలుస్తుంది. రూములో కూర్చొని మాట్లాడడం, ప్రెస్ మీట్స్ పెట్టి చెప్పడం కాదు. కొంచె అలా గ్రామాల్లోకి పోయి తిరిగి చూస్తే, నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి, పొలాలు ఎలా ఉన్నాయి, చెరువులు ఏరకంగా నిండుగా ఉన్నాయో చూస్తే పరిస్థితి అర్థమవుతుంది.

మొన్న జరిగిన మున్సిపల్ ఎలక్షన్స్‌లో కొంపల్లి ప్రాంతంలో ఒక వార్డుకు ప్రచారం నిమిత్తం వెళ్లాను. అక్కడ ఒక ఇంటికి వెళితే గోవిందరెడ్డి అనే ఒక 58 సంవత్సరాల పెద్దాయనను కలిశాము. మమ్మల్ని ఇంట్లోకి పిలిచి కూర్చోబెట్టి మాట్లాడారు. మీరు ఎక్కడా తిరుగొద్దు, కచ్చితంగా కేసీఆర్ గారు నిలబెట్టిన అభ్యర్థిని గెలిపిస్తాం, కానీ మీ కౌన్సిలర్‌ను మంచిగా పని చేయమని చెప్పండని టీ తాగించి పంపారు. మేము ఆశ్చర్యపోయి, ఎందుకు ఇంత సంతోషంగా ఉన్నావ్ పెద్ద మనిషీ అని అడిగితే నాది వనపర్తి జిల్లా, పెద్ద మందడి మండలం, తొడిగుంటపల్లి గ్రామమని చెప్పాడు. ఆయన పది సంవత్సరాల చిన్న వయసులో వాళ్ల ఊరి చెరువులో నీళ్లు చూశారట. సుమారు 40 సంవత్సరాల తర్వాత, అంటే నాలుగు దశాబ్దాల తర్వాత మళ్లీ ఇప్పుడు వాళ్ల ఊరిలో చెరువు అలుగు పారిందని ఆనంద భాష్పాలు రాలుస్తూ సంతోషం వ్యక్తం చేశారు. గడచిన 40 సంవత్సరాలలో ఎంతోమంది ముఖ్యమంత్రులు, నాయకులు, పార్టీలను చూశాం, ఏమీ చేయలేదు. కానీ కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకొన్నారు, ఆయన మామూలు భగీరథుడు కాదు, అపర భగీరథుడని చెప్పిన సంగతిని గుర్తు చేస్తున్నాను. మాకు అటువంటి అనుభవాలు ప్రజల్లోంచి వస్తున్నాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగే ఎన్నికలలో ఫలితాలను ప్రజలు మాకు అనుకూలంగా ఇస్తున్నారనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

గతంలో వ్యవసాయాన్ని లాభసాటిగా చేయలేకపోయారు. విత్తనాలు, ఎరువుల కోసం రైతులందరూ తమ చెప్పులను లైనులో పెట్టేవారు. కానీ ఈరోజు సకాలంలో రైతులందరికీ విత్తనాలు, ఫర్టిలైజర్స్ అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత కచ్చితంగా ఈ ప్రభుత్వానికి, కేసీఆర్ గారికి దక్కుతుందని చెప్పక తప్పదు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చాలా

సందర్భాలలో చెప్పేవారు. అసెంబ్లీ సమావేశాలలో, ప్రెస్ మీట్స్‌లో మాట్లాడుతూ, వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలని చెబుతుంటే అది ఏ రకంగా సాధ్యమవుతుందని మేము ఆశ్చర్యపోయే వాళ్లం. ఈరోజు ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించి ఏ భూమిలో ఏ పంటలు వేస్తే దిగుబడులు అధికంగా వస్తాయో తెలుసుకోవడానికి భూసార పరీక్షలు చేయించి, ఆ పంటలు వేయిస్తూ వ్యవసాయాన్ని లాభాల బాట పట్టించారు.

మన రాష్ట్రంలో అత్యధికులు వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారు. అధ్యక్షా, మీకు కూడా బాగా తెలుసు, గతంలో మీరు వ్యవసాయ శాఖామాత్యులుగా పని చేశారు. ఎక్కువ మంది రైతులు వరి, పత్తి, మామిడి వంటి పంటలు వేసుకొని లాభాలు తెచ్చుకోలేక నష్టాలలో కూరుకుపోయిన సందర్భాలను మనం చూశాం. అందుకే ఏ భూమి ఏ పంటకు అనుకూలంగా ఉంటుందో భూసార పరీక్షలు చేయించి, తద్వారా కమర్షియల్ క్రాప్స్ వేసుకుంటే బాగుంటుందని చెప్పడం జరిగింది. మిత్రులు బాల్క సుమన్ గారు, నేను ఒక సందర్భంలో ఆయిల్‌పామ్ పంట గురించి చర్చించుకోవడం జరిగింది. మన తెలంగాణ స్టేట్ ఆయిల్‌ఫెడ్ ఒక జీఓ జారీ చేసింది. ఒక పామాయిల్ ఫ్యాక్టరీ పెట్టడానికి టిఎస్ ఆయిల్‌ఫెడ్ సిద్ధంగా ఉంది, కాకపోతే 7500 ఎకరాలలో పామాయిల్ పంటను వేయాలనే ప్రతిపాదన పెట్టారు. మొన్న చెన్నూరు నియోజకవర్గంలో పామాయిల్ పంటను చూడాలనుకున్నాం కానీ ఈ అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున వెళ్లలేకపోయాం. బాల్క సుమన్ గారు అక్కడ రైతులను ప్రోత్సహిస్తూ, వారు సొంతంగా 12 ఎకరాలలో పామాయిల్ సాగు చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనను స్ఫూర్తిగా తీసుకుని, అక్కడ ఉండే వ్యవసాయాధికారులు, జిల్లా యంత్రాంగాన్ని తీసుకెళ్లి, ప్రత్యామ్నాయ పంటలు, కమర్షియల్ క్రాప్స్ వేసేలా రైతులను ప్రోత్సహిస్తూ వ్యవసాయంలో నష్టాలు రాకుండా లాభాలు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తున్న సంగతిని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

10.40 ఉ. అంతే కాకుండా పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి గురించి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే సభాపతి గారి నివాసం కూడా ఉన్నది. ఉత్తర తెలంగాణలోని మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులందరూ మా నియోజకవర్గంలోనే ఉంటారు. సభ్యులు రసమయి బాలకిషన్ గారు, పద్మా దేవెందర్‌రెడ్డి గారు, హన్‌మంత్ షిండే గారు మా నియోజకవర్గంలోనే నివాసముంటున్నారు. అంటే మా నియోజకవర్గంలో గ్రామస్థాయి వార్డు మెంబర్ నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు నివాసముంటున్నారు. వీరందరికీ సర్పంచులందరితో చాలా దగ్గరి పరిచయాలుంటాయి. గతంలో ఉన్న సర్పంచులందరూ ఉద్యోగ రీత్యా, వ్యాపార రీత్యా హైదరాబాదు నగరంలో స్థిరపడ్డారు. కానీ పంచాయతీరాజ్‌లో కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టిన తరువాత సర్పంచులందరూ గ్రామాలలోనే ఉండి పల్లె ప్రగతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ పల్లె ప్రగతిలో భాగంగా ప్రభుత్వం నుంచి కొత్త ట్రాక్టర్లు, కొత్త నర్సరీలు వచ్చిన తరువాత ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్నారు.

ఈరోజు పట్టణ ప్రగతిలో కూడా మొన్న ఎన్నికలలో గెలుపొందిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఛైర్మన్‌లు, మేయర్లు, వైస్ ఛైర్మన్‌లందరూ ప్రజల మధ్యలోనే ఉంటూ చాలా ఉత్సాహంగా పనిచేస్తుంటే ప్రజలు స్వాగతిస్తున్నారు. వీరు ప్రజల మధ్యకి వెళ్లి రాబోయే సంవత్సరాలలో ఫలానా పనులు చేయడానికి వనరులను ఏ రకంగా సమకూర్చుకుంటాం, ఏ రకమైన సమస్యలున్నాయి, వాటి పరిష్కారానికి చక్కటి ప్రణాళికను ప్రకటిస్తూ పనిచేస్తుంటే ప్రజలు మన ప్రజాప్రతినిధులపైన విశ్వాసం వ్యక్తం చేస్తున్నారనే సంగతి మన గవర్నర్ గారి ప్రసంగం ద్వారా తెలిసిందని తెలియజేస్తున్నాను. పరిపాలనా సంస్కరణలకు సంబంధించి ప్రభుత్వం ఏ స్కీమును ప్రవేశపెట్టినా అవి అర్హులైన పేద ప్రజలకందరికీ అందే విధంగా, అభివృద్ధి కార్యక్రమాలు కూడా కిందిస్థాయి వరకు చేరుకునే విధంగా ముందుకు సాగుతున్నారు. గతంలో రంగారెడ్డి జిల్లా అంటే వికారాబాద్, తాండూర్, మేడ్చల్, కుత్బుల్లాపూర్ వంటి తాలూకాలతో చాలా పెద్ద జిల్లాగా

ఉండేది. కానీ రంగారెడ్డి జిల్లాను మూడు జిల్లాలుగా చేసిన తరువాత మా మేడ్చల్ జిల్లా చాలా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నది. ఎందుకంటే మాకు మంచి మంత్రి, మంచి కలెక్టర్ ఉన్నందుకు మేము అదృష్టంగా భావిస్తున్నాము. గతంలో పది జిల్లాలుగా ఉన్న వాటిని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 33 జిల్లాలు చేయడం, 43గా ఉన్న రెవెన్యూ డివిజన్లను 73 చేయడం, 459గా ఉన్న మండలాలను 590 చేయడం, 52గా ఉన్న మునిసిపాటీలు 128 చేయడం, 6 కార్పోరేషన్‌లను 13 కార్పోరేషన్‌లుగా చేయడం, 8,690గా ఉన్న గ్రామ పంచాయతీలను 12,750 గ్రామ పంచాయతీలుగా చేయడం జరిగింది. ఇవన్నీ చేస్తుంటే గత పాలకులు ఇన్ని జిల్లాలు చేయడం అవసరమా, ఇన్ని జిల్లాలలతోని అవుతుందా అని అన్నారు. కానీ ఇప్పుడు ఎంత బ్రహ్మాండంగా కలెక్టర్ కావాలంటే నిమిషంలో అందుబాటులోకి వస్తున్నాడు. గతంలో కలెక్టర్‌ను కలవాలంటే పెద్ద గగనంగా ఉండేది. ఇప్పుడు ఎక్కడ చిన్న సమస్య వచ్చిన కలెక్టర్లు చిటికెలో వచ్చేస్తున్నారు. ఈ పరిపాలనా సంస్కరణలను మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఎంతో ముందు చూపుతో చాలా లోతుగా వారు అధ్యయనం చేశారు కాబట్టే ఇవన్నీ సాధ్యపడుతున్నాయని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

ప్రజారోగ్యం గురించి గవర్నర్ గారి ప్రసంగంలో చాలా చక్కగా చెప్పారు. ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు ఏ రకంగా పెరిగాయి, ఇన్‌ఫాంట్ మొర్టాలిటీ ఏ రకంగా తగ్గింది, ఏ రకంగా మరణాలన్నింటిని కంట్రోల్ చేస్తూ వస్తున్నారనేది మనకందరికీ తెలుసు. అంతే కాకుండా గ్రేటర్ హైదరాబాదులోని మురికివాడలలో నివసించే ప్రజలు చాలావరకు పేదప్రజలు, వారు పొట్ట చేత పట్టుకొని నగరానికి వచ్చి చాలా మంది ఇక్కడ స్థిరపడ్డారు. అలాంటి వారికి సరైన వైద్యం అందక గతంలో వివిధ రకాల రోగాల బారిన పడిన పరిస్థితులను చూసి కూడా మేం నిస్సహాయత వ్యక్తం చేసిన పరిస్థితులు ఉండేవి. ఇందాక రమేష్ గారు మాట్లాడుతూ చెప్పినట్లుగా ఎవరైనా మా సహాయం కోరి మా దగ్గరికి వస్తే మహా అంటే రూ.5వేలు సహాయం చేసేవాళ్లం కానీ వారిని కాపాడుకోలేని పరిస్థితులు గతంలో ఉండేవి.

ఇలాంటి పరిస్థితుల నుంచి డివిజన్‌కు రెండు బస్తీ దవాఖానాలను ఇస్తామని గవర్నర్ గారి ప్రసంగం ద్వారా తెలిసింది. అవసరమనుకుంటే వాటిని 350కి పెంచుకోవడం చాలా శుభపరిణామం. గత శాసనసభ సమావేశాలలో ప్రతి నియోజకవర్గానికి పదహారు బస్తీ దవాఖానాలు కావాలని కోరాను. కానీ ఇప్పటి లెక్క ప్రకారం చూస్తే ఇంకా అయిదు బస్తీ దవాఖానాలు ఎక్కువ వస్తున్నాయి, చాలా సంతోషం.

ఈ మధ్య జరిగిన బయో ఏషియా సదస్సుకు సంబంధించి గౌరవ ఐ.టి మరియు ఇండస్ట్రీస్ మినిస్టర్ గారి ఆధ్వర్యంలో దావోస్ వెళ్లి మేం చూశాము. దావోస్ సదస్సు ప్రపంచంలోనే పెద్ద సదస్సు. దీనికి కేంద్ర ప్రభుత్వం స్థాయి నుంచి సదరు సదస్సుకు హాజరవుతారు. కానీ ఆ స్థాయిలో మన తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని పెంచే విధంగా, మేమందరం గర్వపడే విధంగా విశ్వవేదికపై మన తెలంగాణ రాష్ట్ర ఘనత చాటినందుకు నిజంగా మనందరి తరపున వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఐదు సంస్థలతో భారీ ఒప్పందాలు చేసుకున్న సంగతి ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. సంగారెడ్డిలో పిరమల్ సంస్థ రూ.5 కోట్లతో పెట్టుబడులు పెడుతున్నారు. అమేజాన్ సంస్థ రూ.11,500 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది. మొన్న జనవరి మాసంలో వరంగల్ నగరంలో సెయింట్ వాళ్లు, టెక్ మహీంద్ర వాళ్లు క్యాంపస్‌లు ప్రారంభించారు. అదే విధంగా రాబోయే రోజులలో ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలలో త్వరలో ఐ.టి కంపెనీలు ప్రారంభం చేస్తామని చెప్పారు. ఇలాంటి ఫలితాలన్నింటి గురించి నిన్న గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పారు. మన రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇతరులు చూసి నేర్చుకుంటారు. రైతు బంధు పథకానికి యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్స్ వాళ్లు కితాబిచ్చారు. ఇది మనందరం గర్వపడాల్సిన విషయం. మనం అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని చూసి గౌరవ ప్రధానమంత్రి గారు కూడా

"ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన" పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టారు. ఒరిస్సా ప్రభుత్వం "కాళీ" పథకం పేరుతో అమలు చేస్తున్నారు. జార్ఖండ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఖుషీ ఆశీర్వాద్ అనే పేరుతో అమలు చేస్తున్నారు. అనేక రాష్ట్రాలు మన రాష్ట్రం అమలు చేస్తున్న పథకాలను చూసి నేర్చుకున్నారంటే అది మనందరికీ గర్వకారణం.

మిషన్ భగీరథ గురించి నీతి ఆయోగ్ అన్ని రాష్ట్రాలు సదరు పథకాన్ని అమలు చేసుకోవాలని చెప్పింది. ఇప్పటికే 11 రాష్ట్రాల ప్రతినిధులు మన రాష్ట్రానికొచ్చి అధ్యయనం చేసి వెళ్లిన సంగతి మనందరికీ తెలుసు. అంతే కాకుండా మొన్న జరిగిన బయో ఏషియా సదస్సు గురించి చెప్పాలి. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పెద్ద పెద్ద కంపెనీ దిగ్గజాలు హైదరాబాదు నగరంలో పరిశ్రమలు స్థాపిస్తామని చెప్పిన సంగతి గుర్తు చేస్తున్నాను. సాక్షాత్తూ మనకేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గారు కేసీఆర్ గారి నాయకత్వాన్ని పొగుడుకుంటా కేటీఆర్ గారు కేంద్రంలో ఉంటే చాలా బాగుంటుందని చెప్పారంటే అది మన పనితీరుకు గుర్తింపుగా భావించాలి.

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కూడా కంట్రోల్‌లో ఉన్నది. ఏ రకంగా చూసినా కూడా చక్కటి ఫలితాలు వస్తున్నాయి. మేమందరం శాసనసభ్యులం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో చాలా సంతోషంగా, చాలా తృప్తిగా ప్రజలకు సేవలందిస్తున్నాము. మేము రాత్రి పడుకునేముందు కూడా ఈరోజు ఇంతమంది పేదలకు సేవలందించగలిగామనే తృప్తితో హాయిగా నిద్ర పోతున్నాము. ఈ మధ్య కాలంలో జరిగిన ఎన్నికలు అవి మునిసిపల్ ఎన్నికలైనా, జిల్లా పరిషత్ ఎన్నికలైనా, మండల ప్రజా పరిషత్ ఎన్నికలైనా ఇంకా ఇతర రకాల ఎన్నికలలో చక్కటి ఫలితాలు వచ్చినందుకు మేమందరం శాసనసభ్యులం చాలా చక్కగా పనిచేస్తున్నామనే సంగతి గుర్తుచేస్తూ, నిన్న గవర్నర్ గారి ప్రసంగం వాస్తవాలకు చాలా దగ్గరగా వివరంగా ఉన్నది. సభ్యులు ఆరూరి రమేష్ గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ నాకు ఈ అవకాశమిచ్చినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

10.50
ఉ.

جناب اکبرالدین اویسی (JANAB AKBARUDDIN OWAISI, CHANDRAYANGUTTA CONSTITUENCY):

محترم اسپیکر صاحب! سب سے پہلے تو میں آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے گورنر کے خطبہ پر تحریک تشکر کے سلسلہ میں بات کرنے کا موقع دیا۔ میں یہ ضرور کہوں گا کہ آج میں یہاں کھڑا ہوں تو ہم ایسے حالات سے دوچار ہیں جہاں پر ایک مخصوص سوچ، فکر اور ideology رکھنے والے لوگ سارے ملک پر اپنی سوچ، اپنی فکر اور اپنی ideology کو مسلط کرنا چاہتے ہیں۔ ملک کسی کی سوچ، کسی کی فکر یا ideology پر نہیں چلتا، ملک اپنے بنائے ہوئے دستور پر چلتا ہے۔ جو لوگ بھی ان کی مخصوص سوچ و فکر یا ان کی ideology کے خلاف آواز اٹھاتے ہیں، تو ان کو یا تو قوم مخالف کہا جاتا ہے یا دیش کے غدار کہا جاتا ہے، یا پھر یہ بھی کہا جاتا ہے کہ گولی مارو ان کو! ایسے حالات میں میں ان حالات کی پرواہ کئے بغیر اپنے دستور کی حفاظت کے لئے اور اپنے حق کی آواز کو بلند کرنے کے لئے یہاں کھڑا ہوں تو یہ بھی ضرور بتاؤں کہ میں ان عناصر سے نہ خوف زدہ ہوں اور نہ ڈرا ہوا ہوں کیونکہ میرا دستور مجھے ہمت اور طاقت دیتا ہے کہ میں اپنے حق کی لڑائی لڑ سکوں۔ جب میں یہ بات کہتا ہوں تو میں اس کے ساتھ ہی ساتھ یہ بھی ضرور کہوں گا کہ آج جو حالات ہیں نفرت کے بیانات کے ذریعہ اس ملک کو مذہب کے نام پر بانٹنے کی کوشش کی جاری ہے اور نفرت انگیز تقاریر کے ذریعہ عوام کو مشتعل بھی کیا جارہا ہے۔ نہ صرف ان کو مشتعل کیا جارہا ہے، بلکہ نفرت انگیز بیانات کے ذریعہ فسادات کو برپا کیا جارہا ہے، اور ان فسادات کے ذریعہ معصوم لوگ نہ صرف اپنی جان کو کھو رہے ہیں بلکہ اپنے مال کو، اپنے کاروبار کو اور اپنے گھر کو بھی خاک کے ڈھیر میں تبدیل ہوتا ہوا دیکھ رہے ہیں۔ میری مراد دہلی کے ان حالیہ فسادات سے ہے کہ کس طریقہ سے معصوموں کی جان اور ان کی عزت گئی۔ میں یہ اس لئے کہہ رہا ہوں کیونکہ ماحول اور حالات ایسے پیدا ہو چکے ہیں کہ ہمیں اور سارے سیکولر سوچ و فکر رکھنے والے لوگوں، ساری جماعتوں اور شخصیتوں کو نہ صرف ایک ساتھ آکر اور مل کر ان حالات کا مقابلہ کرنا ہوگا بلکہ ہمیں اپنے دستور کو بچانا ہوگا اور دستور پر حملہ کرنے والے ان لوگوں کے عزائم کو ختم کرنا ہوگا۔ میں یہ بھی ضرور کہوں گا کہ آج عوام کو ان مسائل کی طرف دھکیل دیا گیا اور ملک کے حقیقی مسائل سے دور کر دیا گیا۔ میری مراد اور میرے کہنے کا مقصد یہ ہے کہ اگر ہمارے ملک کا سب سے بڑا مسئلہ اور ہماری ریاست کا بھی اگر سب سے بڑا کوئی مسئلہ ہے تو وہ بے روزگاری کا ہے۔ سب سے بڑا مسئلہ اگر ہے تو وہ جھوک کا ہے، پیاس کا ہے، لوگ بے گھر ہیں، ان کے سروں پر چھت نہیں ہے، نوجوانوں کے ہاتھ میں ڈگریاں ہیں، لیکن نوکریاں نہیں ہیں۔ آج ملک کی معیشت تباہ ہو رہی ہے، economy ختم ہوتی جارہی ہے، GDP گرتا جارہا ہے، لیکن آج ملک کے حکمرانوں کو ملک کی تباہ ہوتی ہوئی معیشت کی فکر نہیں، گرتے ہوئے GDP کی فکر نہیں، ہاتھوں میں ڈگریاں لے کر نوکریوں کو ڈھونڈتے پھرنے والے نوجوانوں کی فکر نہیں، وہ صرف سی اے اے یا این آر پی یا این آر سی کے نام پر ملک کو بانٹنے میں

کے بعد ان کی scrutiny ہوگی، اور اس کے بعد ان سب کو شہریت دے دی جائے گی۔ لیکن اس قانون کو اگر دیکھا جائے تو اس میں کوئی closure نہیں ہے۔ 2014ء سے پہلے آنے والے کب تک استفادہ کریں؟ کیا 2014ء یا 2020ء یا 2028ء تک بھی کیا وہ شہریت حاصل کرتے رہیں گے؟ ہمیں اس پر اعتراض ہے کیونکہ اس میں closure نہیں ہے۔ اور پھر سی اے اے کے بارے میں ہم سمجھتے ہیں، ہمیں یہ شک ہے، یا ہم غلط ہوں گے کہ سی اے اے کو خطا رکھ کر۔۔۔

جناب اسپیکر (MR.SPEAKER): اکبر صاحب! ایک منٹ! کل بی اے سی میٹنگ میں اس کی بات ہوئی ۔وہ موضوع الگ ہے۔ یہ موضوع گورنر کے خطبہ پر تحریک تشکر کا ہے۔ Kindly stick to the subject.

جناب اکبر الدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): میں اسی موضوع پر آ رہا ہوں صاحب۔ تو سی اے اے، این پی آر اور این آر سی کے تعلق سے میں ضرور کہوں گا کیونکہ یہ ایک بہت ہی سنگین مسئلہ ہے۔ میں اس میں زیادہ تفصیل میں نہیں جاؤں گا، لیکن مختصراً بیان کرنا میں اپنا فرض اور اپنی ذمہ داری سمجھتا ہوں۔ میں مختصراً اس پر بیان کر کے آگے بڑھ جاؤں گا۔ میں اس بارے میں یہ کہنا چاہتا ہوں کہ آج این پی آر بھی آ رہا ہے۔ این پی آر کے سلسلہ میں اختلاف اور اعتراض اس بات پر ہے کہ اس میں اسی کئی چیزیں ہیں۔۔۔

جناب اسپیکر (MR.SPEAKER): اکبر صاحب! ہم اس موضوع کو الگ طور پر لیں گے۔

جناب اکبر الدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): صاحب! میں اس پر پانچ منٹ بول کر ختم کر دوں گا۔ مجھے اجازت دیجئے کیونکہ یہ اہم اور ضروری مسئلہ ہے۔ یہ کہنے کے بعد ہی میں آگے بڑھوں گا ۔میں اسی لئے یہ بات کہہ رہا ہوں کہ آج ملک کی توجہ حقیقی مسائل سے ہٹا دی جا رہی ہے۔ ملک کو آج جو مسائل درپیش ہیں، ان پر توجہ نہیں دی جا رہی ہے۔ میں یہ بھی ضرور کہوں گا کہ این پی آر ہو یا این آر سی ہو، ان پر سی ایم صاحب نے بحث منعقد کرنے کا وعدہ کیا ہے۔

لگے ہوئے ہیں۔ افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ آج سی اے اے کے قانون کو اس طریقہ سے پیش کیا گیا کہ اس قانون کے خلاف مسلمان ہیں، یا این پی آر کے قانون کو ایسے پیش کیا گیا کہ مسلمان اس کے خلاف ہیں، لیکن میں واضح طور پر یہ بات کہنا چاہتا ہوں کہ سی اے اے ہو یا این پی آر ہو یا این آر سی ہو، یہ صرف مسلمانوں کا مسئلہ نہیں، یہ سارے ہندوستان کی عوام کا مسئلہ ہے، غریبوں کا مسئلہ ہے، اُن پڑھ لوگوں کا مسئلہ ہے، بے گھر لوگوں کا مسئلہ ہے، اور وہ لوگ جن کے پاس جائیداد ہے جن کے پاس تعلیم نہیں، ان کا مسئلہ ہے۔ یہ صرف مسلمانوں کا مسئلہ نہیں ہے۔ میں ساتھ ہی ساتھ یہ بھی ضرور کہوں گا کہ گورنر کے خطبہ میں سی اے اے، این پی آر ہو یا این آر سی ہو، ان کے لئے ایک سطر جگہ بھی نہیں ملی۔ لیکن اگر میں اس بات پر اپنے شدید جذبات اور احتجاج کا اظہار کرتا ہوں تو یہ بھی میرا اخلاقی فریضہ بنتا ہے کہ میں سی ایم، کے سی آر صاحب کا شکریہ ادا کروں اور ان کو مبارکباد دوں کہ ایوان پارلیمنٹ میں آپ کی پارٹی نے سی اے اے کی پرزور مخالفت کی۔ میں اس بات پر بھی شکریہ ادا کرتا ہوں کہ کل منعقدہ بی اے سی میٹنگ میں ایم آئی ایم نے مطالبہ کیا کہ سی اے اے، این پی آر اور این آر سی پر بحث ہونی چاہئے تو سی ایم صاحب نے اسپیکر صاحب کی موجودگی میں یہ کہا کہ ہاں، حکومت تیار ہے، یہ ایک سلگتا ہوا حساس مسئلہ ہے، ایوان ضرور اس پر نہ صرف بحث و مباحثہ کرے گی بلکہ قرارداد پیش کرے گی، نہ صرف قرارداد پیش کرے گی بلکہ تلنگانہ اسمبلی کے ذریعہ سارے ہندوستان کو ایک مضبوط پیغام دے گی اور بتائے گی کہ کیوں یہ قوانین غلط ہیں۔ اس کے لئے میں سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے ان سیاہ قوانین پر بحث کے لئے رضامندی کا اظہار کیا۔ لیکن آج میں یہ بات on record لانا چاہتا ہوں کہ مسلمان سی اے اے کے خلاف ہیں، لیکن کوئی اس کو یہ نہ سمجھے کہ ہندوؤں کو یا سکھوں کو یا عیسائیوں کو یا پارسیوں کو جو پاکستان، بنگلہ دیش یا افغانستان سے آتے ہیں، ان کو شہریت دینے پر ہم کو اعتراض ہے۔ نہیں ہم کو اس پر قطعی اعتراض نہیں ہے۔ آپ صرف ان تین ممالک کے ہندوؤں کو اور دیگر مذاہب سے تعلق رکھنے والوں کو ہی کیوں اس ملک کا شہری بنانا چاہتے ہیں؟ آپ ساری دنیا کے ہندوؤں کو ہندوستان کی شہریت دیجئے، ہم کو کوئی اعتراض نہیں ۔میں بحیثیت مسلمان کہوں گا کہ ہمارا اعتراض اس بات پر ہے کہ اس قانون میں جو باتیں ہیں، وہ دستور کے خلاف ہیں۔ ہمارا اعتراض اس بات پر ہے کہ جو بھی قانون بنتا ہے، اس قانون میں ایک sunset clause ہونا چاہئے، یعنی اس قانون کو بند کیا جانا چاہئے۔ اس قانون میں کہا گیا کہ 2014ء سے پہلے بنگلہ دیش، پاکستان اور افغانستان سے آنے والی اقلیتوں کو ہندوستان کی شہریت دی جائے گی۔ آپ ضرور دیجئے، ہمیں قطعی کوئی اعتراض نہیں ہے۔ اعتراض اس بات پر ہے کہ آپ نے اس میں closure کیوں نہیں دیا؟ آپ یہ کہئے کہ 2014ء سے پہلے آنے والوں کے لئے جو پاکستان، بنگلہ دیش اور افغانستان سے آئے ہوئے ہیں، وہ آکر وزارت داخلہ یا مقامی کلکٹر کے دفتر سے رجوع ہوں، اس

11.00
ఉ.

جناب اسپیکر (MR.SPEAKER): اکبر صاحب! ہم اس موضوع پر بعد میں بحث منعقد کریں گے۔ وہ ایک الگ موضوع ہے۔ آپ اصل موضوع پر آئیے۔

جناب اکبر الدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): یہ ایک بہت ہی اہم مسئلہ ہے صاحب۔

جناب اسپیکر (MR.SPEAKER): اکبر صاحب! وہ موضوع بالکل ہی الگ ہے۔ آپ گورنر کے خطبہ پر بات کیجئے۔

جناب اکبر الدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): گورنر کے خطبہ ہی پر بات کر رہا ہوں صاحب! گورنر کے خطبہ میں جو جو باتیں کہی گئی ہیں، ان پر تبصرہ کرتے ہوئے میں یہ بات ضرور یاد دلانا چاہوں گا کہ جب نوٹ بندی کی گئی تو ہماری جماعت نے اس ایوان میں اس کی مخالفت کی۔ جب جی ایس ٹی لایا گیا، ہم نے اس وقت بھی اس کی مخالفت کی۔ منصوبہ بندی کمیشن کے تعلق سے بھی ہم نے ساری باتیں سامنے رکھیں اور بتایا کہ کس طریقہ سے ریاست کا نقصان ہوگا۔ اس وقت ہم کو ایک مخالف کی نظر سے دیکھا گیا۔ لیکن آج ہماری ریاست کی جو بھی معاشی صورتحال ہے، اس کی ذمہ داری کن پر جاتی ہے اور اس کے اسباب کیا ہیں؟ تو اس کے اسباب یہی ہیں کہ نوٹ بندی نے نہ صرف اس ملک کی معیشت کو تباہ و برباد کیا بلکہ ہماری ریاست کی معیشت اور جی ڈی پی کو بھی تباہ و برباد کیا۔ جی ایس ٹی لایا گیا۔ اور جی ایس ٹی کے بعد بھی آج کیا حال ہے؟ جی ایس ٹی کا حصہ آج ریاستوں کو نہیں دیا جاتا۔ جی ایس ٹی جو کچھ بھی ہے، آج نہیں دیا گیا۔

శ్రీ రాజాసింగ్ (గోషామహల్):- (మైక్ లేకుండా) అధ్యక్షా, దీని గురించి ప్రత్యేకంగా చర్చ పెట్టండి. సభ్యులందరూ మాట్లాడేందుకు అవకాశం కల్పించండి. మేము కూడా మాట్లాడతాము. అందరికీ సమయం ఇవ్వండి. సిఏఏ గురించి మేము కూడా మాట్లాడతాము. ప్రస్తుతం గవర్నర్ ప్రసంగం గురించే మాట్లాడమని చెప్పండి.

(బిజెపి సభ్యుడి నుండి అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర రావు (గజ్వేల్):- అధ్యక్షా, అక్బరుద్దీన్‌గారికి తమరే చెప్పారు. దాని గురించి ప్రత్యేకంగా రిజల్యూషన్ ఉంది. చర్చిద్దామని తమరు చెప్పారు. రాజాసింగ్ గారికి నేను చెప్పేది ఏమిటంటే జిఎస్టీ మరియు ఐజిఎస్టీ అనేవి కేంద్రము మరియు రాష్ట్రాలు కలిసి నిర్వహిస్తున్న ట్యాక్సులు. దానికి పరిమితులు ఉన్నాయి. అక్బరుద్దీన్‌గారు చెప్పింది నూటికి నూరు శాతం వాస్తవం.

(అధికార పార్టీనుండి హర్షధ్వానాలు)

ఎందుకంటే జిఎస్టీ డబ్బులు మనకు రావడం లేదు. మన రాష్ట్రానికి రావలసిన హక్కులు రానప్పుడు, దాని గురించి శాసనసభలో చర్చ జరుగుతున్నప్పుడు, వారు కూడా మాట్లాడవచ్చు. అక్బరుద్దీన్‌గారు సిఏఏ మరియు ఎన్‌పిఆర్ గురించి మాట్లాడుతున్నప్పుడు స్పీకర్‌గారు చెప్పారు. అప్పుడు వారు ప్రస్తుత అంశంలోకి వచ్చారు. దయచేసి ఘర్షణ వాతావరణం కల్పించకండి. ఇక్కడ మరొక విషయం గమనించవలసి ఉంది. ఎన్‌పిఆర్‌గాని, జిఎస్టీగాని లేదా మరొక విషయం గాని, ఏ పార్టీకి ఉండే అభిప్రాయలు వారికి ఉంటాయి. వాటిని వారు కుండ బద్దలు కొట్టినట్లు చెబుతారు. ముసుగులో గుద్దులాట అవసరం లేదు. తమ తమ పార్టీల పాలసీ గురించి వారు స్పష్టంగా చెప్పాలి. దాని ప్రకారమే మేము ఏమి చేశామంటే పార్లమెంటులో మేము దాన్ని వ్యతిరేకించాము. అంతేకాకుండా, మన రాష్ట్ర శాసనసభలో ఆ అంశం పై చర్చ జరగాలి. మన ఒక్క రాష్ట్రమే కాదు. ఈ రోజు ఐదారు రాష్ట్రాలు రిజల్యూషన్ పాస్ చేశాయి. కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా, లేదా అనేది వేరే విషయం. కాని ఈ రోజ దేశాన్ని కుదిపివేస్తున్న అంశం వట్ల రాష్ట్రప్రభుత్వంగా,

రాష్ట్ర శాసనసభగా మనకు ఇదొక అంశం. దేశ రాజధానిలోనే దాదాపు యాభై మందివరకు మృతి చెందారు. కాబట్టి ఇది చిన్న విషయం కాదు. దాని గురించి తప్పకుండా చర్చ జరగాల్సిందే. మన రాష్ట్ర ప్రజల యొక్క మనోభావాలు కేంద్రానికి తెలియజేయవలసిన అవసరం ఉంది. కాబట్టి నేను మనవి చేసేది ఏమిటంటే ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు తప్పకుండా ఉంటాయి. ఇదే సిఏఏ విషయంలో బిజెపివారికివారి అభిప్రాయం వారికి ఉంటుంది. కమ్యూనిస్టు పార్టీవారికి ఇంకొక అభిప్రాయం ఉండొచ్చు. మా టిఆర్ఎస్ పార్టీకి ఇంకొక అభిప్రాయం ఉండొచ్చు, మజ్లిస్ పార్టీవారికి మరొక రకమైన అభిప్రాయం ఉండొచ్చు. అలాగే కాంగ్రెస్ పార్టీకి ఇంకొక అభిప్రాయం ఉండొచ్చు. ఈ విధంగా భిన్నాభిప్రాయాలు ఉంటేనే అది ప్రజాస్వామ్యం. అందుకని అన్ని పార్టీల అభిప్రాయాలూ మనం విందాము. ఫైనల్‌గా తీర్మానం ఆమోదించేటప్పుడు చర్చ పెడదాము.

ఈ విషయంలో కొందరికి చాలా అనుమానాలు ఉన్నాయి. ఈ అంశంపై దేశంలో టెన్షన్ ఉంది. అక్బరుద్దీన్‌గారికి కూడా నాదొక మనవి. Let us not create further tension. ఇది ఒక రోజులో అయిపోయే వ్యవహారం కాదు. ప్రస్తుతం దేశంలో పెద్ద చర్చ జరుగుతున్నది. ఇది మామూలు చర్చ కాదు. దేశ భవిష్యత్తు, దేశానికి సంబంధించిన మంచిచెడ్డలు, భవిష్యత్తులో ఎదురయ్యే పరిణామాలు ఇందులో ఇమిడిఉన్నాయి. మన తరువాతి తరాల భవిష్యత్తు కూడా దీనితో ముడిపడి ఉంది. కాబట్టి అన్ని విషయాల గురించి చర్చ జరగాలి. కాబట్టి రాజాసింగ్‌గారికి కూడా తమరు అవకాశం ఇవ్వండి. ఎవరూ వద్దనడం లేదు. అందరి అభిప్రాయాలు చెప్పవలసిందే. ఇది అతి ముఖ్యమైన చర్చ కాబట్టి, నిన్న తమరు బిఏసిలో కూడా చెప్పారు. తమరి ఆజ్ఞ ప్రకారంగా గంటకాదు, రెండు గంటలు కాదు, మూడు గంటలైనా చర్చిద్దాము. అందరు గౌరవ సభ్యులకు తగినంత సమయం కేటాయించుకుందాము. All Members will have ample scope to speak. అవసరమైతే సగం రోజుని ఆ చర్చకే కేటాయించుకుని, అన్ని పార్టీలు, అందరు సభ్యులు పాల్గొనే విధంగా తమరు అవకాశం కల్పించండి. ఫైనల్‌గా సభయొక్క అభిప్రాయాన్ని కేంద్రప్రభుత్వానికి తెలియచేద్దాము.

కాబట్టి అక్బరుద్దీన్‌గారికి మరియు రాజాసింగ్ గారికి నా మనవి ఏమిటంటే ఈ అంశాన్ని తరువాత చర్చిద్దాము. ప్రస్తుతం గవర్నర్‌గారి ప్రసంగం గురించి మాట్లాడుకుందాము. We are here to discuss and we are here to express our views very clearly. We are ready. మంత్రివర్గంలో రిజల్యూషన్ పాస్ చేశాము. కాబట్టి ఇప్పుడు ఆ విషయాన్ని వివాదాస్పదం చేయకుండా, మన రాష్ట్రానికి సంబంధించిన విషయాల గురించి మాట్లాడుకుందాం. పోతే అక్బరుద్దీన్‌గారు జిఎస్టీ గురించి చెప్పారు. అది వాస్తవం. మనకు డబ్బులు కేంద్రం నుండి రావలసి ఉంది. ఇటీవలే కొంత విడుదల చేసినప్పటికీ మరికొంత బకాయిలు రావలసి ఉంది. రాష్ట్రానికి రావలసిన హక్కు కాబట్టి, దానిగురించి చర్చించవలసిన అవసరం ఉంది. అందరం దాని గురించి పోరాడదాం. దానిగురించి వివాదం వద్దు. (శ్రీ రాజాసింగ్‌గారిని ఉద్దేశిస్తూ) సిఏఏ గురించి కూడా మీరు మాట్లాడండి, మంచిగా మాట్లాడండి, మీ పార్టీ అభిప్రాయం చెప్పండి. అన్ని పార్టీల అభిప్రాయాలు ప్రజలు వింటారు. అంతిమంగా ప్రజలే నిర్ణేతలు. మేము తప్పు చేస్తే ప్రజలు మమ్మల్ని శిక్షిస్తారు. మీరు తప్పు చేస్తే ప్రజలు మిమ్మల్ని శిక్షిస్తారు. కాబట్టి అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలు. కాబట్టి మనం అన్ని విషయాల గురించి ఇక్కడ చర్చ చేద్దాము. దయచేసి వివాదానికి పోవద్దని నా మనవి.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

11.10
11.20
ఉ.

మిస్టర్ స్పీకర్:– సి.ఎ.ఎ. అంశంపై చర్చించడానికి ఒక రోజు ప్రత్యేకంగా సమయం కేటాయించుకుని చర్చిద్దాము. ఈరోజు మాత్రం గవర్నరు ప్రసంగం మీద మాత్రమే మాట్లాడాల్సిందిగా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

مزید 50 ایکڑ دینے کا وعدہ کیا، اور بقایا زمین بھی دینے کا وعدہ کیا۔ تو یہ ایسے کام ہیں اور ایسے اقدامات ہیں جن کی ستائش کی جانی چاہئے۔ اقلیتوں کے بجٹ کے سلسلہ میں مجھے یاد ہے کہ جب میں پہلی مرتبہ ایوان اسمبلی میں آیا تھا تو اس وقت متحدہ آندھرا پردیش میں اقلیتوں کا بجٹ 26 کروڑ روپئے تھا، پھر اس کے بعد 32 کروڑ روپئے ہوا لیکن کے سی آر صاحب کے دور میں مجھے کہتے ہوئے خوشی ہوتی ہے کہ اقلیتوں کا بجٹ 2,000 کروڑ روپئے تک پہنچا بلکہ اس سے آگے تک بھی گیا ۔ہاں، یہ بھی ایک حقیقت ہے کہ دو ہزار کروڑ روپئے کا اعلان ہوا، لیکن جو رقم جاری ہوئی وہ 2,000 کروڑ روپئے نہیں ہے۔ یہ بھی ایک حقیقت ہے۔ تو میں ان ہی حقائق کو بتانے کے لئے کہہ رہا تھا کہ نوٹ بندی، جی ایس ٹی اور چند ہمدردیں فینانس کمیشن کے جو سفارشات تھے، ان سے ہماری ریاست کا نقصان ہوا، ہمارے پاس پیسہ کم آیا، اعلانات کے باوجود اتنا پیسہ جاری نہیں کیا جاسکا۔ یہ میں بتانا چاہتا ہوں۔ لیکن بعض لوگ جو جہالت میں ڈوبے رہتے ہیں، جن کی آنکھوں پر صرف نفرت کا پردہ ہوتا ہے، وہ لوگ اس بات کو سمجھنا نہیں چاہتے اور حقائق کو تسلیم کرنا نہیں چاہتے کہ آج ملک اور ہماری ریاست میں ہماری معیشت جو تباہ ہوئی ہے، اس کے ذمہ دار نوٹ بندی ہے، جی ایس ٹی ہے اور دوسرے ایسے فیصلے ہیں جن کی وجہ سے آج سارے ملک کا جی ڈی پی گر ا ہوا ہے۔ جب اس تیزی کے ساتھ سارے ملک کا جی ڈی پی گر رہا ہے، روپیہ کی قدر گر رہی ہے، تو ایسے ماحول میں میں کہوں گا کہ ہماری ریاست تنگانہ کام کر رہی ہے اور ان حالات سے ڈٹ کر مقابلہ کر رہی ہے اور میں کہوں گا کہ ملک کے حالات جتنے بدترین ہیں، ان حالات میں بڑی طاقت کے ساتھ اور بڑی دور اندیشی کے ساتھ مقابلہ کرتے ہوئے اپنی ریاست تنگانہ کو اگر ترقی پہنچانے میں کامیاب ہیں تو وہ صرف کے سی آر صاحب کے ذریعہ ہم آج اپنی ریاست کے جی ڈی پی کو تیزی سے گرنے سے بچا رہے ہیں اور آگے بڑھ رہے ہیں۔ ترقی کے شعبہ میں آگے بڑھ رہے ہیں۔ آبپاشی میں آگے بڑھ رہے ہیں۔ میں نے کالیشورم آبپاشی پراجیکٹ کے تعلق سے بار بار مطالبہ کیا تھا اور ابھی بھی مطالبہ کروں گا۔ میں جی ایم صاحب سے کہوں گا کہ آپ نے کہا کہ جی اے اے، این پی آر اور این آر سی کے خلاف ایک قرارداد منظور کریں گے، میں آپ سے کہوں گا کہ آپ مرکزی حکومت سے مطالبہ کرتے ہوئے ایک اور قرارداد منظور کیجئے کہ کالیشورم کو قومی پراجیکٹ کا درجہ دیا جائے۔ یہ اتنا اچھا پراجیکٹ ہے، اس کو وہ درجہ دیا جانا چاہئے۔ آبپاشی کے میدان میں آج ریاست نے کام کیا۔ رعیتو بندھو کے نام پر کسانوں کے کھوئے ہوئے اعتماد کو بحال کرنے کی کوشش کی گئی۔ ان کی خودکشیوں کو کم کرنے کی کوشش کی گئی۔ ہاں، یہ بھی ضرور ہے کہ ساری خودکشیوں کو ختم نہیں کیا جاسکا۔ ان کو صفر نہیں کیا جاسکا لیکن کسی حد تک کم تو کیا جاسکا۔ اس کی وجہ ہے آبپاشی۔ مشن بھاگیرتا تالابوں کو بچانے کے لئے ایک کامیاب مشن ہے جس کے ذریعہ گھروں تک پانی پہنچانے کا کام کیا گیا ہے۔ یہ سارے کام، یہ سارے اقدامات، یہ کارکردگی تھی جس کی وجہ سے عوام

جناب اکبر الدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): محترم اسپیکر صاحب! سی ایم صاحب نے ابھی تفصیل کے ساتھ وضاحت کی۔ میں سی ایم صاحب سے متفق ہوں کہ حالات نازک ہیں اور ہمیں حالات کو معمول پر لانا ہے، اور اس کے لئے ہم کوئی ایسی بات نہ کریں جس کے ذریعہ حالات اور خراب ہوجائیں۔ لیکن اس کے ساتھ ہی ساتھ میں یہ ضرور کہنا چاہوں گا کہ میری پارٹی ایم آئی ایم اور میری جانب سے دہلی کے حالیہ فسادات میں مرنے والے وہ معصوم ہندوستانیوں، چاہے وہ مسلمان ہوں یا ہندو ہوں، ان کے افراد خاندان کو میری طرف سے میں تعزیت پیش کرتا ہوں اور اپنی جانب سے ہمدردی کا اظہار کرتا ہوں اور اللہ سے دعا کرتا ہوں کہ اللہ ان کے گھر والوں کو صبر دے اور جو جو بھی نقصانات ہوئے ہیں، ان کی پابجائی کے لئے دہلی حکومت ہو یا مرکزی حکومت ہو، ان سے مطالبہ کرتا ہوں کہ متاثرین کی جتنی بھی مدد ہوسکتی ہے، جیسی ہوسکتی ہے، مدد کی جائے۔ میں گورنر کے خطبہ پر آتے ہوئے یہ بھی ضرور کہوں گا کہ ریاست میں جب اسمبلی کے انتخابات ہوئے تو ان انتخابات میں عوام نے اپنے بھرپور اعتماد کا اظہار کیا اور ٹی آر ایس کے کام کو، ان کی کارکردگی کو، ان کے خدمات کو تسلیم کیا، قبول کیا اور دوبارہ پانچ برس تک حکومت کرنے کے لئے غیر معمولی اکثریت سے ان کو کامیابی دی۔ یہ کامیابی صرف اس لئے نہیں دی گئی کہ زبانی جمع خرچ ہوئی یا وعدے یا اعلانات کئے گئے۔ کامیابی اس لئے دی گئی کہ ٹی آر ایس حکومت نے کے سی آر صاحب کی قیادت میں پانچ سال میں عوام کی خدمت کی، عوام کا کام کیا اور عوام کے توقعات پر پورے اترے۔ پھر ان انتخابات کے بعد حالیہ عرصہ میں پوری ریاست میں بلدی انتخابات ہوئے اور پھر سے عوام نے بلدی انتخابات میں ٹی آر ایس اور ایم آئی ایم کو غیر معمولی تاریخ ساز کامیابی کے ذریعہ اپنے مکمل اعتماد کا دوبارہ اظہار کیا۔ اسی طرح دیگر جتنے بھی انتخابات ہوئے، ان انتخابات میں کامیابی دے کر عوام نے حکومت پر نہ صرف اپنے اعتماد کا اظہار کیا بلکہ اور اچھے سے اچھے کام کی امید اور توقع کے سی آر صاحب سے وابستہ کی۔ میں یہ بات بھی ضرور کہوں گا کہ عوام کی وابستگی کے ساتھ ہم نے بھی کے سی آر صاحب کے ساتھ اپنے کو وابستہ کیا ہے اس امید پر کہ وہ ہمارے مطالبات کو بھی قبول کریں گے اور ہمارے مطالبات کو سنجیدگی کے ساتھ لیتے ہوئے ان پر عمل کریں گے۔ میں یہ بات بھی ضرور کہنا چاہوں گا کہ کئی مسائل حل ہوئے ہیں جس کے لئے حکومت قابل مبارکباد ہے۔ میں یاد دلانا چاہتا ہوں کہ جامع نظامیہ کے آڈیٹوریم کی تعمیر ہو یا اردو کو دوسری سرکاری زبان کا موقف دینے کا معاملہ ہو یا انیس الغربا کی زمین دینا، اور انیس الغربا کی تعمیر کے لئے بیس کروڑ روپئے کا فنڈ دینا، یا چرچ درگاہ بریہ شاہ صاحب قبلہ کی اراضی پر تعلیم اور Women Empowerment Center کے لئے منظوری دینا، یا پھر اسلامک سنٹر کے لئے دس ایکڑ اراضی دینا اور وہاں پر تعمیر کروانا، اوقافی جائیدادوں کا تحفظ کرنا، شہر حیدرآباد کے جن لوگوں کا انتقال ہوتا ہے، ان کو دفن کرنے کے لئے جگہ نہیں تھی تو درگاہ فقیر ملا کے پاس 34 ایکڑ زمین دی،

پر کچھ نہیں ہوا۔ میں یہ بھی ضرور کہوں گا کہ اوریزا۔کا رشپ کے لئے فنڈس کو جاری کرنا چاہئے۔ آج فنڈس کے جاری نہ ہونے کی وجہ سے اوریزا۔کا رشپ کے سلسلہ میں کئی طلبہ پریشان ہیں۔ میں یاددلانا چاہوں گا کہ حکومت نے اعلان کیا تھا کہ مسلمانوں کو بارہ فیصد تخفیفات دئے جائیں گے۔ لیکن کیا ہوا بارہ فیصد تخفیفات کا؟ خیر میں یہ بھی ضرور کہوں گا کہ وہ تخفیفات متحدہ آندھراپردیش میں دئے جارہے تھے، اور آندھراپردیش کی تقسیم کے بعد اور تلنگانہ کے وجود میں آنے کے بعد وہ تخفیفات بھی آج سپریم کورٹ میں زیر دوران ہیں۔ حکومت کو توجہ دینی چاہئے اور ان چار فیصد تخفیفات کو بچانے کے لئے جو بھی کام کرنا ہے، جو بھی اقدامات کرنا ہے، یعنی وکلاء کے ساتھ میٹنگس منعقد کرنا چاہئے اور اس کو سنجیدگی کے ساتھ لینا چاہئے۔ خدانہ خواستہ اگر یہ تخفیفات سپریم کورٹ کی جانب سے ختم کردئے جائیں گے تو مسلمانوں کا بہت بڑا نقصان ہوگا۔ نہ صرف مسلمانوں کا نقصان ہوگا بلکہ اس لاپرواہی کے لئے مسلمان حکومت پر بھی الزام لگائیں گے کہ حکومت نے اس کی صحیح طور پر حفاظت نہ کی۔ اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یاددلانا چاہتا ہوں کہ آلیر میں بے قصور مسلم نوجوانوں کا انکاؤنٹر ہوا تھا جس کے بعد حکومت کی جانب سے یہ وعدہ کیا گیا تھا کہ ایک انکوائری کمیشن بنائی جائے گی اور تحقیقات کئے جائیں گے۔ میں پوچھنا چاہتا ہوں کہ وہ انکوائری کب ختم ہوگی، کب اس کی رپورٹ ٹیبل ہوگی، کب ان معصوموں کو انصاف ملے گا، اور ان ظالموں کو جو ان معصوموں کی جان لینے کے لئے ذمہ دار ہیں، ان کو کب سزا ملے گی؟ میں امید کرتا ہوں کہ آپ اس پر بھی توجہ دیں گے۔ اسپیکر صاحب! میں آپ کے ذریعہ یہ بات بھی یاددلانا چاہتا ہوں کہ غیر پیٹ میں ملکٹانہ مسجد کو مسمار کی تو سیع کے نام پر شہید کیا گیا۔ سی ایم صاحب نے مجھ سے کہا تھا کہ کبیر صاحب، ہم مسجد کو دوبارہ بنائیں گے، لیکن آج تک بھی ملکٹانہ مسجد کی تعمیر نہیں ہوئی۔ میں مطالبہ کرتا ہوں کہ آپ اس ملکٹانہ مسجد کی تعمیر کے کام کا جلد سے جلد آغاز کریں۔ میں حکومت سے یہ بھی کہوں گا کہ آپ نے وعدہ کیا تھا کہ فلک نما، جونیر وڈگری کالج کے لئے بیس کروڑ روپئے دیں گے۔ اس تعلق سے بھی میں کہنا چاہتا ہوں کہ فلک نما، چنچل گوڑہ اور گولکنڈہ کالج کا جی او جاری کیا گیا، لیکن عمارتوں کی تعمیر نہیں ہوئی۔ وہ کب ہوگی؟ میں شہر حیدرآباد کے تعلق سے یہ بھی ضرور کہوں گا کہ جی ایچ ایم سی کی جانب سے سڑکوں کی توسیع کے کئی کام 1970ء سے شروع ہوئے ہیں، اور آج تک بھی جاری ہیں۔ سڑکوں کی توسیع نہیں ہوئی ہے۔ میں سی ایم صاحب کو یہ بھی یاددلانا چاہتا ہوں کہ آپ نے پرانے شہر میں میٹرو ریل لانے کا وعدہ کیا تھا۔ اس میٹرو ریل کے کام کا آغاز کب ہوگا اور وہ ریل کب آئے گی؟ اس ایوان اسمبلی میں اگر اس کا بھی اعلان کیا جائے تو بہتر ہوگا۔ میں حکومت سے کہوں گا کہ یہ پرانے شہر کی ترقی کا معاملہ ہے، اور میٹرو ریل پرانے شہر میں آنی چاہئے۔ میں یہ بھی کہوں گا کہ گوداوری کا پانی حیدرآباد کو بھی لایا جائے۔ میں حکومت سے پوچھنا چاہتا ہوں کہ ڈبل بیڈروم مکانات کا کام کتنا مکمل ہوا، اور کتنے ڈبل بیڈروم مکانات آپ نے لوگوں کو دئے ہیں؟

نے دوبارہ اس حکومت پر اپنے اعتماد کا اظہار کیا اور اس حکومت کو پھر سے موقع دیا کہ آپ اور پانچ برس تک عوام کی خدمت کریں۔ لیکن اس کے ساتھ ہی ساتھ کالیشورم پراجیکٹ ہو یا دیگر آبپاشی پراجیکٹس ہوں یا مشن بھاگیرتا کی کامیابی ہو، میں یہ بھی کہوں گا کہ کرشنا دوسرے اور تیسرے مرحلہ میں میں نے تلنگانہ ریاست کے وجود سے پہلے تلنگانہ کے مجاہدین، تلنگانہ کے لئے جدوجہد کرنے والوں کو بار بار یہ کہتے ہوئے سنا کہ یہ ہمارا حق ہے، یہ پانی وہاں جارہا ہے، یہ نوکریاں ہماری ہیں، وہاں جارہی ہیں، لیکن آج میں کہنا چاہتا ہوں کہ کرشنا کے دوسرے مرحلہ میں حیدرآباد کا پانی ہے، حیدرآباد کو دیا جانا چاہئے۔ لیکن آج حیدرآباد کا پانی حیدرآباد کو نہیں دیا جارہا ہے۔ آج پرانا شہر سوکھ رہا ہے۔ پانی کا مسئلہ ہے۔ آج ہمیں اس مسئلہ پر سنجیدگی کے ساتھ غور کرنا ہے۔ میں ضرور کہوں گا کہ شہر حیدرآباد پھیل رہا ہے، بڑھ رہا ہے، آبادی میں اضافہ ہورہا ہے اور مضافات میں آبادی بڑھ رہی ہے، ہر کسی کو پانی دیا جانا چاہئے، لیکن پرانے شہر کو سوکھا رکھ کر، ہمارے حلق کو، ہم کو پیاسے رکھ کر دوسروں کی پیاس بجھانا، یہ انصاف نہیں ہے۔ میں امید کروں گا کہ ریاستی حکومت اس پانی کے سنگین مسئلہ پر ضرور غور کرے گی اور پرانے شہر کے اس مسئلہ کو حل کرے گی اور اگر ضرورت پڑے تو ایک میٹنگ بلاکر ضرور اس تعلق سے غور کرے گی۔ صاحب، میں آپ سے یہ بھی کہوں گا کہ پرانے شہر کے کئی مسائل ہیں، اور حیدرآباد کے بھی کئی مسائل ہیں، ان مسائل میں چارمینار پیدل راہرو پراجیکٹ کے تعلق سے کہا گیا کہ اس پراجیکٹ کو مکمل کیا جائے گا، لیکن افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ وہ پراجیکٹ آج تک بھی مکمل نہیں ہوا، نیا پل کے پاس نئے پلوں کے ڈالنے کا اعلان کیا گیا اور اس کا جی او بھی نکالا گیا، لیکن آج تک اس کے سنگ بنیاد کا کام نہیں ہوا۔ میں حکومت سے کہنا چاہوں گا کہ موسیٰ ندی کے تعلق سے بھی کہا گیا تھا کہ موسیٰ ندی کو صاف کیا جائے گا، لیکن آج تک بھی اس کو صاف نہیں کیا گیا۔ میں یہ بھی ضرور کہوں گا کہ اوقافی جائیدادیں تباہ و برباد ہورہی ہیں اور ان کا تحفظ نہیں ہورہا ہے۔ میں یہ بھی کہوں گا کہ وہ ساری جائیدادیں جن کی اوقافی جائیدادوں کے دوسرے سروے میں نشاندہی کی گئی، ان کا تحفظ ہونا چاہئے، لیکن آج تک بھی وہ تحفظ نہیں ہوا۔ میں حکومت کو یاددلانا چاہتا ہوں کہ اجمیر شریف میں رباط کی تعمیر کا اعلان کیا گیا، لیکن آج تک وہ بھی پورا نہیں ہوا۔ حج ہاؤز کے بازو کی عمارت میں سارے قلیتی دفاتر کو لانے کا وعدہ کیا گیا تھا، لیکن آج تک بھی اس پر عمل آوری نہیں ہوئی ہے۔ میں حکومت سے یہ بھی ضرور کہوں گا کہ وہ قابل مبارکباد ہے کہ اس نے ایم آئی ایم کی نمائندگی کے بعد ائمہ و موذنین کے لئے ماہانہ اعزازیہ کا اعلان کیا۔ ہمارا مطالبہ تھا، اس کو قبول کیا، لیکن پانچ، پانچ مہینے تک وہ اعزازیہ نہیں دیا جارہا ہے۔ میں حکومت اور کے ٹی آر صاحب کا شکریہ ادا کرنا چاہوں گا کہ آپ نے مکہ مسجد کی تزئین نو کے لئے پیسوں کی منظوری دی، وقت گزر چکا ہے، لیکن آج تک بھی مکہ مسجد کی تزئین نو کا کام بالکل سست رفتاری کے ساتھ چل رہا ہے۔ ہم نے یہ بھی کہا کہ قاضی اسکولس کے لئے مستقل اسٹاف اور ذاتی عمارتیں ہونی چاہئیں، لیکن اس مطالبہ

علاج ہوتا تھا لیکن آج نہیں ہو رہا ہے۔ اسپیکر صاحب، جب میں عثمانیہ دواخانہ کی بات کرتا ہوں تو حیدرآباد کی ایک اور پہچان ہے، اور وہ میں کہوں گا کہ عثمانیہ یونیورسٹی ہے۔ وہ یونیورسٹی اب اپنے سو سال منائے گی۔ یہ یونیورسٹی وہی مرکز ہے جہاں سے علحدہ تلنگانہ کی آواز اٹھی۔ یہ وہی مرکز ہے جہاں سے علحدہ تلنگانہ کے لئے جدوجہد کا آغاز ہوا۔ یہ وہی مرکز ہے جس نے تلنگانہ کے لئے اپنی جان کی بازی لگائی اور اپنی جان کے نذرانے پیش کئے، لیکن آج عثمانیہ یونیورسٹی لاپرواہی کا شکار ہے۔ اگر حکومت بیدار نہیں ہوگی اور اس کے مسائل کو حل نہیں کرے گی تو میں کہنا چاہتا ہوں کہ اس کا UGC recognition آج خطرہ میں ہے۔ اگر اس کی خالی جائیدادوں کو پُر نہیں کیا جائے گا اور اس کے لئے فنڈس نہیں دئے جائیں گے، تو اس کی حالت بھی عثمانیہ دواخانہ کی طرح ہو جائے گی۔ آج حیدرآباد کی بڑی بڑی نشانیاں کھنڈر میں تبدیل ہو رہی ہیں۔ سکریٹریٹ آج ویران ہے، عثمانیہ یونیورسٹی اور عثمانیہ دواخانہ کا آج یہ حال ہے۔ میں امید کروں گا کہ حکومت اس تعلق سے غور کرے گی اور یونیورسٹی کو جو فنڈس دینا ہے، وہ دے گی۔ میں اپنی تقریر کو ختم کرتے ہوئے یہ بات پھر سے بتانا چاہتا ہوں کہ جی ایس ٹی سے کیا نقصانات ہوئے۔

11.30 ఉ. Introduction of GST during 2017 has adversely affected lakhs of small and petty businesses across the country. While thrusting GST on the State, BJP Government promised to provide compensation to the States for the loss of revenue on account of replacement of State Taxes with Goods and Services Taxes. However, the Central Government has defaulted on the issue of compensation and it has denied the rightful compensation of Rs.1137.00 crores to Telangana State till now. However, 15th Finance Commission has reduced State's share of devolution of Central Taxes from 42 per cent to 41 per cent. Sir, Telangana State share of Central Devolution has come down from 2.48 per cent to 2.13 per cent and this has resulted in direct decrease of Rs.2,038.00 crore of Central funds to Telangana in the new Financial year of 2020-21. Hon'ble Speaker Sir, for almost six years now, State Government has been asking the Central Government to accord National Status to Kaleswaram project, which is nearing completion with a massive outlay of Rs.1.00 lakh crore on the lines similar status accorded to Polavaram project in neighbouring Andhra Pradesh State. Similarly, the State has been seeking special allocations totalling to Rs.2,204.00 crores from Central Government for Mission Bagiratha and Mission Kakatiya programmes. But not a single rupee has been provided so far.

Hon'ble Speaker Sir, the BJP Government has been giving step-motherly treatment to Telangana State though it is the most progressive State with relative high human development in GSDP growth rate in the last six years. In fact, the Central Government has adopted discriminatory attitude

اس کی تفصیلات بھی گورنر کے خطبہ میں نہیں دی گئیں، صرف یہ کہا گیا کہ ڈبل بیڈروم مکانات بنائے جا رہے ہیں۔ میں جاننا چاہتا ہوں کہ کتنے ڈبل بیڈروم مکانات بنائے گئے ہیں، اور کتنے دئے گئے ہیں۔ MMTS, Phase-II کا کام جو ابھی تک نہیں ہوا ہے، میں اس تعلق سے بھی جاننا چاہوں گا کہ وہ کام بھی کب ہوگا۔ اسپیکر صاحب! میں یہ بھی ضرور کہوں گا کہ شہر حیدرآباد میں سڑک کے حادثات بہت ہو رہے ہیں۔ شہر حیدرآباد میں آلودگی بڑھ رہی ہے۔ ان حادثات کو کم کرنے کے لئے، پیدل چلنے والوں کے لئے فٹ پاتھوں کو بنانے کے لئے اور فٹ اوور برج کے لئے کام کرتا ہے اور two wheelers کے لئے علحدہ لین بنانے کا میں مطالبہ کرتا ہوں، لیکن یہ کام بھی آج تک نہیں ہوئے ہیں۔ میں امید کرتا ہوں کہ حکومت ان کاموں کو بھی کرے گی۔ اس کے ساتھ ہی ساتھ میں حکومت کو مبارکباد دینا چاہتا ہوں کہ بستی دواخانوں کے ذریعہ اتنا اچھا کام ہو رہا ہے کہ ان کے ذریعہ بیماروں کا علاج ہو رہا ہے اور ان کو دوائیں مل رہی ہیں۔ ڈائلاسس کے لئے جو سنٹرس شروع کئے گئے ہیں، اس کے لئے بھی میں حکومت کو مبارکباد دیتا ہوں اور مطالبہ کرتا ہوں کہ ڈائلاسس کے مزید سنٹرس کو پرانے شہر حیدرآباد اور دیگر اضلاع میں بھی کھولا جانا چاہئے۔ کے سی آر کٹ کے لئے بھی میں حکومت کو مبارکباد دیتا ہوں، اور ساتھ ہی ساتھ یہ مطالبہ کرتا ہوں کہ میڈیکل کالجس کے جتنے بھی teaching hospitals ہیں، آپ ان کو بھی کے سی آر کٹ کے ذریعہ deliveries کی اجازت دیجئے جس کا ہم نے اس سے پہلے بھی مطالبہ کیا تھا، لیکن اس مطالبہ پر غور نہیں کیا گیا۔ میں امید کرتا ہوں کہ میں نے جو جو مطالبات کئے ہیں، ان پر حکومت ضرور غور کرے گی۔ میں یہ بھی مطالبہ کرتا ہوں کہ آپ رمضان کے انتظامات کے سلسلہ میں ایک میٹنگ بلائیے۔ میں حکومت سے یہ بھی کہوں گا کہ ہر سال موسم گرما آنے سے پہلے حیدرآباد کے لئے Summer Contingency Plan بنایا جاتا تھا اور unserved areas میں پانی پہنچانے کے لئے انتظامات کئے جاتے تھے۔ میں وزیر بلدی نظم و نسق سے مطالبہ کروں گا کہ وہ ایک میٹنگ بلائیں اور Summer Contingency Plan کے ذریعہ موسم گرما میں پانی کے مسائل کو حل کرنے کے لئے جو بھی موثر اقدامات ہوں، ان کو کریں۔ اگر میں ڈائلاسس سنٹرس اور بستی دواخانوں کے لئے حکومت کی تعریف کرتا ہوں تو یہ بھی ضرور کہوں گا کہ جہاں حیدرآباد کی پہچان میں چارمینار، حمایت ساگر، عثمان ساگر، ہائی ٹیک سٹی وغیرہ ہیں، تو وہیں اس شہر کی پہچان میں اور دو چیزیں ہیں جو مسلسل نظر انداز ہوتی رہی ہیں۔ ان میں سے ایک عثمانیہ دواخانہ ہے۔ وہ دواخانہ آج گرنے کے قریب ہے۔ دواخانہ وہاں سے منتقل ہو گیا ہے۔ وہاں پر بہت ہی کم بیڈس رہ گئے ہیں۔ وہ دواخانہ بند ہونے کے قریب ہے۔ حکومت نے وعدہ کیا تھا کہ ہم عثمانیہ دواخانہ کی عمارت بنائیں گے۔ وہ عمارت کب بنے گی؟ کب وہ دواخانہ اپنی کھوئی ہوئی شان و شوکت اور عظمت کی بحالی کو دیکھ سکے گا؟ آج وہ دواخانہ کھنڈر میں تبدیل ہو گیا ہے۔ وہاں پر ہزاروں غریبوں کا

శ్రీమతి డి. అనసూయ (ములుగు):– అధ్యక్షా, నిన్న తెలంగాణ రాష్ట్ర మొదటి మహిళా గవర్నర్‌గారి యొక్క ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక మహిళ శాసన సభ్యురాలిగా మొట్టమొదటి మహిళా గవర్నర్‌గారు మాట్లాడినందుకు వారికినా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా గవర్నర్‌గారు ప్రభుత్వ పాలసీలు, ప్రభుత్వం తీసుకున్నటువంటి కొత్త నిర్ణయాలు, ప్రజలకు కావలసిన సంక్షేమ ఫలాల గురించి మాట్లాడకుండా, దానికి బదులుగా ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని పొగిడే కార్యక్రమం చేపట్టారు. అది చాలా బాధాకరం.

ఈనాడు రాష్ట్రంలోని ప్రజలు అనేకసమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయి. అదే విధంగా అమలుకాని ప్రభుత్వ హామీలను కూడా ప్రస్తావించి ఉంటే బాగుండేదని నేను అభిప్రాయపడుతున్నాను. గవర్నర్‌గారి ప్రసంగంలో పదే పదే గత పాలనలో విధ్వంసం జరిగిందని వారు మాట్లాడటం చాలా బాధాకరం. ఇంతకు ముందు చాలా మంది సభ్యులు మాట్లాడారు. నేను ఒక్కటే అడగదలచుకున్నాను. గత సమైక్య పాలనలో ఎన్నో సంవత్సరాలుగా ఎంఎల్ఏలు, ఎంపిలు, మంత్రులు, స్పీకర్‌లుగా పనిచేశారు. గత ప్రభుత్వాలు తీసుకున్న మంచి చెడుల నిర్ణయాలలో 80 శాతం ఈరోజు ఈ ప్రభుత్వం నడుపుతున్నటువంటి వాళ్లలో సభ్యులుగా ఉన్నారు.

11.40 ఉ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఆరు సంవత్సరాలు అయినప్పటికీ గత ప్రభుత్వాలు తీసుకున్న మంచి,చెడు నిర్ణయాల్లో భాగస్వాములై ఉండి కూడా పదే పదే గత పాలనలో విధ్వంశం జరిగిందని చెబుతున్నారు తప్పా, గత ప్రభుత్వ హయాంలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదా? తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో అంతర్జాతీయ విమానాశ్రయం, హైటెక్‌సిటీ, రింగ్‌రోడ్డు, స్కూల్స్, హాస్పిటల్స్, రోడ్డు రవాణా మొదలైన మార్గాల్లో అభివృద్ధి చెందిన విషయాల్లో కనీసం ఒక్క అంశాన్ని కూడా పాజిటివ్‌గా ప్రస్తావించకపోడమనేది బాధాకరం. గత ప్రభుత్వాలు

towards all the Southern States and showing partiality towards Bimaaru States in Hindi Belt, which perform poor human development in GSDP growth rate. Much harm is likely to be caused to the Southern States particularly to Telangana as the 15th Finance Commission has adopted Sir. I urge the Hon'ble Chief Minister to take lead in fighting on the discriminatory policies of the BJP, which are eroding the autonomy of the State, causing a big dent in the federal structure of our Polity.

Sir, there is an economic slowdown in the country. I hope that we will together fight the slowdown and see that the State will come as a successful State. I hope and trust that we would achieve Bangaru Telangana, which is the dream of our Hon'ble Chief Minister. Madam Governor has reiterated that Telangana State is committed for its Ganga-Jamuna Tehzeeb with the symbol of communal harmony. We will extend our cooperation to the Government in this endeavor to uphold unity among the people and protect the secular fabric of the State. We hope and trust that the Hon'ble Chief Minister will not tolerate attempts by vested interests to disturb peace and communal harmony and will deal sternly with those elements. Recently, we have seen what has been happening in the country. Before concluding, I would like to draw your kind attention towards Corona Virus fear and scare, which is there in our country. I would say that it is there all over the world.

آج ساری دنیا میں کورونا وائرس کا خوف ہے۔ سی ایم صاحب سے اس تعلق سے بھی ہماری بات ہوئی اور یہ طے ہوا کہ ہم اس پر بھی بحث ومباحثہ کریں گے، اور حکومت کورونا وائرس سے نمٹنے کے لئے جو اقدامات کر رہی ہے، اس تعلق سے جو جو بھی احتیاطی تدابیر حکومت نے اختیار کی ہیں، ان کی تفصیلات بھی عوام کے سامنے لائی جائیں گی۔ میں امید کرتا ہوں کہ جو باتیں یہاں پر آپ کے ذریعہ میں نے رکھی ہیں، ان پر حکومت سنجیدگی کے ساتھ غور کرے گی۔ میں پھر سے کہوں گا کہ ایم آئی ایم حق کی لڑائی لڑتی ہے اور لڑتی رہے گی، اس حق کی لڑائی میں کسی سے مرعوب ہونے والی نہیں ہے، کسی سے ڈرنے اور گھبرانے والی نہیں ہے، اپنے حق کے لئے ضرور لڑے گی چاہے وہ سی اے اے، این پی آر یا این آر سی ہو، اپنی بات کو رکھے گی اور اپنے حق کے لئے لڑے گی، عوام کے لئے کام کرے گی اور ان کے حق کے لئے لڑائی لڑتی رہے گی۔

اسپیکر صاحب! میں آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے موقع دیا ہے اور سی ایم صاحب کا بھی شکریہ ادا کرتا ہوں کہ انہوں نے سی اے اے، این پی آر اور این آر سی پر ایوان میں ایک مکمل بحث کروانے کا وعدہ کیا ہے۔ جب وہ بحث ہوگی تو ان شاء اللہ میں بتاؤں گا کہ کس طریقہ سے دستور کی دھجیاں اڑائی گئی ہیں، بتاؤں گا کہ کس طریقہ سے پارلیمنٹ کو پیچھے کر کے ان قوانین کو آگے بڑھادیا گیا، بتاؤں گا کہ ان قوانین کے ذریعہ کس طریقہ سے غریبوں کا نقصان ہوگا اور کس طریقہ سے عوام کو پریشان ہونا پڑے گا۔ میں امید کرتا ہوں کہ جو جو باتیں میں نے گورنر کے خطبہ پر تحریک تشکر کے سلسلہ میں اٹھائی ہیں، ان پر حکومت توجہ دے گی۔ اس خطبہ کے پیش کرنے پر میں گورنر صاحبہ کا شکریہ ادا کرتا ہوں اور حکومت کی جانب سے جو تحریک پیش کی گئی ہے، اس کی تائید کرتا ہوں۔ شکریہ۔

తీసుకున్న నిర్ణయాలపై భాగస్వాములై పదే పదే విమర్శించడంమే తప్పా, అలాంటి విమర్శలున్నప్పుడు 2009 లేదా 2014వ సంవత్సరం వరకు వివిధ ప్రభుత్వాలతో ఈనాటి ప్రభుత్వ పెద్దలు కావచ్చు, మంత్రులుగా, ఎమ్మేల్యేలుగా భాగస్వాములై పని చేసిన పరిస్థితి ఉంది. దానిని వదిలిపెట్టి కేవలం ఇప్పటి ప్రభుత్వానికిపొగడ్తలు లేదా గత ప్రభుత్వాలను తిట్టడం చేస్తున్నారు. ప్రస్తుతం ఏం కావాలో తదనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది. సోదరుడు గౌరవ మంత్రి కేటీఆర్ గారు మేము పసికూనలం, పుట్టగానే పరిగడుతామా? అని చాలాసార్లు అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని చెబుతున్నారు. ఈ ఆరు సంవత్సరాల కాలంలో తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణ రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడం సాధ్యమైందా ? అని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

అదే విధంగా గత ప్రభుత్వాలు పోతూ కూడా పదహారు వేల కోట్ల మిగులు బడ్జెట్ ఇచ్చిన అంశాన్ని చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రం అని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదట్లో అనేక సందర్భాలో చెప్పడం జరిగింది. తెలంగాణ ధనిక, మిగులు బడ్జెట్ రాష్ట్రంలో ఎంత అప్పు అయ్యింది. అప్పులతో ఎన్ని కొప్పుల పెడుతున్నాము. ఆదాయం ఎంత ఉంది. సంపద ఎంత సృష్టించాము. సృష్టించిన సంపదతో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామా? లేదా అప్పుల గురించే మనం మాట్లాడుతున్నామా? అనే విషయాలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

సంక్షేమ పథకాల గురించి కావచ్చు, ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల గురించి కావచ్చు, గత ప్రభుత్వాలు ఎటువంటి అభివృద్ధి పనులు చేయనప్పుడు, వాటిని విమర్శించడమే కాకుండా, ఈనాటి ప్రజల జీవనం విధానం వారి అవసరాలు, వాతావరణంలో వస్తున్న మార్పులు మరియు ప్రజల ఆరోగ్యం, విద్యా ఇతరమైన రంగాల్లో ప్రజల యొక్క అవసరాలకు అనుగుణంగా ప్రతీ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలి. సంక్షేమ పథకాలు ఆ రకంగా పరుగులు పెట్టాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు గత ప్రభుత్వాల పరిపాలనలో కరోనా వ్యాధి లేదు ఈరోజు కరోనా వచ్చింది. అప్పట్లో ఒకరకమైన జబ్బు ఉంది. ఈరోజు ఒకరకమైన జబ్బు ఉంది. ఈ విధంగా గతాన్ని కేవలం మక్కీ మక్కీకి పోల్చడమే కాకుండా గతంలో ఉన్న నిర్ణయాలు, ప్రస్తుతం జరుగుతున్న అంశాలను దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

ఈచ్ వన్ టీచ్ వన్: తెలంగాణ రాష్ట్రంలో అక్షరాస్యత శాతం తక్కువగా ఉన్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు బాధపడినట్లు మేము చూడడం జరిగింది. అక్షరాస్యత శాతాన్ని పెంచడానికి ఈచ్ వన్ టీచ్‌వన్ కార్యక్రమాన్ని పిలుపు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వచ్చిన తరువాత హాస్టళ్లకు సన్నబియ్యం, గురుకుల పాఠశాలలే కాకుండా కాలేజీల సమస్య, ఫీజు రియంబర్స్‌మెంట్ సమస్య ఉంది. ఇంతకు ముందు యంఐయం సోదరుడు మాట్లాడిన విధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం కావచ్చు, కాకతీయ విశ్వవిద్యాలయం కావచ్చు సేవ్ ద యునివర్సీటిస్, ఛేంజ్ ద యూనివర్సీటిస్ అని విద్యార్థులు ఉద్యమాల బాట పట్టే పరిస్థితి వస్తోంది.

డియస్సీ నియామకం జరుగలేదు, ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతుల సౌకర్యాలు లేవు. గురుకులాలు ప్రకటించారు కానీ అవీ చాలా వరకు ప్రైవేట్ బిల్డింగ్‌లల్లో ఉన్నాయి. ప్రభుత్వం ప్రతి నెలా మూడు లక్షలు అద్దె చెల్లించే పరిస్థితి వస్తోంది. మౌలికసదుపాయాలు ఏర్పాట్లన్నీ ప్రైవేట్ భవనాల వారికే దక్కుతుంది. ఇలాంటి అంశాలను కూడా ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

మద్యపాన నిషేధం: మన తెలంగాణ రాష్ట్రం అన్నీ రంగాల్లో ముందున్నామని అంటున్నారు చాలా సంతోషం. కానీ, మన రాష్ట్రంలో మహిళలపై, తల్లి, చెల్లి తేడా లేకుండా అత్యాచారాలకు పాల్పడుత్న అఘాయిత్యాలకు ప్రధాన కారణం మద్యంగా భావించవచ్చు. ఈ మధ్య కాలంలో ప్రియాంక కేసులో నిందితులు మాట్లాడిన విషయాలు మనందరికీ తెలుసు. మద్యం అమ్మకాలపై ఏటువంటి నియంత్రణ లేదు. గుడుంబాను మనం నియంత్రించగలిగాము. కానీ, గల్లీగల్లీకి, వాడవాడకు

వందలాది బెల్టుషాపులు వచ్చి ఎర్ర సీసాలో తాగడానికి అలవాటు పడుతున్న పరిస్థితి. కనీసం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారానైనా ప్రచారంలోకి తీసుకువచ్చి, మద్యం ద్వారా ప్రజలకు ఎదురయ్యే సమస్యల గురించి వివరించి అనారోగ్యం నుంచి ఆరోగ్యాలవైపు మళ్లించి వారి ఆర్థిక వ్యవస్థను, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను, కుటుంబాల్లో జరుగుతున్న కలహాలను నివారించడం కోసం మద్యం నియంత్రణ పాలసీని తీసుకురాలేదు. మద్యం ద్వారా వచ్చే ఆదాయంతో మనం సంక్షేమ రంగాలకు ఖర్చుపెడుతున్నాం. గత రెండు మూడు రోజు క్రితం వార్తాపత్రికలో ప్రభుత్వ పెద్దలు ఎక్సైజ్ అమ్మకాలు తగ్గాయని బాధపడుతున్న విషయాన్ని చూశాము. రైతులు గురించి కానీ, మహిళలపై జరిగే అత్యాచారాల గురించి కానీ, గిట్టుబాటు ధర కోసం ఎదురుచూస్తున్న రైతుల గురించి బాధ పడకుండా, మద్యం అమ్మకాలు తగ్గడం గురించి ప్రస్తావించడం అనేది ఎంత వరకు కరెక్ట్ అని తమరికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఆరోగ్య పాలసీలు తీసుకువస్తున్నామని చెబుతున్నప్పుడు ఖచ్చితంగా ఆనారోగ్యం పాలు చేస్తున్న ఇలాంటి మద్యాన్ని పూర్తిగా నిషేధించడం కోసం ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే విధంగా ముందుకు రావాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

డబుల్ బెడ్ రూం: గౌరవ ముఖ్యమంత్రిగారి ఆత్మగౌరవానికి ప్రతీక, మానస పుత్రిక అయినటువంటి డబుల్ బెడ్రూమ్‌ల విషయంలో గత ఆర్థిక మంత్రి గౌరవ ఈటల రాజేందరన్నగారు 2017-18వసంవత్సరం బడ్జెట్‌లో 2,72,763 ఇండ్లు చెప్పారు. గత గవర్నర్ నర్సింహన్ సార్ గారు చెప్పినప్పుడు కూడా అదే సంఖ్యను చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఒటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగంలో కూడా అదే సంఖ్యను చెప్పారు. ప్రస్తుత గవర్నర్‌గారు కూడా అదే సంఖ్యను చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు తెలంగాణ మొదటి శాసన సభ ఎన్నికల్లో కావచ్చు, రెండవ శాసన సభ ఎన్నికల్లో కావచ్చు రెండు పడక గదులు గురించి చెప్పారు. పేద ప్రజలు ఇండ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. సంఖ్య అదే ఉండి ప్రగతి పరుగులు పెడుతుందంటే - 22లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే, 2,72,670 ఇండ్లకు శాంక్షన్ ఇచ్చినట్లుగా గవర్నర్ ప్రసంగంలో గానీ, ముఖ్యమంత్రిగారు గతంలో చెప్పినప్పుడు గానీ, ఇచ్చిన బుక్‌లో ఉంది. ఇండ్లు రాని వారి పరిస్థితి ఎలా, మాలాంటి ప్రాంతాల్లో అయితే కనీసం అడవి నుంచి కట్టె తీసుకువచ్చి ఇండ్లు కట్టుకునే పరిస్థితి లేకుండా ఉంది.

దళితులకు మూడెకరాల భూమి- అదేవిధంగా దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని ప్రభుత్వం హామి ఇచ్చింది. దళితులకు సంబంధించి అంశం గవర్నర్ గారి ప్రసంగంలో లేకపోడం చాలా బాధాకరం. అత్యంత వెనకబడిన వర్గాలు దళితులు, గిరిజనులు, మైనార్టీల వారి కోసం భూ కేటాయింపులు ఏవిధంగా ఉన్నాయి. లేదా అటవీ భూముల పరిస్థితుల గురించి గతంలో ముఖ్యమంత్రిగారు ప్రస్తావించి సంవత్సర కాలం దాటిపోయింది. ఇంత వరకు పట్టాలు రానటువంటి పరిస్థితి. అనేక సమస్యలు ఉంటే కేవలం బాగుందనే అంశాలవైపే గవర్నర్‌గారి ప్రసంగం ఉండడం చాలా బాధాకరం.

రైతు బంధు: రైతు బంధు పథకం పట్టా పెట్టుబడిలాగా ఉంది. పంట పెట్టుబడిలాగా లేదు. పోడు భూమి రైతులకు రైతు భీమా లేదు. రైతు బంధు లేదు. గిట్టుబాటు ధర లేదు. ఇన్‌పుట్ సబ్సిడి లేదు. కౌలు రైతులకు రైతు బంధు లేదు. పట్టాలు లేకుండా చిన్న సన్నకారు రైతులు వ్యవసాయం మీద అధార పడ్డ వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. రైతు బంధు అన్నప్పుడు పంట పండించే వారికి లాభం జరిగేలా ఉండాలి. బయటి దేశాల నుంచి వచ్చిన వాళ్లు కార్లలో వచ్చి రైతు బంధు చెక్కులు తీసుకుని పోతున్నారు. మా పరిస్థితి ఎందని పట్టా లేని రైతులు వాపోతున్నారు. ధరణి వైబ్‌సైట్ సరిగా పనిచేయక రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కౌలు, పోడు రైతులు మన వాళ్లే. పట్టాలు రాకా భూ తగాదాల వల్ల వేల మందికి పట్టాలు రాక పెట్రోల్ పోసి చంపేసిన సంఘటనలు మనమందరం చూశాము. ఇంకా ఎమ్మార్వో కార్యాలయాల చూట్టు పట్టాల కోసం తిరుగుతున్నారు వీటన్నింటిని దృష్టిలో పెట్టుకోవాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

11.50 ఉ. ఈరోజు యూనివర్శిటీలకు నిధులు కేటాయించారు. ఉస్మానియా యూనివర్శిటీకి కానీ ఇతర వాటికి కానీ కేటాయించిన నిధులే తక్కువ, ఖర్చు చేసింది ఇంకా తక్కువ. నూరు పూలు వికసించనీ, వెయ్యి ఆలోచనలు సంఘర్షించనీ అనే విధంగా అనేక మంది మేధావులను, ఉద్యమకారులను, తెలంగాణ కోసం పని చేసిన వాళ్లకు కేంద్రంగా ఉన్న ఉస్మానియా యూనివర్శిటీ కావచ్చు, కాకతీయ యూనివర్శిటీ కావచ్చు, వీటన్నింటినీ ఉద్యమకారుడైన ముఖ్యమంత్రిగారు కచ్చితంగా కాపాడవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గవర్నర్ గారు ప్రసంగంలో ఒక మాట చెప్పారు. ఆకలి లేని, అనారోగ్యం లేని, శత్రుత్వం లేని రాజ్యం కావాలని అన్నారు. మేమందరం కూడా అదే భావిస్తున్నాం. కానీ ఈరోజు రాష్ట్రంలో భిన్న అభిప్రాయాలు, భిన్న కులాలు, భిన్న మతాలు, భిన్న సంఘాలు, భిన్న రాజకీయ పార్టీలున్నప్పుడు కచ్చితంగా వివిధ రూపాలలో ప్రజా సమస్యలు లేవనెత్తితే, లేదా వివిధ రూపాలలో ప్రజా సమస్యల మీద ప్రశ్నిస్తే, మమ్మల్ని శత్రువులుగా ట్రీట్ చేసే ఆలోచన రాజ్యానికి ఉండకూడదు. ప్రజల ఆలోచనలను, ప్రతిపక్ష నేతల అభిప్రాయాలను, భిన్న వర్గాల అభిప్రాయాలను కచ్చితంగా స్వీకరించి, వాటిపై ఒక మంచి నిర్ణయం వెలువడితే ఖచ్చితంగా రాష్ట్రం సుభిక్షంగా ముందుకెళుతుంది. రాబోవు కాలంలో కొన్ని ప్రాంతాలకే నిధులు కేటాయింపు చేయడం కాకుండా, అన్ని ప్రాంతాలను సమదృష్టితో చూస్తూ, ఎక్కడైతే సమస్యలున్నాయో వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వ పెద్దలు ముందుకు రావలసిన అవసరం ఉంది. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, నిధులు అలాగే పోయాయి. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు అలాగే ఉన్నాయి. ఈరోజు రాష్ట్రంలో కరోనా వైరస్ వస్తే కనీసం ప్రజలకు మాస్కులను ఉచితంగా ఇవ్వలేని పరిస్థితులున్నాయి. రూ.5 ఉన్న మాస్క్‌ను రూ.30 లకు అమ్ముతున్నారు బయట. ఒక ఇంట్లో ఐదుగురు కుటుంబ సభ్యులుంటే అంత పెట్టి కొనుక్కోగలరా? మాస్కులను రోజుకు రెండు, మూడు సార్లు మార్చాలని డాక్టర్లు సూచిస్తున్నారు. అలాంటి వాటి మీద ప్రభుత్వ పెద్దలు ఆలోచించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

ఏదేమైనా వాస్తవాలను వాస్తవాలుగా చూడాలి. కరెంటు విషయంలో రూ.20 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని చెబుతున్నారు. కరెంటు ఇస్తున్నాం కానీ రేపు ఎన్ని రకాలుగా ప్రజల మీద భారం పడుతుందనే విషయం ఆలోచించడం లేదు. సంపదను సొంతంగా సృష్టిస్తే ఆవిధంగా వచ్చిన సంపదను ప్రజలకు పంచడానికి అవకాశం ఉంటుంది. కానీ అప్పులు తెచ్చి సంపదను సృష్టిస్తే, తెచ్చిన అప్పులను తిరిగి కట్టడం కోసం ప్రజల మీద భారం వేయక తప్పదు సార్. సంపద సొంతంగా సృష్టించే విధంగా, సొంత ఆదాయ మార్గాలను పెంచుకునే విధంగా ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. గవర్నర్ గారు తెలంగాణ రాష్ట్రానికి తొలి మహిళా గవర్నర్. వారు చాలా అనతి కాలంలోనే ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రాంతాలను చుట్టి వస్తున్నారు. గుళ్లు, గోపురాలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజలకు చేరువవుతూ, గవర్నర్ గారు చాలా యాక్టివ్‌గా ఉన్నారు. వారి గురించి మాకు ఎటువంటి విమర్శ లేదు. కాకపోతే పాగడ్తలకు పరిమితం కాకుండా, పాత వాళ్లను తిట్టకుండా ఉంటే బాగుండేది. వాస్తవాలను ఆవిష్కరించే విధంగా గవర్నర్ ప్రసంగం లేదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(JANAB T. RAJA SINGH, GOSHAMAHAL CONSTITUENCY) جناب ٹی۔ راجا سنگھ:

اسپیکر صاحب! تلنگانہ کی پہلی خاتون گورنر کے خطبہ پر میں کچھ شبہ ہے۔ وہ میں آپ کے ذریعہ ایوان کے سامنے رکھنا چاہوں گا۔ تلنگانہ میں 959 قائم اسکولس بنانے کی بات کی گئی ہے۔ یہ تلنگانہ کے لئے بہت اچھی بات ہے۔ جہاں تک ہو سکے سرکاری اسکولس بنائے جانے چاہئیں جو ماڈل اسکولس ہونے چاہئیں۔ یہ میں میری پارٹی کی جانب سے آپ سے گزارش کرنا چاہتا ہوں۔ لیکن ساتھ ہی ساتھ آج ایسے کئی سرکاری اسکولس ہیں جہاں پر ٹیچرس، بنچس اور بورڈس کی کمی ہے۔ اب موسم گرما کا آغاز ہو چکا ہے، لیکن وہاں پر لائٹس کی سہولت بھی نہیں ہے۔ کچھ سرکاری اسکولس ایسے ہیں جن کے برقی بلس ادا کرنا باقی ہے۔ ایسے اسکولس کی برقی منقطع کردی گئی ہے۔ ساتھ ہی ساتھ میں یہ بھی کہوں گا کہ حکومت تلنگانہ یہ کہہ رہی ہے کہ ہم نے 959 قائم اسکولس قائم کئے ہیں۔ لیکن 9,000 سرکاری اسکولس بند ہو چکے ہیں۔ اس تعلق سے بھی اگر گورنر کے خطبہ میں بتایا گیا ہوتا تو بہت اچھا ہوتا۔

శ్రీ కె. చంద్రశేఖరరావు:– అధ్యక్షా, సభ్యులు విమర్శ చేస్తే మాకేమీ ఇబ్బంది ఉండదు కానీ పూర్తిగా సత్యదూరంగా ఉండే మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో తొమ్మిది వేల ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయా? ఎక్కడ మూత పడ్డాయి? తొమ్మిది మూత పడినా ఎక్కడ పడ్డాయో చెప్పాలి కదా. స్వీపింగ్ రిమార్క్స్ చేయడం మంచిది కాదు. మిత్రులు రాజాసింగ్ గారు జూనియర్ సభ్యులు. విమర్శ చేస్తే సహేతుకంగా ఉండాలి.

9,000 اسکولیں کہاں بند ہوئے؟ ایسا کہنا آپ کے لئے بھی اچھا نہیں ہے۔ کسی ممبر کے لئے ایسا کہنا زیب نہیں دیتا۔ اس بات کو آپ واپس لے لیجئے۔

(JANAB T.RAJA SINGH): ٹھیک ہے صاحب! اس طرح سے آج خواتین کی بہبود کے لئے حکومت تلنگانہ کے سی آر کٹ کے نام پر عالمہ خواتین کے لئے بارہ ہزار روپئے دے رہی ہے۔ میں اس ایوان کے ذریعہ ایم صاحب سے یہ پوچھنا چاہتا ہوں کہ کے سی آر کٹ اسکیم کے لئے مرکزی حکومت سے کتنا پیسہ آرہا ہے۔ اگر یہ بھی بتایا جاتا تو بہت اچھا ہوتا۔

కేసీఆర్ కిట్ క్రింద రూ.12000 ఇస్తున్నారు. అయితే ఈ కిట్‌కి సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఎంత అమౌంట్ వస్తోందో చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం రావాలని ఎంతో మంది యువకులు ప్రాణత్యాగం చేశారు. కానీ కొంత మంది మాత్రం తెలంగాణ రాష్ట్రం మేమే తెచ్చామని అంటున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన యువకుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఇస్తున్నారు, సంతోషం. అదే విధంగా కొంత మందికి గవర్నమెంటు ఉద్యోగాలు కూడా ఇస్తున్నారు, సంతోషం. కానీ ఎంత మందికి ఇస్తున్నారో డేటా ఇవ్వలేదు. ఆ వివరాలు కూడా చెబితే చాలా మంచిగా ఉండేది.

ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున తెలంగాణ ప్రభుత్వం నుంచి ఇస్తున్నామని చెబుతున్నారు. చాలా మంచిదే. కానీ ఆ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచి ఇస్తే బాగుంటుంది. అన్నదాతను కాపాడే బాధ్యత తెలంగాణ ప్రభుత్వం మీద ఉంటుంది. ఏదైనా కొద్దిగా ఈ సంఖ్యలు అటూ ఇటూ ఉండొచ్చు. కానీ నేను చెప్పిన దాన్ని కొంచెం అర్థం చేసుకోండి. ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కానీ ఎంత మంది రైతులకు రూ.5 లక్షల చొప్పున ఇచ్చారో వివరాలు ఇస్తే బాగుండేది.

తెలంగాణలో గుడుంబా తయారీని ఆపేసిన వారికి రూ.2 లక్షల చొప్పున ఇస్తున్నామని చెబుతున్నారు. అసలు తెలంగాణాలో ఎంతమంది గుడుంబా తయారు చేస్తున్నారు? ఈ వృత్తి మానేసిన ఎంత మందికి మీరు రూ.2 లక్షలు ఇస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను. అధ్యక్షా, మీ సమక్షంలో గౌరవ ముఖ్యమంత్రి గారికి మరొకసారి గుర్తు చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు గతంలో కూడా అన్నారు. రాజాసింగ్, నేను ధూల్‌పేటకు వస్తాను, అక్కడ ఎంతోమంది గుడుంబా తయారుచేసే వాళ్లున్నారు. వాళ్ల బాధలు ఏమిటో నాకు తెలుసు. నేను అక్కడికి వస్తాను, వాళ్లను ఆదుకుంటానని చెప్పారు. ధూల్‌పేటకు వస్తానని ఇదే అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు చెప్పారు, కానీ రాలేదు. ఇప్పటి వరకు వారికి సమయం దొరక లేదేమోనని అనుకుంటున్నాను.

(ఈ సందర్భంగా ప్రసంగం ముగించాలని గౌరవ సభాపతి కోరారు.)

సార్, అసలు సభలో అపోజిషన్ లేకుండా చేశారు. కానీ ఉన్న సభ్యులకైనా కనీసం మాట్లాడడానికి సమయం ఇవ్వాలని రిక్వెస్ట్ చేస్తున్నాను.

12.00 మ. **మిస్టర్ స్పీకర్:–** రాజాసింగ్ గారూ సభ్యుల సంఖ్యను బట్టి సమయం ఇస్తారు.

శ్రీ టి. రాజాసింగ్:– అధ్యక్షా, నాకు అరగంట సమయమైనా ఇవ్వాలి కదా? నేను ఇతరుల మాదిరిగా విమర్శించడం లేదు. నేను డిసిప్లీన్‌గా, సిస్టమేటిక్‌గా గవర్నర్ గారి ప్రసంగం మీదనే మాట్లాడుతున్నాను కాబట్టి నాకు టైం ఇవ్వాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో ఇమాంలకు నెలకు రూ.5వేల వేతనం ఇస్తున్నందుకు మేం కూడా సంతోషిస్తున్నాం కానీ ఇంకా ఎక్కడైనా ఎవరికైనా మిస్ అయితే అలాంటి వారిని కూడా గుర్తించి రూ.5వేల వేతనం ఇవ్వాలని కోరుతున్నాను.

మన రాష్ట్రంలోని ఎండోమెంట్స్ దేవాలయాలలో పనిచేస్తున్న పూజారులకు కూడా వేతనాలు పెంచాలని కోరుతున్నాను. అదే విధంగా మన రాష్ట్రంలోని దళితులపైన గతంలో కరెంట్ గురించి విజిలెన్స్ కేసులు ఉండేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ఈ ప్రభుత్వం ఆ కేసులన్నింటిని మాఫీ చేసినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. కానీ రాష్ట్రంలోని దళితులకు మూడెకరాల భూ పంపిణీ విధానాన్ని అమలు చేస్తామని ఈ ప్రభుత్వం చెప్పి మర్చిపోయిన విషయాన్ని ఈ సభా ముఖ్యంగా గుర్తుచేస్తున్నాను.

అదే విధంగా మన రాష్ట్రంలోని ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవలత్సరాలకు పెంచుతామని ఇచ్చిన హామీ మరియు ప్రభుత్వోద్యోగులకు రావాల్సిన పీఆర్సీ జూలై, 2018 నుంచి ఇప్పటివరకు ఇవ్వలేదు. కానీ మన పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జూలై,2018 నుంచి 27% ఇంటెరిమ్ రిలీఫ్‌ను ప్రకటించడం జరిగింది. కానీ మన రాష్ట్రంలో మాత్రం ఇప్పటివరకు ఐఆర్ లేదు, పీఆర్సీ ప్రకటించలేదనే విషయాన్ని గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపర్చలేదనేది గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామాల అభివృద్ధి గురించి ప్రతి నెలా రూ.339 కోట్లు ఖర్చు చేస్తున్నారు. అదే మాదిరిగా కొన్ని నగరాలకు రూ.148 కోట్లు ఖర్చు చేస్తున్నారు. XIV ఫైనాన్స్ కమిషన్ నుంచి ఎన్ని నిధులు వస్తున్నాయి, వాటిని ఎక్కడ వినియోగిస్తున్నారనేది చెబితే బాగుంటుంది.

డబల్ బెడ్‌రూం పథకానికి సంబంధించి దాదాపు 2 లక్షలా 72వేల ఇండ్లనిర్మాణాలు ఇప్పటికే జరుగుతున్నాయని చెప్పారు. కానీ ఎంతమంది లబ్ధిదారులకు ఇస్తున్నారు, ఎక్కడెక్కడ ఇస్తున్నారు, ఎంతమంది ఇప్పటివరకు వాటిల్లో నివాసముంటున్నారనేది చెప్పలేదు. అదే విధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇళ్ల నిర్మాణాలు చేయిస్తామని పర్మీషన్ కూడా తీసుకున్నారు, ఇప్పటివరకు కొన్ని నిధులు కూడా వచ్చాయి, అసలు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు ఎన్ని, వాటిని ఎక్కడెక్కడ ఖర్చు చేస్తున్నారని చెప్పాలని కోరుతున్నాను. మన తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పూర్తిగా నిర్మూలించామని గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పారు, చాలా సంపతోషం కాని అది పూర్తిగా నిర్మూలన కాలేదు. అంటే రాష్ట్రంలో ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోని విధంగా తెలంగాణ ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని కోరుతున్నాను.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "వెల్‌నెస్ స్కిమును" ఈ ప్రభుత్వం "బస్తీ దవాఖానాలుగా" పేరు మార్చింది.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

(భారతీయ జనతా పార్టీ సభ్యులు శ్రీ టి.రాజాసింగ్ గారిచేత అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులకు నా విజ్ఞప్తి ఏమిటంటే సభ్యుల సంఖ్యను బట్టి సమయం కేటాయిస్తాము. సోదరీమణి అనసూయ గారు 15 నిమిషాలలో వారి ప్రసంగాన్ని ముగించారు. మీరు మీ పార్టీ నుంచి ఒక్కరే ఉండి అరగంట సమయం కావాలంటే ఎలా ఇస్తారండీ? దయచేసి ఒక నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ టి. రాజాసింగ్:- అధ్యక్షా, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ చాలా మంచిగా ఉన్నదని గవర్నర్ గారి చేత చెప్పించారు. ఈ మధ్య కాలంలో జరిగిన "దిశా" ఘటన గురించి అందరికీ తెలుసు. మన రాష్ట్రంలో సుమారు 8వేల కేసులు కేవలం మహిళల మీద అఘాయిత్యాలు జరిగినట్లుగా నమోదయ్యాయి. మన పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో దిశ పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటు చేయడంతోబాటు మంచి చట్టాలను తీసుకొస్తే మన రాష్ట్రంలో ఎందుకు అలాంటి పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటు చేయడం లేదని అడుగుతూ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను.

అదే విధంగా ఈ బడ్జెట్ సమావేశాలను ఈనెల 20వ తారీఖు వరకు నిర్వహించుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశాలలో మాకు మాట్లాడటానికి కావలసిన సమయం కేటాయించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి (మునుగోడు):- అధ్యక్షా, ధన్యవాదాలు. నిన్న జరిగిన గవర్నర్ గారి ప్రసంగం

తెలుగు కాపీలోని మొదటి పేజీలో ఉన్న చాలా ఇంప్రెసింగ్ పాయింట్ ఏమిటంటే ఆరు దశాబ్దాలుగా పోరాటం కొనసాగించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోగలిగామనేది కరెక్టే. ఎందుకంటే కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం చాలా బ్రహ్మాండంగా నడిచింది. ఉద్యమ నాయకుడే మన రథసారధి అయ్యారని చెప్పారు. కానీ మేమందరం కూడా కాంగ్రెస్ పార్టీలో ఎంపీలుగా ఉండి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంటులో మా గొంతు వినిపించి సోనియా గాంధీ గారిని ఒప్పించి బిల్లు పాస్ చేయించిన దాంట్లో మేమందరం కూడా భాగస్వాములమనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. అయినప్పటికీ 2014 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానందుకు మేం బాధ పడలేదు. ఎందుకంటే ఒక ఉద్యమకారుడే తెలంగాణ రథసారధి అయ్యారని సంతోషించాం. ***[1] తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ రెండవ అసెంబ్లీలో గవర్నర్ గారి ప్రసంగం మీద మాట్లాడేటప్పుడు అప్పటికీ, ఇప్పటికీ జరిగిన పరిణామాలు చూస్తుంటే అసలు తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉన్నదా? ***[2] ఈ ప్రజాస్వామ్యం మీద ఈ ముఖ్యమంత్రికి, ఈ పార్టీకి గౌరవం ఉన్నదా అని అడుగుతున్నాను. ***[3]

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి(బాల్కొండ): అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజగోపాల్‌రెడ్డి గారు మన ప్రజలను కించపరుస్తున్నారు. ఈ రాష్ట్రంలో జరిగిన అన్ని రకాల ఎన్నికలు అంటే గ్రామ పంచాయతీ ఎన్నికలు, MPTCలు, ZPTCలు, మునిసిపాలిటీలు, సహకార సంఘం మొదలగు అన్ని ఎన్నికలలో మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు బాగా పని చేస్తున్నారని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. సభ్యులు రాజగోపాల్‌రెడ్డి గారేమో కాంట్రడిక్టరీగా మాట్లాడుతున్నారు. మా ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తున్నదని అంటున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ సభ్యులే ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తున్నారు. కాబట్టి వారిని దయచేసి సబ్జెక్టుకు కన్‌ఫైన్ అయి మాట్లాడే విధంగా ఆదేశించాలని కోరుతున్నాను.

1*** Expunged from the records as per the orders of Hon'ble Speaker.
2*** Expunged from the records as per the orders of Hon'ble Speaker.
3*** Expunged from the records as per the orders of Hon'ble Speaker.

12.10 మ. **మిస్టర్ స్పీకర్:-** మీ పార్టీ తరపున మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన వారిలో మీరు రెండవ వారు. పది నిమిషాల్లో మీరు పూర్తి చేయాలి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ నుంచి మాట్లాడే వారిలో నాది మొదటి పేరుగా ఉన్నప్పటికీ, నా పేరును రెండవ పేరుగా పెట్టారు. అక్కడ కూడా ప్రశ్నించే గొంతు లేకుండా రెండవ పేరుగా పెట్టారు.

(పాలక పక్షం నుండి అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, నేను ఇక్కడ మాట్లాడుతున్నానంటే రాజ్యాంగం ద్వారా ప్రజలు నాకు ఇచ్చిన హక్కు ఎవరి బిక్ష కాదు.

(పాలక పక్షం నుండి అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, నేను మాట్లాడుతుంటే వారు నాకు ఎందుకు అంతరాయం కల్పిస్తున్నారు. మాట్లాడుతున్నప్పుడు వారికి వినే ధైర్యం ఉండాలి. వారేదో వంద మంది ఉన్నారని విర్ర వీగోద్దు. గత చరిత్ర తెలియదా, కౌరవులు వందమంది ఉండేవారు పాండవులు ఐదుగురు ఉండేవారు అప్పుడు ఏమైంది?

(పాలక పక్షం నుండి అంతరాయం)

అధ్యక్షా, తెలంగాణలో ప్రజాస్వామ్యం ఉందా? ప్రతిపక్షం ఉందా అధ్యక్షా? నిజంగా ప్రజాస్వామ్యం ఉంటే ప్రతిపక్ష పార్టీని ఎందుకు చీల్చేశారు? గవర్నర్ గారి ప్రసంగంలో మొట్టమొదటి పేజీలోనే ***[4] చేసిన వ్యక్తులు ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉందంటే ఎలా అధ్యక్షా? రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? అధ్యక్షా, ఉంటే మా అందరికీ మాట్లాడే అవకాశం ఎందుకు ఇవ్వరు? వారు మంచి పనులు చేసి, వారిమీద వారికి నమ్మకం ఉంటే, ప్రజలమీద నమ్మకం ఉన్నప్పుడు ప్రతిపక్షంగా మాకు మాట్లాడే హక్కు ఉన్నప్పుడు మేము మాట్లాడినప్పుడు వారు ఎందుకు వినడం లేదు? ***[5] మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ ఉన్న ప్రాంతాల్లో వారి పార్టీ వారే చైర్మన్లు, మా పార్టీ మెజారిటీ సాధించిన ప్రాంతాల్లో

4*** Expunged from the records as per the orders of Hon'ble Speaker.
5*** Expunged from the records as per the orders of Hon'ble Speaker.

వారి పార్టీ వారే ఛైర్మన్లు. ఇక వేరే పార్టీ వారు ఉండవద్దా? డబ్బు రాజకీయం చేసుకుంటూ తెలంగాణ మొత్తం భ్రష్టు పట్టిస్తూ వారు ఏం మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- మీకు ఇచ్చిన సమయాన్ని మీరు వృథా చేసుకుంటున్నారు. I will cut the mike after 10 minutes. Please utilize the time allotted to you.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మన ప్రాంతానికి అన్యాయం జరిగిందనే మనం ఉద్యమం చేయడం జరిగింది. తెలంగాణ ఆవిర్భవించి ఇప్పటికి ఆరు సంవత్సరాలు గడిచింది. ప్రభుత్వ ఆసుపత్రులకు ఒక కేసీఆర్ కిట్‌కి తప్పితే, మిగతా ఏ రోగాలు బాగు చేసుకోవడానికి ఒక్క నర మానవుడు వెళ్లడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు చేస్తున్నామని చెబుతున్నారు. కానీ, కార్పొరేట్ ఆసుపత్రుల యాజమానులు పేదవారి రక్తం త్రాగుతుంటే ప్రభుత్వ ఆసుపత్రులను నిర్వీర్యం అవుతున్నాయి. ఎవరైనా నావెంట మునుగోడు వస్తే అక్కడి ప్రభుత్వ ఆసుపత్రి పనితీరు చూపిస్తాను. మర్రిగూడలో ఆసుపత్రి ఉంది. చౌటుప్పల్‌లో సిహెచ్‌సి ఉంది. ఇవే కాకుండా తెలంగాణ మొత్తంగా ఉన్నటువంటి ఇతర వంద ఆసుపత్రులు తిరుగుదాం, ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితిని పరిశీలిద్దాం. కార్పొరేట్ ఆసుపత్రుల వారు ప్రజల్ని ఏవిధంగా దోచుకుంటున్నారో అందరికీ తెలుసు.

విద్య గురించి ప్రస్తావించినప్పుడు అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలల్లో ఏ ఒక్కపాఠశాలల్లో కూడా బాలికలకు టాయిలెట్స్ ఉన్నాయా, మౌలిక వసతులు ఉన్నాయా అని ప్రశ్నిస్తున్నాను. ఈరోజు పరిశీలిస్తే ఆటో డ్రైవర్ నుండి ప్రతి ఒక్కరు వారి పిల్లల్ని ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్నారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలు భజన పరులుగా మారవద్దని, ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతున్నాను. ఒక ప్రతిపక్ష సభ్యుడిగా నేను చెబుతున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు ఏ ఒక్క తల్లిదండ్రులు కూడా సిద్ధంగా లేరు. నల్లగొండలో గానీ, నకిరేకల్‌లో గానీ, మునుగోడు గానీ ఎక్కడా కూడా ప్రజలెవరూ వారి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపించడం లేదు. వారు బాగా చేస్తున్నామని ఎన్ని రోజులు గొప్పలు చెప్పుకుంటూ పోతారు? ఆరు సంవత్సరాల తరువాత కూడా అదే గొప్పలా, అవే అబద్దాలా, అలా ఎన్ని రోజులు చెప్పుకుంటారు. కాంగ్రెస్ పార్టీ చేసిన పనులను ఎప్పుడూ చెప్పరు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల సమయంలో సంక్షేమ పథకాలు చూసుకుంటే, ఉచిత విద్యుత్తు, ఆరోగ్య శ్రీ లాంటి పథకాలను తీసుకువచ్చాం. ఇవన్నీ మా ప్రభుత్వ హయాంలో వచ్చినవి కావా అధ్యక్షా?

రెండు పడక గదులు చూసుకున్నా, ఒక్క ఎర్రవెల్లిలో, చింతమడకలో, గజ్వేల్‌లో, సిద్దిపేటలో, సిరిసిల్లలో నిర్మిస్తే, తెలంగాణ మొత్తంగా నిర్మించినట్లేనా అధ్యక్షా? కొన్ని ప్రాంతాల్లో చూసుకుంటే ఆహానా పెళ్లంటా సినిమాల్లో కోట శ్రీనివాసరావు జోక్ లాగా ఉన్నాయి. ***[6]

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు అనుకున్న బంగారు తెలంగాణ సాధించేవరకు వారికి అన్ని విధాల సహకరిస్తాం. ప్రతిపక్ష సభ్యులుగా మా సహకారం ఎక్కడెక్కడ కావాలో అక్కడక్కడ మా సహకారం అందిస్తాం. కానీ, బాధాకరమైన విషయం ఏమిటంటే, తాను ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రా, కేవలం కొన్ని ప్రాంతాలకే ముఖ్యమంత్రా?

అధ్యక్షా, కాళేశ్వరం ప్రాజెక్టు మీద ఉన్న శ్రద్ధ, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరందించే దేవరకొండ, మునుగోడు నియోజకవర్గం మీద ఎందుకు ఉండడం లేదని అడుగుతున్నాను. ఆ ప్రాంతమంతా కూడా ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ప్రాంతం. ఏదుల రిజర్వాయర్ నుండి డిండికి నీరందిస్తామని చెప్పి ఐదు సంవత్సరాల క్రితం ప్రాజెక్ట్‌ను ప్రారంభించినప్పటికీ అందులో ఎంత శాతం పనులు పూర్తి చేశారని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు(పాలకుర్తి):- అధ్యక్షా, సభ్యులు రాజగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతుంటే చాలా విచిత్రం అనిపిస్తుంది. ఆయన ప్రజల్లో తిరుగుతున్నారా? రోడ్లవెంబడి తిరుగుతున్నారా? ఎక్కడ తిరుగుతున్నారో నాకైతే

6*** Expunged from the records as per the orders of Hon'ble Speaker.

అర్థం కావడం లేదు. ఏదైనా మాట్లాడేటప్పుడు ఒక అర్థం, పర్థం ఉండాలని నేను ఒక మిత్రునిగా వారికి సలహా ఇస్తున్నాను. వారిని రమ్మనమండి ఏ జిల్లాకంటే ఆ జిల్లాకి తీసుకువెళ్తాను. అతన్ని ఉరికిచ్చి, ఉరికిచ్చి కొడతారు. వారు ఏం మాట్లాడుతున్నారు సార్? ఒక్కసారి నల్లగొండ, సూర్యాపేట, కోదాడ ఏ ప్రాంతానికైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను. అతను ఏమి మాట్లాడుతారు సార్? అతను మాట్లాడుతుంటే, మాకు బాధ అనిపిస్తుంది. ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు రాకపోతే వరంగల్ జిల్లా అంతా ఎడారయ్యేది. నీళ్ల గురించి మాట్లాడే హక్కు ఆయనకు ఎక్కడిదండి? ఈరోజు రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారు. ఆయన మాట్లాడుతుంటే నేను కుమిలిపోతున్నాను. నేను గతంలో ఎన్నో ప్రభుత్వాలు చూశాను.

12.20 మ. **శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:–** అధ్యక్షా, అది ఆయన తప్పుకాదు, ముఖ్యమంత్రిగారి తప్పు. తెలంగాణ ద్రోహులను తెచ్చి, నెత్తిమీద పెట్టుకుంటే ఇట్లే మాట్లాడతారు. తెలుగుదేశం పార్టీలో ఉండి,

(అంతరాయం)

అధ్యక్షా, కాంగ్రెస్‌పార్టీలో ఉండి కూడా, మేము వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులమై ఉండి కూడా, కేసీఆర్‌గారంటే ఉండే అభిమానంతోటి, ఎప్పుడూ కూడా మేము ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడలేదు. ఈ విషయం నిండు సభలో నేను చెబుతున్నాను. పార్టీ వేరు అయినా, ఆయనంటే మాకు అభిమానం. ఒక కుటుంబ సభ్యునిలాగా, వారు నాకు పెద్దన్నతో సమానం. రాజకీయాల్లోనే కాదు, నిజ జీవితంలో కూడా నేను ఆయన్ను అభిమానిస్తాను. కాని ఈ యర్రబెల్లి దయాకర్‌రావు లాంటి వాళ్లు ఎక్కడనుండి పుట్టుకొచ్చారు అధ్యక్షా? తెలంగాణ ఉద్యమంలో వీరు ఎక్కడ ఉన్నారు? ఏం మాట్లాడుతున్నారు? ఆ భాష ఏమిటి?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– రాజగోపాల్‌రెడ్డిగారు, ప్లీజ్ కంక్లూడ్. సబ్జెక్టుకి రండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఆయన అనవసరంగా జోక్యం చేసుకుని, మితిమీరి మాట్లాడుతున్నారు. నేను ముఖ్యమంత్రిగారిని తమరి ద్వారా కోరుకునేది ఏమిటంటే నేను కాళేశ్వరం ప్రాజెక్టు వద్దనడం లేదు. ప్రభుత్వానికి మేము సహకరిస్తామని చెబుతున్నాను. కాకపోతే ఒక శాసనసభ్యునిగా, స్వయానా ముఖ్యమంత్రిగారే వచ్చి, శివన్నగూడెం రిజర్వాయర్‌కి ఫౌండేషన్ స్టోన్ వేసి, కృష్ణరాంపల్లి మరియు మునుగోడు ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని వారే స్వయానా చెప్పారు కాబట్టి, నేను అడుగుతున్నాను. మల్లన్నసాగర్‌కి ఆర్ అండ్ ఆర్ అయింది, భూసేకరణ చెల్లింపులు కూడా జరిగిపోయాయి. ఒక సంవత్సరం దాటిపోయింది. కాళేశ్వరం విషయంలో చూపించిన శ్రద్ధ మా పాలమూరు ప్రాజెక్టు మీద, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ మీద, మా ప్రాంత రైతులమీద కూడా చూపించమని అడుగుతున్నాము అధ్యక్షా. అందులో వీరికేమి సంబంధం అధ్యక్షా, ఇందాకట్నుంచి మాట్లాడుతున్నాడు? ఆయనకేం అవసరం?

(అంతరాయం)

నేను మాట్లాడాలంటే చాలా ఉంది. (శ్రీ ఎర్రబెల్లి దయాకరరావుని ఉద్దేశిస్తూ) అదృష్టం ఉండి ఒకసారి గెలిచావు, మళ్లా, మళ్లా గెలుస్తావా?

పరిపాలనా సంస్కరణలు అని ముప్పై మూడు జిల్లాలు చేశారు. తమరి ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రజలు ఎవరూ 33 జిల్లాలు కావాలని కోరుకోలేదు. తెలంగాణలో ఒక 20 జిల్లాలు ఉంటే సరిపోతుందనుకున్నారు. ఒక నియోజకవర్గానికి ఒక జిల్లా, ఆరు నియోజక వర్గాలున్న నల్గొండ జిల్లా, ఏడు నియోజక వర్గాలున్న రంగారెడ్డి జిల్లా, ఒకటిన్నర నియోజక వర్గం ఉన్న నాగర్‌కర్నూల్ జిల్లా. ఏ ప్రాతిపదికన 33 జిల్లాలు చేశారు? పరిపాలనా సౌలభ్యం, సంస్కరణలు అంటున్నారు. దానికి విదివిధానాలు ఉన్నాయా? ప్రాతిపదిక ఏమిటి? ఒక చిన్న జిల్లా, ఒక పెద్ద జిల్లా, లేదా ఒక రేడియస్ ప్రకారం జిల్లాలను విభజించారా? డీలిమిటేషన్ చేద్దామంటే ఎవరితో

మాట్లాడాలో తెలవదు. మంత్రులు చెట్టుకొకరు, పుట్టకొకరు ఉన్నారు. సెక్రటేరియట్ లేదు. నియోజకవర్గ సమస్య గురించి మంత్రులను కలవాలంటే ఏ మంత్రి ఎక్కడున్నాడో తెలియదు. ఒకరు బొగ్గులకుంటలో, మరొకరు తార్నాకాలో, ఒకరు సికింద్రాబాద్‌లో ఉంటారు. ఏ ఆఫీసర్ ఎక్కడున్నాడో తెలవదు. పరిపాలన బాగా నడుస్తున్నదని ప్రభుత్వంలో ఉన్న పెద్దలు అనుకుంటే సరిపోతుందా? ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శాసనసభ్యుల సూచనలు తీసుకోరా? మేము కూడా ప్రజా ప్రతినిధులమే. ప్రజలచేత ఎన్నుకోబడిన వాళ్లం కామా? మాకు మా ప్రాంత సమస్యలుండవా? చరిత్రలో ఎక్కడా లేదు. 13 నెలలనుంచి ఇవే ఇబ్బందులు. కష్టాలు వస్తే, వెంకటేశ్వరస్వామి దగ్గరకు పోతే దర్శనం దొరుకుతుందేమోకాని, ముఖ్యమంత్రిగారి దర్శనం దొరకడం లేదు. ఇదెక్కడి అన్యాయం అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ కంక్లూడ్. ఇప్పటికే 20 నిమిషాలు అయింది.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి:– అధ్యక్షా, మా బాధ, మా ఆవేదన చెప్పుకునే స్థలం ఇది. ప్రజలు మాకు ఆ హక్కు కల్పించారు. ఇది రాజ్యాంగం ద్వారా మాకు వచ్చింది. ఇక్కడికొచ్చి, ఇలా మాట్లాడుతున్నామంటే, ఎవరి భిక్షనో కాదు. మమ్మల్ని ప్రజలు గెలిపించారు. గెలిచిన వాళ్లం, ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తాము. అవసరమైతే ప్రభుత్వంతో పోరాటం చేస్తాము. నేను ఇంతకుముందు ఒకమాట చెప్పాను. ముఖ్యమంత్రిగారు కేసీఆర్‌గారిని నాకంటే అభిమానించేవాళ్లు వేరొకరు ఉండరు. దయాకర్‌రావులాంటి వాళ్లు నిన్నగాక మొన్న వచ్చారు. ముప్పై ఏళ్లనుంచి మాకు తెలిసిన వ్యక్తి కేసీఆర్‌గారు.

మిస్టర్ స్పీకర్:– రాజగోపాల్‌రెడ్డిగారూ, కూర్చోండి. 20 నిమిషాలు పూర్తయింది. No, I am sorry. I am giving just one minute to conclude.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఆరుగురు ఎమ్మెల్యేలు ఉన్న అక్బరుద్దీన్‌గారు గంటసేపు మాట్లాడారు. నాది ఫస్ట్ నేమ్ ఉంది. ఛేంజ్ చేశారు. నాది మొదటి పేరు ఉండేది.

నిజం చెప్పాలంటే గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రిగారి ముందు మాట్లాడాలంటే నా అదృష్టం. వారికి తెలవని విషయం లేదని నేను అనుకుంటున్నాను. పూర్తి అవగాహన,ఆలోచన, కమిట్‌మెంటు ఉన్న మనిషి, కాని వారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని మర్చిపోయి, గవర్నర్‌గారి ప్రసంగంలో అటువంటి విషయాలే లేవు. నిరుద్యోగ భృతి మూడువేల రూపాయలు ఇస్తామన్నారు. ఆ ముచ్చటే లేదు. ఎక్కడబోయింది? నిరుద్యోగులు ఎక్కడబోయారు? ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఇంటికో ఉద్యోగం వస్తుందన్నారు. నిరుద్యోగులకు ఆశలు కల్పించారు. ఉద్యమంలో వారిని వాడుకుని, రెచ్చగొట్టి, ప్రాణాలు తీసి, చివరికి వారికి ఉద్యోగాలు ఇవ్వలేదు. నిరుద్యోగ భృతి ఎక్కడికి పోయింది? నిన్నగాక మొన్న ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ఎక్కడికి పోయింది? పరిశ్రమలు స్థాపిస్తే ఎన్నో ఉద్యోగాలు వస్తాయనుకున్నాము. మొన్న కేటీఆర్‌గారు మునుగోడుకి వస్తే, ఆయన మంత్రిగా ఉండడం మా అదృష్టం అని చెప్పాను. అప్పుడే ఒక మాట చెప్పాను. ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పి, ఈ ప్రాంతాన్ని కాలుష్యం చేసి, భూమి, నీళ్లు, గాలిని పాడుచేసి, డబ్బులు సంపాదించుకునేది వాళ్లు, నష్టపోయేది మా ప్రజలు. కనీసం పదిశాతం ఉద్యోగాలు మా స్థానిక ప్రజలకు కల్పించలేని పరిస్థితి. ఉదాహరణకు మా చౌటుప్పల్ ప్రాంతంలో ఫార్మాసిటీలో పరిశ్రమలు ఉన్నాయి. ఏ పరిశ్రమలో చూసినా రెండువేలమంది, వెయ్యిమందికి ఉద్యోగాలు ఇస్తున్నారు కాని, స్థానికులు కనీసం యాభై, వందమంది కూడా ఉండడం లేదు. ఎం.పి.గా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ఉండి నేను లెటర్ రాసినా, నేను మాట్లాడినా కూడా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వాళ్లకు అంతా టాప్‌లెవల్ కనెక్షన్స్. ఇక మన కిందవాళ్లను ఎందుకు పట్టించుకుంటారు? ఎక్కడ బోరు వేసినా కలర్‌వాటర్ వస్తుంది మా ప్రాంతంలో. పల్లెటూళ్లలో సాయంత్రం కాగానే దుర్వాసన. ఆ పరిస్థితుల్లో ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్యం ఖరాబు చేసుకుంటున్నారు.

వేల కోట్లు సంపాదించుకునేది వాళ్లు, ఉద్యోగాలు పొందేది వాళ్లు, మరి తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు అన్నారు కదా, ఈ ప్రభుత్వం ఆరు సంవత్సరాలు గడిచినా, స్థానిక పరిశ్రమల్లో, స్థానిక ప్రజలకు ఉద్యోగం కల్పించే విషయంలో ఏ చట్టం తీసుకువచ్చింది, ఎంతమందికి ఉద్యోగాలు కల్పించింది? ఒక్కసారి చెప్పమనండి అధ్యక్షా. తెలంగాణ వచ్చింది కొందరు వ్యక్తుల కోసం కాదు, అందరి కోసం వచ్చిందని అప్పుడే ప్రజలు నమ్ముతారు. ఎంతసేపు మనం బాగుండి, మన చుట్టూ ఉన్న వందమంది బాగుంటే, తెలంగాణ అంతా బాగుంది అనుకుంటే మాత్రం అది భ్రమ తప్పితే, ఇంకొకటి కాదు.

డబ్బులు, అధికారం ఉండి గెలవగానే కాదు. ప్రజలు తలచుకుంటే తిమ్మిని బొమ్మిని, బొమ్మిని తిమ్మిని చేస్తారు. తొందరపడకండి. టైం వస్తుంది. మా గ్రామంలో ఇంటింటికి నల్లా ఇవ్వకపోతే ఓట్లు అడగమని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎన్నోసార్లు అలా చెప్పారు. మిషన్ భగీరథ ద్వారా వేల కోట్లు పొందిన కాంట్రాక్టర్లు చేసిన పని ఏమిటంటే– నిన్నకూడా నేను మిషన్ భగీరథ అధికారులతో మూడు గంటలపాటు సమీక్షా సమావేశం జరిపాను. కొత్త ఇంట్రాపైప్ లైన్లకు బడ్జెటు లేదు. ట్యాంకులు పాతవే. ఊళ్లలోకి పోతే ప్రజలు పాత పైప్ లైన్లకు మీటర్లు ఫిట్ చేయనివ్వడం లేదు. కొత్తపైప్‌లైన్లు ఏర్పాటు చేద్దామంటే డబ్బులు లేవు. ఇంటింటికి నల్లా అంటున్నారు కాని, 30 శాతం కూడా ఇవ్వలేకపోయారు. అన్ని ఊళ్లలో అదే పరిస్థితి సార్. స్టోరేజి కొరకు ట్యాంకులు కూడా లేవు. మా దగ్గర సోర్స్ ఆఫ్ వాటర్, నల్గొండ నుంచి రావలసి ఉంది. బడ్జెటు మొదలుకొని చాలా రకాలైన సమస్యలు ఉన్నాయి. ఇంటింటికి నల్లా అనే నినాదం చాలా తప్పు. అది చెప్పుకోవడానికి, పేపర్‌మీద బాగుంది కాని, ఎక్కడా లేదు. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కూడా అధికారులతో ఇదే మాట అంటున్నారు. నా నియోజక వర్గంలో గ్రామాలు తిరుగుదాం రండి. ఎక్కడ ఉంది ఇంటింటికి నల్లా?

12.30 మ. అధ్యక్షా, 50వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకుని వచ్చి కాంట్రాక్టర్ల జేబులు నింపుతున్నారు కానీ, ఇంటింటికీ నల్లా సంపూర్ణంగా రాలేదు. ఇది నూటికి నూరు శాతం వాస్తవం. నాతో ఏ మంత్రిగారు ఏ గ్రామానికి వస్తే ఆ గ్రామానికి తీసుకుని వెళ్లి అక్కడ ఎన్ని గడపలు ఉన్నాయో, ఎన్ని గడపలకి నల్లా నీళ్లు వస్తున్నాయో స్వయంగా చూపిస్తాను. నేను ఈ మాటకి కట్టుబడి ఉన్నాను.

మిస్టర్ స్పీకర్:– మీరు అడిగిన ఐదు నిమిషాల సమయం అయిపోయింది.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి :– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. నేను గవర్నరు గారు ప్రవేశ పెట్టిన అంశాలపైన మాట్లాడుతున్నాను. నిజంగా చెప్పాలంటే, 24 గంటల విద్యుత్తును రైతులు కోరుకోవడంలేదు. పగటి సమయంలో 6 గంటలు, రాత్రి సమయంలో 6గంటలు మొత్తం కలిపి 12 గంటల నాణ్యమైన విద్యుత్తు చాలు అని రైతులు అనుకుంటున్నారు. ఈ విధంగా 24గంటల విద్యుత్తు సరఫరా వలన బోరుల్లో నీళ్లు పడిన పెద్ద రైతు 24 గంటల సమయం విద్యుత్తును వినియోగించుకోవడం వలన చుట్టుపక్కల 2 నుండి 5 ఎకరాల భూమి ఉన్న చిన్న సన్నకారు రైతుల బోర్లు ఎండిపోయి, భూగర్భ జలాలు ఎండిపోతున్నాయి. కాబట్టి, మాకు 12 గంటల ఉచిత విద్యుత్తు చాలు అని అంటున్నారు తప్ప, 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరా కావాలని తెలంగాణ రాష్ట్రంలోని ఏ రైతు అనుకోవడంలేదు. రైతుల మనసుల్లో ఏముంది అనే విషయంలో మీరు ఇంటలిజెన్స్ రిపోర్టు తెప్పించుకోండి. 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా వలన రైతులకు లాభం జరుగుతుందని రిపోర్టు వస్తే 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా చేయండి. పరిశ్రమలకు మరియు నివాస గృహాలకు 24 గంటల నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేయండి. కానీ, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేయడం వలన రైతులకు మేలు కలుగుతుందా లేక చిన్న సన్నకారు రైతులకు ఇబ్బంది కలుగుతుందా అనే విషయాన్ని గమనించి, పునరాలోచించి నిర్ణయం తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో గ్లోబల్ ఎకానమి స్లోడౌన్ కావచ్చు. లక్షల కోట్ల రూపాయలు అప్పు తీసుకుని వచ్చి యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. సిక్ యూనిట్‌లు గాని, ఎన్.సి.ఎల్.టి గోదాములో గాని, చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో మరియు జె.ఎస్.పి.ల్. ఈ విధంగా 10 పవర్ ప్లాంట్లు రెడీ ఫర్ సేల్ అని చెప్పి పవర్ పర్చేజ్ అగ్రిమెంటులో తక్కువ ధరకు విద్యుత్తును సరఫరా చేయడానికిసిద్ధంగా ఉన్నారు. కొన్ని లక్షల కోట్ల రూపాయలు అప్పులు తీసుకుని వచ్చి పవర్ ప్లాంట్లు పెట్టే కన్నా రెడీ టు ప్రొడక్షన్ పవర్ ప్లాంట్ల వద్ద విద్యుత్తును కొనుగోలు చేయాలన్నది నా సూచన. మిషన్ భగీరథ వంటి ఇరిగేషన్ ప్రాజెక్టులకు, విద్యుత్తుకు సంబంధించి ప్రభుత్వం అప్పులు తీసుకునివస్తోంది. ఇన్ని రకాలుగా ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకువెళ్లడం సబబు కాదు.

నేను మునుగోడు ఎమ్మెల్యేగా ఎన్నికై 14 నెలల కాలం గడిచిపోయింది. ***[7]

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది.)

అధ్యక్షా, నేను మాట్లాడిన ప్రతి మాటా ఆవేదనతో మనసులో నుండి వస్తుంది తప్ప ముఖ్యమంత్రిగారిని నిందించాలని గాని, ప్రభుత్వం మీద అపనింద వేయాలనే ఉద్దేశంతో మాత్రం కాదని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఆనాటి తెలంగాణ ఉద్యమకారులు. నిజమైన ఉద్యమకారులు నేడు అడుగడుగునా అవమానపడుతుంటే బాధ అనిపిస్తుంది. ఆనాటి తెలంగాణ ద్రోహులు ఈనాడు ముఖ్యమంత్రిగారి పక్కన ఉండి పదవుల్లో ఉండడం చాలా బాధాకరమైన విషయం. ఈ సభ ద్వారా అన్ని విషయాలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చే అవకాశం నాకు కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- Now, the House is adjourned for lunch break.

(The House then adjourned for lunch break at 12.35 p.m.)

2.10 మ. **(The House re-assembled at 2.10 P.M.)**
(Hon'ble Speaker in the Chair)

MR. SPEAKER:- Now, I request the Hon'ble Chief Minister to give the reply on Motion of Thanks on Address by the Governor.

శ్రీ కె.చంద్రశేఖర రావు:– అధ్యక్షా,.....

శ్రీ భట్టి విక్రమార్క (మధిర):– గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడే ముందు కొన్ని అంశాలు మీ ద్వారా సభ దృష్టికి తీసుకునిరాదలచుకున్నాను.

(Objections from Treasury Benches)

MR. SPEAKER:- Bhatti Garu, discussion on the subject is over.

(Interruption from the legislators of Congress Party demanding them to speak)

SRI K. CHANDRASEKHAR RAO:- Speaker Sir, I am not yielding. He can seek clarifications.

(Interruption from Congress Party Members by standing at their respective seats)

శ్రీ కె.చంద్రశేఖర రావు:– అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:– క్లారిఫికేషన్ సమయంలో అడగండి.

SRI K. CHANDRASEKHAR RAO:- I am not yielding Sir. సభ నడపడానికి ఒక పద్ధతి ఉంటుంది. ఆ పద్ధతి ప్రకారం జరుగుతుంది. I am not yielding. They can ask for clarifications.

(INTERRUPTION FROM SRI K. RAJAGOPAL REDDY)

I am not yielding. చాలా విషయాలు జరుగుతుంటాయి, మీరు తర్వాత క్లారిఫికేషన్ సమయంలో మాట్లాడండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతరాయం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్: రాజగోపాల్‌రెడ్డిగారూ, మీరు క్లారిఫికేషన్ సమయంలో అడగండి. I am not allowing. Please cooperate with the Chair.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతరాయం చేయసాగారు)

7*** Expunged from the records as per the orders of Hon'ble Speaker.

SRI K. CHANDRASEKHAR RAO:- Speaker Sir, if they don't want to cooperate then we will have to take action Sir. If this be the case, they cannot bulldoze the House like this. There is a procedure to run the House. This kind of shoutings cannot be allowed, sir.

(Interruptions from Congress Party Members)

MR. SPEAKER:- Please resume your seats.

SRI K. CHANDRASEKHAR RAO:- There is something called 'decorum' in the House. We don't want to allow this kind of shoutings.

(INTERRUPTIONS CONTINUED)

Speaker Sir, if they are not going to stop shoutings, we will have to send them out of the House Sir. I am constrained to say like this.

(INTERRUPTION CONTINUED)

MR. SPEAKER:- Rajagopal Reddy garu, I am not allowing. Please take your seat.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి :- (మైక్ లేకుండా)

***[8]

శ్రీ కె.చంద్రశేఖర రావు:- అధ్యక్షా, ఇప్పుడు ఎవరు అరాచకం చేస్తున్నారో స్పష్టంగా కనపడుతున్నది. అసెంబ్లీకి ఒక పద్ధతి ఉంటుంది. Speaker Sir, if they are not going to stop shouting, ఈ విధంగా చాలా విషయాలు ఉంటాయి. ఇష్టం వచ్చినట్లు మధ్యలో లేచి ఇష్యూ ఉందని గొంతు పెంచుతామంటే - all this should not go into the records. ఎవరుబడితే వాళ్లు ఇష్టం వచ్చినట్లు అరచి మేము చొక్కాలు చించుకుంటామంటే కుదరదు.

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ అంతరాయం చేయసాగారు)

MR. SPEAKER:- I am not allowing.

(At this juncture, heated arguments took place between TRS and Congress party Members)

MR. SPEAKER:- Rajagopal Reddy garu, please take your seat.

శ్రీ కె.చంద్రశేఖర రావు:- అధ్యక్షా, తమరు వారికి మాట్లాడటానికి అనుమతి ఇచ్చారు. వాళ్లు యాంపుల్‌గా మాట్లాడారు. గొంతు చించుకోవుంటే ఎవరైన చించుకుంటారు, అక్కడ వాళ్లు నలుగురు లేరు. మేము ఇక్కడ వంద మంది ఉన్నాము. అది పెద్ద సమస్య కాదు. అరుపులు పెడబొబ్బలు పెట్టడమే కార్యక్రమమంటే మేము చాలా పెట్టగలుగుతాము. ఇదే పద్ధతి అనుకుంటే మేము కాళ్లు ముడుచుకోవాలా, చేతులు ముడుచుకోవాలా? ఆ విధంగా అనుకుంటే వీళ్లంతా కాళ్లు ముడుచుకుని కూర్చుంటారా? ఈ పద్ధతిలో హౌస్ జరగదు. నా ప్రసంగం వినే ఓపిక వారికి లేదు. అసలు సంగతి ఏమిటంటే వాళ్లు వెళ్లిపోవాలని ఏదో ఒక తొంపు పెట్టాలి. మీకు ఓపిక ఎక్కడిది? మీకు వినే ఓపిక ఉంటే సంస్కారవంతంగా కూర్చోండి. క్లారిఫికేషన్ సమయంలో అడగవచ్చు కదా! I rose already. I am on my legs.

(INTERRUPTIONS FROM SRI K. RAJAGOPAL REDDY)

Who is asking you to hear, get out I say.

(At this juncture heated arguments took place between TRS and Congress Party members)

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి. క్లారిఫికేషన్ సమయంలో అడగండి. Rajagopal Reddy garu, this is not the way, please take your seat. Please cooperate.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు అంతరాయం చేయసాగారు)

శ్రీ కె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, అరవడం ఎందుకని అనుకుంటే ఆ సభ్యున్ని 5 నిమిషాల్లో సస్పెండ్ చేయగలుగుతాము. దానికి ఒక ప్రోసీజర్ ఉంది. Speaker Sir, please initiate the proceedings and send the Member outside the House.

(INTERRUPTIONS CONTINUED)

SRI VEMULA PRASHANTH REDDY:- Speaker Sir, I beg to move:

"That under Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, the following Members be suspended from the service of the House for today:

8*** Expunged from the records as per the orders of Hon'ble Speaker.

Smt. Dansari Anasuya
Sri Mallu Bhatti Vikramarka
Sri Turupu Jayaprakash Reddy
Sri Komatireddy Rajagopal Reddy
Sri Duddilla Sridhar Babu
Sri Podem Veeraiah

MR. SPEAKER: Motion moved. The question is:

"That under Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly the following Members be suspended from the service of the House for today:

Smt. Dansari Anasuya
Sri Mallu Bhatti Vikramarka
Sri Turupu Jayaprakash Reddy
Sri Komatireddy Rajagopal Reddy
Sri Duddilla Sridhar Babu
Sri Podem Veeraiah

(PAUSE)

The motion was carried and the Members named were suspended from the service of the House for a day.

MR. SPEAKER:- I request the Members suspended to leave the House.

(Suspended Members Sri K. Rajagopal Reddy, Sri D. Sridhar Babu and Sri P. Veeraiah rushed to the Well of the House)

2.20 మ. (ఈ దశలో గౌరవ సభాపతి ఆదేశాల మేరకు సస్పెండ్ అయిన సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిగారిని మార్షల్స్ సభ నుంచి బయటకు తీసుకువెళ్లారు)

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, గౌరవనీయులైనటువంటి గవర్నర్ గారు మన రాష్ట్ర శాసన వ్యవస్థలోని ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని పురస్కరించుకుని, గవర్నర్ గారు చెప్పే తీర్మానం మీద సభ చర్చ చేయడం జరిగింది. ఇందులో గౌరవ సభ్యులు శ్రీ ఆరూరి రమేష్‌గారు, శ్రీ కె.పి. వివేకానంద గారు, అక్బరుద్దీన్ గారు, శ్రీమతి డి.అనసూయ గారు, శ్రీ రాజాసింగ్ గారు, శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గార్లు పాల్గొన్నారు. కొందరు సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పారు. మరి కొందరు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చారు. కొందరు వినే ఓపిక కూడా లేకుండా బయటికి దారిపట్టారు. ప్రజాస్వామ్య రాజకీయాలలో గెలుపు, ఓటములు పార్టీలకు అత్యంత సహజంగా వస్తుంటాయి. It is a common feature in Democracy. అనేక సందర్భాలలో అనేక పార్టీలు గెలవడం, ఓడిపోవడమనేది చాలా సహజంగా జరిగే ప్రక్రియ. ఎవరూ కూడా శాశ్వతంగా ఇక్కడ ఉండరు. అలా ఉండాలని అనుకున్న వారందరూ దెబ్బ తిన్నారు తప్ప, విజయం సాధించలేదు. అది వాస్తవం కూడా కాదు. ఈ దేశంలో చూశాం, ఈ రాష్ట్రంలో కూడా చూశాం.

ఒకప్పుడు గొప్ప పేరు, ప్రఖ్యాతి, ప్రజాధారణ పొందినటువంటి ఇందిరాగాంధీ వంటి నాయకురాలు కూడా రాజ్ నారాయణ్ అనే ఒక మామూలు వ్యక్తి చేతిలో ఓటమి చెందారు. ఎన్.టి. రామారావు గారు చాలా పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యంలో ఒక పార్టీని స్థాపించి, అద్భుతమైన విజయాన్ని సాధించి చాలాసార్లు రాష్ట్రాన్ని పరిపాలించిన వ్యక్తి కూడా కల్వకుర్తిలో ఓటమి పాలయ్యారు. ఇవన్నీ జరుగుతూ ఉంటాయి. జరిగినప్పుడు సహనం అవసరం. కాంగ్రెస్ పార్టీ వారు పాపం నిరాశనిస్పృలతో ఉన్నారు. మేము కూడా కొద్దిగా అర్థం చేసుకోగలుగుతాం. వారి పరిస్థితి నానాటికి జారిపోతోంది. ఏమి చేయాలో కూడా పాలుపోని పరిస్థితి. నిజంగా వారు చాలా దుస్థితిలో ఉన్నారు. ఉంటే ఉండొచ్చు కాని ఈ విధంగా ప్రవర్తించడం పద్ధతి కాదు. ఇక్కడే కాదు అధ్యక్షా, దేశ వ్యాప్తంగా వారి పరిస్థితి ఇలాగే ఉంది. దశాబ్దాల తరబడి ఢిల్లీ రాష్ట్రాన్ని పరిపాలించారు. మొన్న ఢిల్లీలో జరిగిన ఎన్నికలలో 4 శాతం ఓట్లకు దిగజారిపోయారు. ఒక సింగిల్ సీటు రాలేదు. ఇప్పటికీ కూడా పాపం వాళ్లు రియలైజ్ కావడం లేదు. అది బాధాకరం.

రాజకీయ పార్టీగా ప్రజా జీవితంలో ఉండడం అనేది ఒక మంచి అవకాశం. సమయం కలిసి రానప్పుడు, ప్రజల నుండి విముఖత ఉన్నప్పుడు అధికారం రాకపోవచ్చు. అవకాశం వస్తే పనిచేస్తాం. ఎందుకంటే ఇది నియంతృత్వ పోకడ కాదు, ఇదొక

రకమైన పద్ధతి కాదు. ప్రజల చేతుల్లో దయ. ప్రజలు ఎవరు సేవకులుగా ఉండాలని నియమించుకుంటారు. ఆ అవకాశం రానంత మాత్రాన ఇలా అనవసరమైన పద్ధతిలో బాధ్యతారహితంగా మాట్లాడకూడదు. పూర్తి అసత్యమైన ఆరోపణలు చేయడం, ఇంతమంది సభ్యులు ఉన్న సభలో మాకు గొంతు ఉంది కదా అని ఒక ఇద్దరు వ్యక్తులు ఇష్టారాజ్యంగా చేయగలుగుతామని అంటే అది సాధ్యమయ్యే పని కాదు. దానిని నియంత్రించాల్సి వస్తుంది. తమరి అనుమతితో చర్యలు తీసుకున్నారు. ఈ పద్ధతి ఇలాగే కొనసాగాలని తమరిని కోరుతున్నాను.

ఆనాడు సమైక్య పాలనలో వారి చంకలో చేరి పూర్తిగా తెలంగాణ సమాజం దిక్కు, దిశ లేనటువంటి పరిస్థితి. ఇంకెక్కడి తెలంగాణ అయిపోయింది, ఇంకెక్కడ వస్తుంది, ఎవరు తీసుకువస్తారు, సాధ్యమయ్యే పనేనా అని అన్నారు. ఉద్యమం ప్రారంభానికి ముందు నేనుగా దాదాపు 20,30,40 సార్లు వివిధ స్థాయిల్లో నా సహచర శాసన సభ్యులతో మాట్లాడితే, తెలంగాణ ఇంకేమి వస్తుందన్నా, అయ్యే పనా, పోయే పనా అని ఒక నిర్వేదంతో మాట్లాడిన సందర్భాలున్నాయి. ప్రజలలో కూడా అదే భావన. ఇంకెక్కడిది రాదు, మన కథ ఇంతే అనేటటువంటి సందర్భం ఉన్నది.

గతంలో వర్షాకాలం వచ్చినప్పుడు ఎరువులు కావాలంటే కూడా డెల్టా ప్రాంతానికి ముందు ఇస్తారని, మీకివ్వరని చెప్పిన సందర్భాలను విన్నాం. తమరు కూర్చున్న స్థానంలో ఆనాడు ఒక స్పీకర్ గారు ఇక్కడ సభలో తెలంగాణ అని ఉచ్చరించకూడదు, మాట్లాడకూడదని జారీ చేసిన దుర్మార్గమైన విధానాలు ఇదే సభలో కళ్లారా చూశాం అధ్యక్షా. తెలంగాణ అనే పదం అనొద్దు అంటే, తెలంగాణ వాళ్లు ఏమి చేయలేరు. We can ride Telangana అనే పరిస్థితి. అటువంటి స్థితిలో ఈ తెలంగాణ సమాజానికి సంభవించిన ఘోర విపత్తు భయంకరమైన విద్యుత్తు ఛార్జీల పెంపు. ఆ సందర్భంలో నేను స్పందించి, ఆనాటి ముఖ్యమంత్రి గారికి లేఖ రాయడం, తదనంతర పరిణామ క్రమంలో నేనే ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

2.30 మ. తెలంగాణ సమాజాన్ని మేలుకోల్పడానికి, తెలంగాణ విభజన అంశాన్ని ఢిల్లీకి చేర్చడానికి, ముప్పైఎనిమిది పార్టీల నుంచి లేఖలు సంపాదించడానికి ఇలా అనేకరకాలుగా తెలంగాణ సాధించుకోవడం కోసం చాలా కష్టపడ్డాం. ప్రస్తుతం మంత్రులుగా ఉన్న శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి గారు ఇలా అనేక మంది మిత్రులు జైళ్లలో గడిపారు. అనేక పోరాటాలు, అవమానాలు, అవహేళనలు, పరాభవాలు జరిగాయి. కక్షగట్టి మా పార్టీని చీల్చే ప్రయత్నాలు చేశారు. అనేక ప్రతికూలతల మధ్య తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. మేము ఏమాత్రం వెనుకంజ వేసినా తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేది కాదనే విషయం అందరికీ తెలుసు. గౌరవనీయులైన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గారు "Coalition Times" పుస్తకంలో ప్రచురించారు, వారి మాటల్లో కూడా చెప్పారు. నేను తెలంగాణ రాష్ట్ర విభజన బిల్లు మీద వారు సంతకం పెట్టే సమయంలో వారిని కలవడానికి వెళ్లినప్పుడు వారు ఒక మాట చెప్పారు– ఇజ్రాయిల్ ప్రొఫెసర్‌ను బ్రిటిష్ పరిపాలకులు ఎప్పుడు ఏం కావాలని అడిగినా వారు నాకు ఏమి వద్దు నా ఇజ్రాయిల్ నాక్కావాలి అని అడిగేవారు. చంద్రశేఖర రావు నీవు కూడా అదే పద్ధతిలో గత పద్నాలుగు సంవత్సరాల నుంచి డిల్లీలో అదే పనిలో ఉన్నావు. సాధారణంగా ఇటువంటి ఉద్యమాలు ఏ వ్యక్తులు ప్రారంభిస్తారో వారి కాలంలో నెరవేర్చబడవు. కానీ నీవు బ్రతికి ఉండగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. నీవు అదృష్టవంతుడవి అని ఆశీర్వదించారు. సరేనని వారికి పాదాభివందనం చేసి వచ్చాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ప్రారంభమైన తరువాత అనాడు డిల్లీ పాలనలో కాంగ్రెస్ పార్టీ ఉంది. యూపీఏ పరిపాలనలో ఉంది. రాష్ట్రం ఏర్పాటు చేసిన తరువాత, ఉమ్మడి రాష్ట్రానికి ఎన్నికలు వద్దు, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో ఎన్నికలు పెట్టండని చెప్పినా వారు వినలేదు. విచిత్రమైన అలోచన చేసి అనుకోకుండా రాష్ట్రపతి పరిపాలన తెచ్చారు. తెలంగాణ బిల్లు పూర్తిగా ఇంప్లిమెంట్ కాలేదు. కానీ అపాయింటేడ్ డే అనే ఒక టెక్నీకల్ యాస్పేక్ట్‌ను జూన్ 02, 2014వరకు పెట్టారు. అప్పటికీ ఎన్నికలు వచ్చి ఆ పార్టీ గల్లంతు అయిపోయింది.

కొత్త పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణ బిల్లు అమలు కాలేదనే సాకుతో ప్రస్తుతం అధికారంలో ఉన్న, ఆనాడు అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్రం నుంచి ఏడు మండలాలను లాగేసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిపింది. సీలేరు పవర్ ప్రాజెక్టును లాగేసుకుంది. వీటన్నింటిని తల్చుకుంటే చాలా బాధ కలుగుతుంది. తరువాత ఎన్నికల్లో ప్రజలు మా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. మా పార్టీ ఎమ్మెల్యేలు నన్ను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. ఆ ఏడు మండలాలు, సీలేరు పవర్ ప్రాజెక్టు కోసం నేను ముఖ్యమంత్రిగా బండ్ కాల్ ఇచ్చాను. దానికి కూడా ఒక ముఖ్యమంత్రి బండ్ కాల్ ఇస్తావా? అని చెప్పడం జరిగింది. ఇలా అనేక ప్రతికూలతల మధ్య, క్లిష్ట పరిస్థితులను అధిగమించి జూన్ 02,2014వ సంవత్సరంలో నేను ప్రమాణస్వీకారం చేసి మంత్రివర్గం ఏర్పాటు చేసుకుని ప్రయాణం ప్రారంభించాము. ఆ తరువాత కూడా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ని ప్రతిబంధకాలు సృష్టించి, ఎన్ని కేసులు పెట్టారో మీకు కూడా తెలుసు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన విద్యుచ్ఛక్తి ఇవ్వకుండా చాలా ఇబ్బందులకు గురిచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును విఫలం ప్రయోగం అని దేశం ముందు చూపెట్టాలనే దుష్ట చర్యల్లో భాగంగా అన్ని ప్రయత్నాలు చేశారు. రాష్ట్ర ప్రజల సహకారం, భగవంతుని దయ, మా పార్టీ చేసిన అద్భుతమైన కృషి వల్ల అన్నీ అవరోధాలను తట్టుకుంటు అగమ్యగోచరంగా ఉన్న ఆర్థిక పరిస్థితులన్నీటిని కూర్చుకుని ఇంత వరకు వచ్చాము. డెమోక్రసీలో గీటు రాళ్లు రెండు ఉంటాయి. ఒకటి థర్డ్ పార్టీ సర్వే, రెండవది ప్రజాస్వామ్యంలో ప్రజల యొక్క పరీక్ష, ఎన్నిక. 2014వ సంవత్సరం ఎన్నికల్లో 63మందితో తెలంగాణ రాష్ట్ర సమితి గెలిచింది దానిలో తమరు కూడా పాత్రధారులే. తదనంతరం అక్కడక్కడ మరి కొన్ని సీట్లు గెలవడం జరిగింది. 2018వ సంవత్సరం ఎన్నికల్లో 88 సీట్లతో తెలంగాణ పార్టీ విజయం సాధించింది. మరో 25 సీట్లు ఎక్కువగా ప్రజలు మమ్ములను గెలిపించి తెలంగాణ రాష్ట్రాన్ని బాగు చేయమని అవకాశం ఇచ్చారు. మళ్లీ గెలుస్తామనే ధైర్యం మాకు లేకపోతే అసెంబ్లీ ఎందుకు రద్దు చేస్తాము? కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పార్టీకి చెందిన వారిని కిడ్నాప్ చేశారని ఇంతకు ముందు గొడవకు దిగారు. వారు ఎంత నీచానికైనా దిగజారుతారు. వారు కాళ్లు మొక్కినా కిడ్నాప్ చేయము. ఆ అవసరం మాకు లేదు. తమరు కూడా సహకార సంఘంలో పనిచేశారు. అన్నీ విషయాలు తమరికి తెలుసు. రాష్ట్రంలో 94శాతం సింగిల్ విండో చైర్మన్‌లు తెలంగాణ రాష్ట్రసమితి గెలుచుకుంది. వారు లేవనెత్తిన అంశానికి తాత్పర్యం ఏమైనా ఉందా? వారి ఆలోచన సరళి తప్పు. ఎందుకు గెలవలేదో వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. Where is the mistake? They are not able to understand. I am sorry. This is a sordid situation for the Congress Party. గెలిచిన తరువాత ప్రస్తుతం సీఎల్పీగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కగారు 2014వ సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం కూలిపోతుంది అని వారానికి నాలుగు స్టేట్‌మెంట్లు ఇచ్చారు. కొత్తగా ఎర్పడిన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని వారికి లేదు. ఏది ఏమైనా కానీ మాకు రాజకీయ అధికారం కావాలనేది వారి కథ. ఎన్నికల సంఘం మా చేతుల్లో ఉండదు, ఈవీయంలు ఎక్కడి నుండి వస్తాయో కూడా మాకు తెలియదు. 2018ఎన్నికల్లో మా పార్టీ గెలిచిన తరువాత ఈవీయంలు గోల్‌మాల్ చేశారని రోజూ పేపర్లలో స్టేట్‌మెంట్స్ ఇచ్చారు.

2.40 మ. మొత్తం ఇవిఎంలను గోల్‌మాల్ చేశారని రెండు నెలలపాటు పాట పాడారు. దాని తర్వాత బ్యాలెట్ పద్ధతిలో పంచాయతీరాజ్ ఎన్నికలు జరిగాయి. 32కి 32 జిల్లా పరిషత్తులలో టిఆర్ఎస్ పార్టీ గెలిచింది. ఇదే శాసనసభలో తమరి సాక్షిగా వీళ్లను అడిగాను, ఏమయ్యా ఇవిఎంల గోల్‌మాల్ అన్నారు, ఇప్పడు బ్యాలెట్ పద్ధతిలో 32కి 32 గెలిచాము, దీనికి మీరేమి సమాధానం చెబుతారంటే, మాట్లాడరు, సమాధానం దాటవేస్తారు. ఆ పరంపరలో ఏ ఎన్నిక వచ్చినా గెలిచాము. సింగిల్ విండో ఎలక్షన్స్ ఫలితాలు చూసి నేను కూడా ఆశ్చర్యపోయాను. కొన్ని చోట్ల ఏకగ్రీవం అయ్యాయి, తమరి నియోజకవర్గంలో కూడా ఏకగ్రీవం అయ్యాయి, చాలా నియోజకవర్గాలలో ఆవిధంగా

అయ్యాయి. మిగతా గెలిచిన చోట్ల ఎలా గెలిచారో చూస్తే , ఇతర పార్టీల అఫిలియేషన్ ఉన్న అభ్యర్థికి వంద ఓట్లు వస్తే, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి నాలుగు వందల ఓట్లు వచ్చాయి, అంటే 2/3 మెజారిటీ. టిఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులంతా తమ అభ్యర్థి ఎక్కడ ఓడిపోతాడోననే ఫికర్‌తో ఓట్లు వేశారు. ఇది అన్ని జిల్లాలలో శాసన సభ్యులందరి గమనంలో ఉంది. అంతా వన్ సైడెడ్‌గా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచారు. పరిస్థితి అలా ఉన్నపుడు, ఎవరినో మేమెందుకు కిడ్నాప్ చేస్తాం, నాకు అర్థం కావడం లేదు. అన్ని పత్రికలలో రాశారు, లోకమంతా చూసింది కదా! డిసిసిబిలు కానీ, టిఎస్‌కాబ్ కానీ, మార్క్‌ఫెడ్ కానీ టిఆర్ఎస్ వాళ్లు గెలవడం లాంఛనమే అని అన్ని పత్రికలు వ్రాశాయి. లోకమంతా కోడై కూసింది. ఆ ప్రాసెస్‌లో ఎలక్షన్ జరుగుతోంది. వాళ్లు నిరంతరమూ ఓటమి పాలవుతున్నారు కాబట్టి మేము వాళ్ల పార్టీకి చెందిన వారిని కిడ్నాప్ చేశామని అంటున్నారు. మేమెందుకు కిడ్నాప్ చేస్తాం? మాకేమి అవసరం ఉంటుంది? మేము మాట్లాడేది బయట ప్రజలు చూస్తున్నారు. అసలు అటువంటి అవసరం మాకెందుకు ఏర్పడుతుంది?

ప్రజాస్వామ్యంలో కచ్చితంగా మంచి జరిగినా, చెడు జరిగినా ప్రజలు ఈరోజు చాలా నిశితంగా పరిశీలిస్తున్నారు, గమనిస్తున్నారు. మునుపటి ఎడ్డికాలం కాదు ఇది. దానికి తగిన జవాబు వెంటనే చెబుతున్నారు, ప్రజలు గుణపాఠం కూడా చెబుతున్నారు, శిక్షిస్తున్నారు. అటువంటి తప్పులు చేసి ఉంటే, మేము ఈ స్థాయికి చేరుకోలేము. యస్, ఈరోజు టిఆర్ఎస్ పార్టీ అద్భుతమైన, తిరుగులేని రాజకీయ శక్తి. కాంగ్రెస్ పార్టీ వాళ్లు, బిజెపి వాళ్లు కుమ్మక్కయ్యారు, లోపాయికారి ఒప్పందం పెట్టుకున్నారు. లోకమంతా చూసింది, మొన్న మున్సిపాలిటీ ఎన్నికలలో చూశాం. వాళ్లు కుమ్మక్కై మణికొండ, మక్తల్‌లో గెలిచారు. లోకమంతా చూసింది, అందరికీ అది తెలుసు. ఆ దందాలు వాళ్లు చేశారు, మేము చేయలేదు. మున్సిపాలిటీలలో మేము వన్‌సైడెడ్‌గా గెలిచాం, సింగిల్ విండో ఎలక్షన్స్‌లో గెలిచాం. ఎన్నికలు జరగాలని మేము కోర్టుల్లో కొట్లాడి తీర్పులు తెచ్చాం. కోర్టులో కేసులు వేసేదీ వీళ్లే. ఎలక్షన్స్ జరుగొద్దని వీళ్లు కేసులు వేశారు. ఇంతకు ముందు వాళ్లు మాట్లాడింది విన్నాం కదా. జిల్లాలు 33 వద్దు, అలాగే ఉండాలంటారు. వాళ్లకి వాళ్లకే కంట్రడిక్షన్ ఉంటుంది. రాజగోపాల్‌రెడ్డి ప్రక్కన ఉన్న సభ్యురాలే ములుగు జిల్లా కావాలని అడిగింది. అలాగే గద్వాల్ జిల్లా కావాలని వాళ్ల పార్టీకి చెందిన వాళ్లే నిరాహార దీక్షలు చేశారు. వనపర్తి జిల్లా చేసుకుందాం అని ప్రతిపాదన పెడితే, లేదు లేదు మాకు గద్వాల్ జిల్లా కావాలని, లేకపోతే జూరాల ప్రాజెక్టులో దూకుతామన్నారు. ఎవరో ఎక్కడో దూకడమెందుకని గద్వాల్ జిల్లా చేశాం. డిమాండ్ చేసేది వాళ్లే, లొల్లి చేసేది వాళ్లే.

ములుగు, భూపాల్‌పల్లి, మంథని లాంటి వాటిని జిల్లాలు చేయడానికి ప్రత్యేక కారణాలున్నాయి. మేము ఆల్ట్రాఫాల్ట్ లెక్కలు చేయము. నాకు బాగా జ్ఞాపకం ఉంది, ములుగు జిల్లాను ప్రకటించే నాడు నేను ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రితో మాట్లాడాను. జిల్లాలో ఒకటే నియోజకవర్గం ఉంటుంది, ఏమి చేయమంటారని ఆయన్ని అడిగితే... దయచేసి చేయండి, don't go back అన్నారు. ఎందుకంటే అది గిరిజన ప్రాంతం, విస్తృతంగా ఉంటుంది, ఫారెస్టు ఉంటుంది, మేము కూడా అలాగే చేశాం. Please, go ahead అన్నారు. అక్కడ కొంత వెలుతురు రావాలంటే చేయవలసిందే. దాన్ని బట్టి చేశాం. ఇప్పుడు ప్రజలు హ్యాపీగా ఉన్నారు. అక్కడ నష్టపడిందేమీ లేదు. జిల్లా చేస్తే మునిగేదేమీ ఉండదు. వీళ్లకు ఆ తెలివితేటలు కూడా లేవు. నేను అంతకు ముందు వేరే ముఖ్యమంత్రులతో మాట్లాడితే వద్దండీ అన్నారు. ఆ ప్రాంత ప్రజలు చాలా నష్టపోయారు, నవోదయ పాఠశాలలు రాలేదు, కేంద్ర పాఠశాలలు రాలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక సంస్థలు రాలేదు. వేరే రాష్ట్రాలకు వచ్చాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొత్తం భారతదేశ చరిత్రలో అన్ని రాష్ట్రాలలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసుకున్నారు. చేయని రాష్ట్రాలు రెండే రెండు ఉన్నాయి, అందుకో ఒకటి వెస్ట్ బెంగాల్, ఇంకొకటి పాత ఆంధ్రప్రదేశ్. ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయిన తర్వాత మనం చేసుకున్నాం. నాకున్న సమాచారం మేరకు వాళ్లు కూడా చేసుకోబోతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నాతో మాట్లాడారు. వాళ్లు కూడా నేడో రేపో 25 జిల్లాలు చేసుకోబోతున్నారు. తెలంగాణలో మంచిగా జరుగుతోంది, లాభం జరిగిందని తెలుసుకొని వాళ్లు కూడా కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకోబోతున్నారు. ఈవిధంగా ప్రపంచమంతా చేసుకుంటున్నారు. వద్దు వద్దు అవసరం లేదని ఇక్కడ వీళ్లంటున్నారు. మీరేమీ చేయవద్దు, మీరేమి చేసిన కేసులు వేస్తామంటున్నారు. ప్రతి విషయంలో అలా చేస్తున్నారు, ఇది చాలా బాధ కలిగే అంశం.

ఏ సంస్థ అయితే మన తెలంగాణ ప్రాజెక్టులకు నిధులు ఇస్తోందో, ఆ సంస్థకు ఇదే రాజగోపాల్‌రెడ్డి గారి అన్న నిధులు ఇవ్వొద్దని అఫీషియల్‌గా లెటర్ రాశాడు. మా దగ్గర ఆ లెటర్ కూడా ఉంది. పార్లమెంటులో క్వశ్చన్స్ వేశాడు. వీళ్ల అన్ననే, ఎవరో వేరే వాళ్లు కాదు. ఇలా అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారు. వాళ్ల పార్టీలో ఉన్న వ్యక్తినే హైకోర్టు చీవాట్లు పెట్టింది. ఇది తప్పు, రాజకీయ దురుద్దేశంతో కేసు వేస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకం మీద కేసు వేసి సింగిల్ బెంచులో, డివిజన్ బెంచులో ఆ వ్యక్తి చీవాట్లు పడ్డాడు. దిండి ప్రాజెక్టు గురించి మాట్లాడే వ్యకి, మరి ఆ దిండి ప్రాజెక్టుకు నీళ్లు ఇచ్చే పాలమూరు ఎత్తిపోతల పథకం మీద నిరంతరమూ కేసులు వేస్తున్నాడు. అదే పాలమూరు జిల్లాకు చెందిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్థన్‌రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే నిరంజన్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ రైతులను ఒప్పించి పాలమూరు ఎత్తిపోతల పథకానికి భూములు ఇప్పించి, ప్రాజెక్టులు రావాలని, కాలువలు రావాలని ఒకవైపు వీళ్లంతా తండ్లాడుతుంటే, అవతలి వైపు వాళ్లు కేసులు వేస్తున్నారు. కేసులు వేసేది వీళ్లే, కాళేశ్వరం ప్రాజెక్టంత స్పీడ్‌గా పాలమూరు ఎత్తిపోతల పథకం పనులు జరగడం లేదని మాట్లాడేది వీళ్లే. ఇది సినిమాలో చూపించారు. ఇలా అయితే ఈ స్టేటుమెంటు, అలా అయితే ఆ స్టేటుమెంటు, డబుల్ స్టేట్‌మెంటు తయార్ కరో అంటాడు. ఏదో వరద ప్రమాదం వస్తే ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో పోతాడు. ప్రజలు ఇంత ఇబ్బందుల్లో ఉంటే లక్షల రూపాయలు ఖర్చు పెట్టి హెలికాప్టర్లో వచ్చావా, కార్లో రావచ్చు కదా అంటాడు. కార్లో వెళితే ఇంకొక స్టేటుమెంటు ఉంటుంది. హెలికాప్టర్లో రావచ్చు కదా, పోతే పోయాయి ఒక నాలుగు లక్షలు, ప్రజల బాధ నీకు కనబడడం లేదా అంటాడు. ఎమ్మెల్యే ఏడుకొండలు సినిమాలో చూపించారు ఇది. ఇదీ పరిస్థితి.

భారతదేశ రాజకీయాలలో కొంచెం లోపం జరుగుతోంది. అదెవరికీ మంచిది కాదు. ప్రజాస్వామ్య రాజకీయాలలో 100 శాతం సహనశీలత అవసరం ఉంటుంది. ఎలక్షన్స్‌లో ప్రజలు ఓడిపోరు. నేను సొంతంగా ఇప్పటి వరకు పది, పదిహేనుసార్లు ఎన్నికలలో నిలబడ్డాను. ఎప్పుడూ కూడా ప్రజలు ఓడిపోరు. పార్టీలు ఓడిపోయాయి, నాయకులు ఓడిపోయారు, కానీ ప్రజలు ఓడిపోరు. ఎవరిని గెలిపించాలో వారిని నూరు శాతం గెలిపిస్తారు. మీరు గెలిస్తే మంచిగా గెలిచినట్లు, ఇతరులు గెలిస్తే డబ్బులు పెట్టి గెలిచినట్లా? నేను బయట ఉన్నపుడు ఆ వ్యక్తి అరుస్తుంటే విన్నాను. మేము అన్ని ఎన్నికలలో గెలిచాము, మీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ అంటే, లేదు, లేదు మీరు డబ్బులు ఖర్చు పెట్టి గెలిచారని అంటున్నాడు ఆ వ్యక్తి. మీరు గెలిస్తే చక్కగా గెలిచినట్లు, మేము గెలిస్తే డబ్బులు పెట్టి గెలిచినట్లా? దీని అర్థం ఏమిటి? ఈరోజు నల్గొండ జిల్లా రాజకీయ చరిత్రలో అతి ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టే నాయకులు ఎవరో మొత్తం నల్గొండ జిల్లాకు తెలుసు. డబ్బులతో హాయ రాజకీయాలు చేసే కుటుంబం ఏదో, డబ్బుల మీదనే రాజకీయ అహంకారం చెలాయించే నాయకులెవరో మొత్తం నల్గొండ జిల్లాకు తెలుసు. ఇప్పుడు నేను మాట్లాడుతున్నది నల్గొండ జిల్లా ప్రజలు వింటున్నారు కదా అధ్యక్షా! మేము తప్పు మాట్లాడితే మాకు శిక్షవేయాలి వాళ్లు. లేకపోతే ఎవరు తప్పు మాట్లాడితే వాళ్లకు శిక్షవేయాలి. గవర్నర్ స్పీచ్ మొత్తం ***[9] ఇరవైసార్లు అన్నాడు. వాటిని మీరు రికార్డుల నుంచి తొలగించలేదు. తమరిని ప్రార్థిస్తున్నాను, వాటిని రికార్డుల నుంచి తొలగించండి. ***[10] పదం అన్‌పార్లమెంటరీ. నేను విన్నాను, ఒక పది,

9*** Expunged from the records as per the orders of Hon'ble Speaker.
10*** Expunged from the records as per the orders of Hon'ble Speaker.

పదిహేనుసార్లు అన్నాడు. ఆయన పూర్తి సత్యదూరమైన మాటలు చెప్పారు. అన్నం ఉడికిందా లేదా అని మొత్తం పిసికి చూడం. మిషన్ భగీరథ ఒక అద్భుతమైన స్కీము. ఈరోజు యావత్ భారతదేశమంతా ఈ స్కీమును చూసి ఆశ్చర్యపోతోంది. 11 రాష్ట్ర ప్రభుత్వాలు నన్ను అడిగాయి. మీరు ఇంత గొప్పగా చేశారు, మీ ఇంజినీర్లు గొప్పవారని పొగుడుతూ, వాళ్లను మా రాష్ట్రాలకు పంపిస్తారా, మీ సహకారం కావాలని అడిగితే, తప్పకుండా కొంతమందిని పంపిస్తాం, మా అసిస్టెన్స్ కావాలంటే ఇస్తామని చెప్పాం. మన స్కీమును స్ఫూర్తిగా తీసుకొని, కేంద్ర ప్రభుత్వం కూడా 2024 నాటికి మొత్తం భారతదేశమంతా తాగునీటిని ఇస్తామని అంటోంది. ఇస్తారా చస్తారా అన్నది వేరే సంగతి, కానీ చెప్పనైతే చెప్పారు. ఇంత మంచి స్కీమును పట్టుకొని ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. వాళ్లకు వినే దమ్ము లేదు, అందుకే పారిపోయారు. నేను మొత్తం ఆధారాలు తెచ్చాను. Literally they have run away, పారిపోయారు. తమరు అడ్జర్న్ చేసిన తర్వాత, నేను ఇఎన్‌సి కృపాకర్‌రెడ్డిని పిలిపించాను. ఎందుకంటే ఆ పథకంలో నేను జీవించాను. నేను ఎప్పుడో సిద్ధిపేట శాసనసభ్యుడిగా ఉన్నపుడు డిజైన్ చేసి, లోయర్ మానేరు డ్యాము నుండి నీళ్లు తెచ్చి దాన్ని మొత్తం తెలంగాణకు విస్తరించాం. దాని డిజైనర్, దాని ఆర్కిటెక్ట్ అంతా నేనే. ఆ నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయి, ఎలా అయితే వస్తాయో ఆలోచించాను. అది చాలా గొప్ప స్కీము, మామూలు స్కీము కాదు. అది ఫెయిల్ అనే ప్రశ్నే ఉండదు. ఆయన నల్గొండ జిల్లాలో ఎక్కడైతే ఎమ్మెల్యేగా ఉన్నారో అక్కడ ఫ్లోరోసిస్ వల్ల అతి ఎక్కువగా ప్రజల నడుములు వంగిపోయాయి, నాశనం అయిపోయాయి. నీళ్ల పరిపాలన పుణ్యమా అని అలా జరిగింది. అక్కడే దానికి శిలాఫలకం వేశాం. ఆనాటి ముఖ్యమంత్రుల సంకల్లో చేరి వీళ్లు ఆ జిల్లాలో కాంట్రాక్టులు చేసుకొని బతుకుతున్నపుడు మేము ఆ మర్రిగూడెం, శివన్నగూడెం పోయి ఆ జిల్లాలో తిరిగాము, అక్కడ నేను నైట్ హాల్ట్ చేశాను.

2.50 మ. | పాటలు రాసి, క్యాసెట్లు తయారు చేసి నల్గొండ ఫ్లోరైడ్ బాధితుల గురించి అర్ధరాత్రి వరకు మీటింగులు పెట్టుకొని తిరిగాము. అప్పుడున్న కాంగ్రెస్ నాయకులు వారి కడుపు నిండితే చాలు అన్నట్లుగా ప్రవర్తించారు. మిషన్ భగీరథ గురించి భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు సంబంధించిన వైద్య నిపుణులు నల్గొండ జిల్లాలో సరఫరా అవుతున్న మిషన్ భగీరథ పథకం ద్వారా వచ్చే నీటిని పరీక్షించి నల్గొండ జిల్లాలో మిషన్ భగీరథ పుణ్యమా అని ఫ్లోరోసిస్ బంద్ అయిందని చెప్పటమే కాకుండా వారి వెంట తెచ్చుకున్న బాటిల్‌లో నీటిని పారపోసి మిషన్ భగీరథ నీళ్లు తాగిన విషయం పేపర్లలో, టి.విలలో వచ్చిన సంగతి లోకమందరికీ తెలుసు.

మిషన్ భగీరథ స్కీమును ప్రవేశ పెట్టడం, నిర్మాణం చేయడం, నీళ్లు తేవడం ఎంత ముఖ్యమో మంచి క్వాలిటీ నీటిని అందించడం అంతే ముఖ్యమని భావించి మన రాష్ట్రంలోని 12వేలా 751 గ్రామ పంచాయతీల నుంచి తీర్మానాలు తీసుకరావడంతోబాటు ప్రతి ఎమ్మెల్యే సంతకం కూడా ఉండాలని చెప్పాము. మా నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నల్లాల ద్వారా నీళ్లు వస్తున్నాయనే ధృవీకరణ పత్రాన్ని తీసుకరావాలని చెప్పిన విధంగా సుమారు 8వేలా 600 పైచిలుకు గ్రామ పంచాయతీల తీర్మానాలు తీసుకొచ్చారు. ఇప్పుడు అవన్నీ నాదగ్గర అఫీషియల్ రికార్డుగా ఉన్నాయి. నేను ఆషామాషీగా చెప్పడం లేదు. To ensure the success, maintenance and proper supply of the scheme - గ్రామ పంచాయతీల నుంచి తీర్మానాలు తీసుకరమ్మని చెప్పిన విధంగా తీసుకొచ్చారు. ఎవరైతే ఇందాక ఇష్టమొచ్చినట్లు పిచ్చికూతలు కూశాడో ఆయన నియోజకవర్గమైన మునుగోడులో మొత్తం 334 హాబిటేషన్‌లు ఉంటే వాటన్నింటికి మిషన్ భగీరథ నీళ్లు అందించాము. అదే విధంగా ఆ నియోజకవర్గంలోని చండూరు, చౌటుప్పల్, మర్రిగూడ, మునుగోడు, నాంపల్లి, నారాయణపూర్ మండలాలు ఉండగా అన్ని గ్రామ పంచాయతీ సర్పంచుల తీర్మానాల కాపీలను పంపించారు. ఇది ఎలాగంటే ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్‌వాడీ సెంటర్లకు మిషన్ భగీరథ పథకం కింద నల్లా కనెక్షన్‌లు ఇచ్చారా అనే వివరాలు కూడా

ఉంటాయి. ఈ ఫార్మాట్ కూడా మంత్రిగారే తయారు చేసి పంపించారు. ప్రతి ఒక్కగ్రామ పంచాయతీ నుంచి తీర్మానం ప్రతిని సంబంధిత సర్పంచు సంతకం చేసి పంపించారు. మునుగోడు నియోజకవర్గానికి సంబంధించిన తీర్మానాలన్నీ సంబంధిత ఎమ్మెల్యే గారి సంతకం చేసిన ప్రతులు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. వారే ఇప్పటివరకు సభలో చొక్కాలు చింపుకొని సస్పెండ్ కాబడిన శాసనసభ్యులు. మండలాల వారీగా చూస్తే మర్రిగూడెం 12వేల 492 ఇండ్లకు నల్లా కనెక్షన్లు ఇచ్చారు. మొత్తం మండలాలలో ఎన్ని ఇండ్లు ఉంటే అన్ని ఇండ్లకు నల్లా కనెక్షన్లు ఇచ్చినట్లుగా సదరు శాసనసభ్యుడు సంతకం పెట్టారు. మరి ఇది అసత్యమా లేదంటే ఇందాక వారు మాట్లాడింది అసత్యమా అని అడుగుతున్నాను. నోరు ఉంది కదా అని ఇష్టమొచ్చినట్లుగా అరిస్తే ఎలా?

గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు అమలు చేసిన స్కీమును గురించి గ్రామాలకు వెళ్లి గ్రామ పంచాయతీల తీర్మానాలు తెచ్చిన ప్రభుత్వాలు ఉన్నాయా అని అడుగుతున్నాను. ఒకవేళ మిషన్ భగీరథ స్కీము మంచి పథకం కాకపోతే మేం గ్రామ పంచాయతీల తీర్మానాలు అడగగల్గుతామా? ఒకవేళ మేం అడిగినా ఏ సర్పంచు అయినా వారి కాళ్లు మొక్కినా కూడా ఇవ్వరు. ఒకవేళ సర్పంచు ఇస్తామన్నా ఆయనను గ్రామ ప్రజలు నీళ్లు రాకుండానే వచ్చినట్లుగా ఎలా తీర్మానం ఇస్తావని పొట్టు పొట్టున కొడతారు. మా ఎమ్మెల్యేల నియోజకవర్గాలలోని ప్రజలు కూడా ఊరుకుంటారా? గతంలో సి.డబ్ల్యూ.సీ స్కీములు అమలు చేశారు, మేం కాదనడం లేదు. ప్రస్తుతం 37వేల పైచిలుకు ట్యాంకులుంటే అందులో 19వేల ట్యాంకులు మా ప్రభుత్వం కట్టింది, 18వేల ట్యాంకులేమో గత ప్రభుత్వాలు కట్టాయి. సుమారు 20, 30 శాతం పైప్‌లైన్ పాతది ఉన్నది. మేం ఏం చెప్పామంటే ఆ పైప్‌లైన్‌ను కొంత డమ్మీ చేసి మిగతాది కొత్త పైప్‌లైను వేయమని చెప్పాము. ఎందుకంటే ఆడిట్ ఆబ్జెక్షన్ వస్తుంది. అక్కడో, ఇక్కడో కొంతమంది జనం వారికి కూడా కొత్త పైప్‌లైన్ వేస్తే బాగుంటుందని అడుగుతుంటారు. కొంత మంది ఎమ్మెల్యేలు కూడా నన్ను అడిగితే దుబారా అవుతుంది కాబట్టి ప్రస్తుతానికి స్కీమును నడవనివ్వాలని చెప్పడం జరిగింది.

ఇందాక రాజగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ రూ.50వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. కానీ మేం ఇప్పటివరకు ఖర్చు చేసింది రూ.41వేల కోట్లు మాత్రమే. ఇంకొక 3, 4 వేల కోట్ల రూపాయలకు టెండర్లు పిలుస్తున్నాము. ఉదాహరణకు వనపర్తి జిల్లాలో రామన్‌పాడులో పెట్టారు. రామన్‌పాడు శాశ్వతం కాదు ఎందుకంటే ఇప్పటికే అక్కడ తన్నులాట, గుద్దులాట ఉన్నది కాబట్టి శ్రీశైలంలో పెట్టమని నేనే చెప్పాను. ఈ విధంగా మూడు, నాలుగు చోట్ల ఉన్నాయి. నాన్ పెరినియల్ సోర్స్ మీద పెట్టినవాటిని పెరినియల్ సోర్సు మీద పెట్టమని చెప్పడం వలన ఆ రకంగా మార్పులు, చేర్పులు చేస్తున్నారు. మిషన్ భగీరథ స్కీము ఇంత ఫూల్ ప్రూఫ్‌గా, ఇంత షార్ట్ పీరియడ్‌లో అమలు చేస్తుంటే మిషన్ భగీరథ గురించి అవకతవకలు జరిగినట్లుగా ఎన్నికలలో ఊదరగొట్టారు. నిజంగా గనుక ఒకవేళ ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ రాకపోయి ఉంటే ప్రజలు మాకు ఓటు వేసేవారా అని అడుగుతున్నాను. ఈ కాంగ్రెస్ సభ్యులు మొదట మిషన్ భగీరథ స్కీము వద్దన్నారు. ఒక చిత్తూరు జిల్లాకే రూ.8వేల కోట్లు కిరణ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేస్తే మీరెలా ఊరుకున్నారని అడిగితే నోరు మూసుకున్నారు. ప్రతి సందర్భంలో అడ్డగోలుగా మాట్లాడారు. గ్రామ పంచాయతీ తీర్మానాల ప్రతులను తమరికి పంపిస్తాను, తమరు ఏం యాక్షన్ తీసుకుంటారో తీసుకోండి. ఇంత దుర్మార్గంగా, ఇంత ఘోరాతి ఘోరంగా మొత్తం సభను తప్పుదోవ పట్టించే వ్యక్తులు ఈ సభలో ఉండొచ్చునా లేదంటే అతన్ని తీసి అవతల పారేద్దామా అనేది దయచేసి సభాపతిగా ఆలోచన చేయాలి. ఎక్కడో ఒక దగ్గర ఈ సురుకు తగలాలి. లేదంటే కుదరదు. శాసనసభ అనేది అత్యున్నత ప్రజావేదిక. ఇక్కడ ప్రజా సమస్యల గురించి చర్చించే వేదిక గానీ ఆక్రోశాలు వెలిగక్కే వేదిక కాదు. అడ్డం, పొడువు ఎటుపడితే అటు వీరంగాలు వేసే వేదిక కాదు, కాకూడదు. గడచిన

సమావేశాలలో వీరి అన్నగారే గవర్నర్ గారి మీదకు మైకు విసిరేస్తే ఇదే శాసనసభ నుంచి బహిష్కరించడం జరిగింది. ఈ అరాచకం మంచిది కాదు.

3.00 మ. తమరు కూడా దీనిని తీవ్రంగా తీసుకోవాలి. మా హక్కుల్ని కాపాడాలని తమరిని వేడుకుంటున్నాను. ఆయన ఒక్కరి మీద కాదు అధ్యక్షా, మంత్రుల మీదకి కోపానికి వచ్చుడే, ఎవరిని పడితే వారిని నువ్వా అంటడు, ఇష్టం వచ్చినట్లు పదిమందిని తిట్టాడు. ఇదేం కథ అధ్యక్షా? భౌతికమైన బలానికి కూడా మేము లేస్తే నశానికి కూడా రాడు కదా, నశం కూడా రాదు. శాసనసభలో అట్లా ఉంటుందా? ఆవిధంగా పని చేయవచ్చునా? ఇది మరీ కష్టం అధ్యక్షా. ఇది కొద్దిగా ఇబ్బంది అవుతుంది. కాబట్టి దయచేసి తమరు ఇది పరిశీలన చేయండి. తమరు కూడా రిపోర్టు తెప్పించుకోండి. తమరి ఛాంబర్‌కి అందరిని పిలిపించుకొని మాట్లాడండి. మంత్రి గారిని, కార్యదర్శి గారిని, అందరిని పిలిచి మాట్లాడండి. అదేందో జరగాలి మరి, మంచిది కాదు ఇది. పద్ధతి కాదు. ఒకవేళ దబ్బున మాదగ్గర ఇది లేదనుకోండి ఎట్లా మేము ఏం చేయాలి? ఈ రుజువులు గనుక లేకపోతే మేము ఎవరికి చెప్పుకోవాలి. ప్రభుత్వానిది అరణ్య రోదనే కదా. కాబట్టి, ఈ విషయంపై గుణపాఠం రావాల్సిన అవసరం ఉన్నది. దీనిని సహించకూడదు. I humbly request you on behalf of the entire House that stern action should be taken. ఇంత ఘోరంగా సభను తప్పుదోవ పట్టించే వ్యక్తి సభలో ఉండడానికి అర్హులా? దయచేసి నిర్ణయం జరగాలి. తమరు ఏమి చేస్తారో, తమరే ఒక నిర్ణయం తీసుకోవాలి.

అధ్యక్షా, మాకు కొన్ని firm convictions ఉన్నాయి. దాంట్లో మేము రాజీ పడము. కొన్ని సిద్ధాంతాలు కూడా ఉన్నాయి. మిత్రులు అక్బరుద్దిన్ ఓవైసి గారు మాట్లాడుతూ, ఉదయం చెప్పారు. సిఏఏ విషయంలో, ఎన్‌పిఆర్ విషయంలో ఆందోళన ఉందన్నది వాస్తవం. దేశవ్యాప్తంగా ఆందోళన ఉంది, మన దగ్గర ప్రత్యేకంగా లేదు. తప్పకుండా మన రాష్ట్రానికి కన్‌సర్న్ ఉంది. రాష్ట్రప్రభుత్వం కూడా క్యాబినెట్‌లో తన పాలసీని చెప్పింది. వందకు వంద శాతం శాసనసభలో తీర్మానం పెట్టి, ఒక సగం పూట సమగ్రంగా చర్చించి దేశానికి బలమైన సందేశాన్ని పంపిద్దాం. ఈ భారతదేశ గౌరవానికి సంబంధించి, భారతదేశం యొక్క longevity, భారతదేశం రాజ్యాంగం, అంతర్జాతీయంగా భారతదేశం యొక్క గౌరవ మర్యాదలు ఎన్నింటికో ముడిపడి ఉన్న అంశం. It is causing concern to me also. ఎందుకనంటే, నేను ఒక పల్లెటూర్లో పుట్టాను. అప్పుడు దవఖానాలు లేవు. నాకే బర్త్ సర్టిఫికెట్ లేదు. మరి నువ్వు ఎవరు ఈ దేశంలో అంటే నేనేమి చెప్పాలి. How do I prove? Honestly speaking నాకు బర్త్ సర్టిఫికెట్ లేదు. ఉన్నదేమంటే ఆ కాలంలో పెద్దలు జన్మ నామం అని వ్రాయించేవారు. ఊర్లో ఎవరైనా అయ్యగారు ఉంటే, అయ్యగారిని పిలిచి, బ్రతిమిలాడి జన్మ నామం అని వ్రాయించే వారు. గదే బర్త్ సర్టిఫికెట్. దానికి అధికారికంగా ముద్ర ఉండదు. ఇప్పటికీ కూడా నా జన్మనామం నా దగ్గర ఉంది. నా భార్య దగ్గర ఉంటది. అందరికీ గట్లనే, తమరికి కూడా గట్లనే, లోకమంతా గట్లనే. ఆరోజు ఆసుపత్రులు లేవు, రికార్డులు లేవు. జన్మ నామ పత్రిక అంటారు. ఏ గడియలో పుడుతారో, ఏ నక్షత్రంలో పుడుతారో దాని తతంగం దానికి ఉంటుంది. అందులో పుట్టినోనికి ఏ పేరు పెడతారో అదే పేరు ఉంటుంది, ఇంక వేరే పేరు ఉండదు. దానిమీద నుండే మొత్తం అంతా ఉంటుంది. అది గ్రామం అయ్యగారు చెబుతారు. అందుకనే అయ్యగార్లని అందరు గౌరవిస్తారు. గటువంటివి ఉంటాయి తప్ప, కడుమయి లేవు. నాకే దిక్కులేదంటే మీ నాయన బర్త్ సర్టిఫికెట్ తీసుకురాపో అంటే నేను ఇప్పుడు సావాలా? యాడికెల్లి తీసుకురావాలి? నేను పుట్టిన నాడు మాకు 580 ఎకరాల భూమి ఉంది. పెద్ద భవనం ఉంది. అట్లాంటి కుటుంబంలో పుట్టిన నాకే బర్త్ సర్టిఫికెట్ లేకపోతే, దళితులకు ఎక్కడిది, ఎస్టీలకు ఎక్కడిది, నిరుపేదలైన ప్రజలకు ఎక్కడిది? ఈయాళ్ల వాళ్లు తెమ్మంటే వివరాలు యాడ తేవాలి. ఇదో పెద్ద టర్మాయిల్. నేను ఏమంటున్నానంటే దానికి బదులు ఒక నేషనల్ ఐడెంటిటీ కార్డు పెట్టమని చెబుతున్నాను. ఇంకేదైనా పెట్టండి. అందులో మరీ ముఖ్యంగా ఒక ఇరిటేటింగ్ పాయింట్ ఏమిటంటే, the

very fabric of the Constitution of Indiaని అగౌరవ పరుస్తూ తెచ్చిన చట్టం ఇది. రాజ్యాంగంలో ఉండే మొట్టమొదటి వాక్యం ఏమిటంటే, without any religion, race, creed or caste అని ఉంటుంది. కానీ, ఒక పర్టికులర్ రిలీజియన్ వాళ్లని దీనినుండి మినహాయించారు. అది incorrect. మేము ఒప్పుకోం. మేము కాదు, No civilized society will accept it. ఇప్పటికే పరువు పోతున్నది. యూఎన్ఓలో చర్చ జరుగుతోంది. International Assemblyలో చర్చ జరుగుతోంది. ఇప్పటికే దేశం గురించి చాలా బ్యాడ్‌గా ప్రచారం జరుగుతున్నది. మాకున్న పరిధి ఏమిటో మేము ఆలోచించి తప్పకుండా స్పందిస్తాము. మేము అట్లా భయపడం. ఎవరు ఏమి అనుకుంటారనేది కాదు. తప్పకుండా మా పార్టీకి ఒక సిద్ధాంతం ఉంది. మన రాష్ట్రానికో సిద్ధాంతం ఉంది. We have to make a living. గౌరవంగా బ్రతకాలి. అవును ఈ దేశంలో మాకు కూడా హక్కు ఉంది. ఈ దేశంలో మేము కూడా ఒక అంతర్భాగమే. We will certainly raise our voice. దానికోసం నేను అక్బరుద్దీన్ ఓవైసీ గారికి మనవి చేస్తున్నాను. తప్పకుండా మేము తీర్మానాన్ని ప్రవేశపెడతాం. దానిగురించి గౌరవ సభ్యులు రాజాసింగ్ గారు కూడా మాట్లాడాలి, వారు కూడా చెప్పాలి. అందరం మాట్లాడుదాం, అందరి అభిప్రాయాలు చెబుదాం. అన్ని రికార్డ్ చేద్దాం, ప్రజల్లోకి వెళ్లనివ్వండి. న్యాయం ఏది ఉంటే అది జరుగుతుంది. కాని మాకు objection లేదు, వారు దానిగురించి ఆందోళన పడాల్సిన అవసరం లేదు.

అలాగే, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసి గారు పాతబస్తీలో త్రాగునీరు తక్కువగా వస్తున్నాయని ప్రస్తావించారు. Infact, ప్రస్తుతం పరిస్థితి improve అయింది. గతంలో 119 ఎంజిడి ఉండేది, ఇప్పుడు 127ఎంజిడి సరఫరా చేస్తున్నారు. రింగ్ మెయిన్ అనే ఒకదానిని వేస్తున్నారు. Once that is completed బ్రహ్మాండమైన నీరు వస్తుంది. I assure the Hon'ble Member.

కొన్ని పనులు జరిగాయని వారు ధన్యవాదాలు తెలిపారు సంతోషం. పాతబస్తికీ మెట్రో రావాలని కూడా చెప్పారు. Government is fully committed. Recently I spoke to the L&T Company people. They were asking for the help of the Government. I said that we will think and provide them complete Old City Metro Rail works. I have asked them to complete it immediately on war-footing basis. Previously, there were some apprehensions among the people. Majlis Party also had raised some objections for change of alignment. All the doubts are cleared. Now, all the MLAs including Majlis party MLAs are accepting. There is no hurdle. I told L&T company people that I will request Sri Akbaruddin Owaisi as well as the Hyderabad M.P. Mr. Asaduddin Owaisi to stand with you. I assured them that even the Old City MLA's will stand with you and they will help you to take forward the Metro Rail constructions in the Old City. I hope that they will do so. Then there will be no problem. I am requesting the Hon'ble Minister for Municipal Administration to start it immediately and complete it on a war-footing.

کرشنا اور گوداوری، دونوں کا پانی ملا کر، پانی چاہے ادھر سے آئے یا ادھر سے، پورے شہر کو سپلائی کرنے کے لئے کس طرح کا کوئی تکنیکی مسئلہ بھی آئے تو گوداوری سے بھی پانی آئے تو پورے شہر کو دے دیں گے یا پھر کرشنا سے بھی آئے تو پورے شہر کو دیں گے، اس طرح کی ایک تجویز بنائی جارہی ہے۔ اس کا تخمینہ یا اندازہ تین ہزار روپئے کا خرچ ہے۔ وہ process میں ہے۔ جیسے ہی وہ مکمل ہوجائے گا، شہر میں پانی کی کوئی قلت نہیں ہوگی۔ اب پانی کی قلت کا مسئلہ کافی حد تک حل ہو چکا ہے۔ پہلے کی طرح نہیں ہے۔ اللہ کے فضل سے کوئی پریشانی نہیں ہوگی، میں آپ کو اس کا یقین دلاتا ہوں۔

పద్ధతిలో మనం వారికి సహాయం అందజేస్తున్నాము. ఎవరూ ఇబ్బంది పడవలసిన అవసరం లేదని నేను మనవి చేస్తున్నాను.

రెండవది గుడుంబా తయారీ మీద ఆధారపడిన వారి పునరావాసం గురించి కూడా వారు అడిగారు. ఎవరికి ఇచ్చారు, ఎంతమందికి ఇచ్చారని అడిగారు. నూటికి నూరు శాతం, రాష్ట్రంలో రూ.125.99 కోట్లు, అంటే ఒక లక్ష తక్కువ 126 కోట్ల రూపాయలు ఖర్చుచేసి, 6299 మందికి తలా రెండు లక్షల రూపాయల చొప్పున ఈ గుడుంబా పునరావాస కార్యక్రమాలు చేశాము. ఈ రోజు డెప్యూటీ స్పీకర్‌గా ఉన్నటువంటి శ్రీ పద్మారావుగారు ఆబ్కారీ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో చాలా పెద్ద ఎత్తున గుడుంబా నిర్మూలన కార్యక్రమం చేయడం జరిగింది. వారి తరువాత ప్రస్తుతం ఆబ్కారీ శాఖ మంత్రిగా శ్రీ శ్రీనివాస్‌గౌడ్‌గారు ఆ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఇందులో గిరిజన లబ్ధిదారులు 2351 మంది, దళిత లబ్ధిదారులు 1,068 మంది, బిసి లబ్ధిదారులు 2,758 మంది ఉన్నారు. వాళ్లంతా దీనివలన ప్రయోజనం పొందారు. వారందరికీ పునరావాసం కల్పించాము. మా దగ్గర జిల్లాలవారీగా వివరాలు ఉన్నాయి. ఎక్సైజ్ శాఖ పద్దు చర్చ సందర్భంగా ఈ లబ్ధిదారుల వివరాలు జిల్లావారీగా సభకు అందించాలని నేను గౌరవ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌గారిని కోరుతున్నాను.

రాజాసింగ్‌గారు ఇంకొక మాట కూడా చాలా కరెక్టుగా చెప్పారు. నేను అక్కడికి వస్తానని చెప్పాను. కాని పోలేదు. వారు చెప్పింది కరెక్టు. వాస్తవాన్ని ఒప్పుకోవాలి. నేను ధూల్‌పేట వస్తానని వారికి హామీ ఇచ్చాను. ఎప్పుడూ కూడా నిజాన్ని అంగీకరించాలి. కాని మీకు ప్రామిస్ చేస్తున్నాను. తప్పకుండా ఎక్సైజ్ మంత్రిగారు మరియు హైదరాబాద్ నగర మంత్రులతో మాట్లాడి, అందరం కలిసి ధూల్‌పేటకు తప్పకుండా వస్తాం. అక్కడ 800 మంది పైచిలుకు వారికి సహాయం అందజేశామని చెబుతున్నారు. ఇంకా కూడా అక్కడ కొన్ని కార్యక్రమాలు చేయవలసినవి ఉన్నాయి. తప్పకుండా చేస్తాము. ఒక రాష్ట్రముఖ్యమంత్రిగా అది మా బాధ్యత. మీ నియోజకవర్గం కాబట్టి మీరు డిమాండ్ చేశారు.

ان شاءاللہ یہ جلد سے جلد ہو جائے گا، میں اس کے پیچھے لگا رہتا ہوں۔

آپ نے عثمانیہ دواخانہ کی بات کی ہے۔ وہاں جو مسائل ہیں، آپ جانتے ہیں۔ یہی ہمارے دوستوں نے جا کر کورٹ میں کیس ڈالا۔ سکریٹریٹ مت بناؤ۔ کالا بھارتی مت بناؤ۔ اسمبلی مت بناؤ۔ عثمانیہ دواخانہ میں رہنے دو، ان کا منشاء یہ ہے کہ کے سی آر صاحب کی کوئی نشانی نہ بنے۔ کوئی اچھی تعمیرات نہ ہوں۔ ان کو اچھا نام نہ ملے۔ یہ ان کا منشاء ہے۔ اس کو کاٹتے ہوئے ہم آگے بڑھ رہے ہیں۔ میں ان شاءاللہ اس کا بھی حل نکال لوں گا۔ وزیر صحت بھی اپنے کام پر لگے ہوئے ہیں۔ وہ آج کورونا وائرس کے سلسلہ میں مصروف ہیں، تو ہم تھوڑا وقت نکال کر ساتھ بیٹھیں گے۔ میری رائے ہے کہ پرانے شہر میں ایک اور دواخانہ کی ضرورت ہے۔ عثمانیہ دواخانہ سے متصل یا پرنٹنگ پریس کے پاس وغیرہ اسے بنانے کی پوری کوشش کریں گے۔ یا آپ کے حلقہ اسمبلی چندرائن کنہ میں بنانے کے بارے میں بھی غور کریں گے۔ اس سلسلہ میں کوئی فکر کی ضرورت نہیں ہے۔ میں آپ کو صرف ایک خوشخبری دینا چاہتا ہوں۔ کل گورنر صاحبہ کے خطبہ میں بھی بتایا گیا کہ 350 بستی دواخانے قائم کئے جائیں گے۔ یہ محلہ دواخانے بہت اچھی طرح کام کر رہے ہیں۔ اس کے بارے میں بھی ہم لوگ بیٹھ کر بات کریں گے۔ اس میں فکر کرنے کی کوئی ضرورت نہیں ہے۔ آپ نے حکومت کی اچھی کارکردگی کے بارے میں کہا ہے، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ ایک اور بات کل وزیر فینانس آپ سے کہیں گے اور اس کے بارے میں ایک بیان بھی دے دیں گے۔ جہاں تک میرے علم میں ہے، جب بجٹ کم کیا گیا تھا تو آپ نے بہت اچھے انداز میں کہا تھا کہ جب سبھی کا بجٹ کم ہوگا تو ہمارا تلنگانہ بھون کا بجٹ بھی کم ہوگا، لیکن آپ نے گزارش کی تھی کہ ہمارا بجٹ خرچ کیا جائے۔ میں خوشی کے ساتھ آپ کو اطلاع دیتا ہوں کہ مزید پیسہ جو تجویز کیا گیا تھا، وہ خرچ کیا گیا اور مزید تجویز آپ کل بجٹ میں سنیں گے۔ وزیر فینانس کل کیا لا رہے ہیں، وہ ایوان کے سامنے آجائے گا۔ اس میں بھی ہم مزید پیسہ خرچ کرنے کی کوشش کریں گے۔ میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

3.10 మ. | శ్రీ రాజాసింగ్‌గారు రైతుల ఆత్మహత్యల విషయం గురించి అడిగారు. మంచి ప్రశ్న. ఎందుకంటే రైతుల సంక్షేమం గురించి అందరూ ఆలోచించవలసిందే. మీరు మంచి మాటనే అడిగారు. కాని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మనం రైతులకు సహాయం చేస్తున్నాము రాజాసింగ్‌గారూ. భగవంతుడి దయవల్ల చాలా మటుకు రైతుల ఆత్మహత్యలు తగ్గిపోయాయి. అసలు ఆత్మహత్యలు ఉండకూడదని ప్రభుత్వం కోరుకుంటున్నది. చాలా రాష్ట్రాల కంటే మెరుగైన

తప్పకుండా చేయవలసిందే. అది ధర్మమైన విషయం. తప్పకుండా వస్తామని నేను మనవి చేస్తున్నాము. ఇంకా ఏమైనా సహాయం కావాలంటే ఎక్సైజ్ మంత్రిగారికి చెప్పండి. మంత్రిగారిని కూడా ఒకసారి ఆ ప్రాంతానికి వెళ్లమని చెబుతాను. నేను కూడా వస్తాను. చేయవలసిన పనులు తప్పకుండా చేద్దాము.

అదే విధంగా మీరు ఉద్యోగుల పిఆర్‌సి మరియు రిటైర్మెంట్ వయసు పెంపుదల గురించి అడిగారు. తప్పకుండా చేస్తాము. ఒకసారి మేము అన్నామంటే తప్పకుండా చేస్తాము. సమయం, సందర్భం చూసుకుని చేయవలసిన అవసరం ఉంటుంది. కొన్ని కొత్త చట్టాలు, సంస్కరణలు చేయవలసిన అవసరం ఉంటుంది. అయినా మాకు టైముంది. మేము తప్పించుకునే పరిస్థితుల్లో లేము. సమయాన్ని బట్టి దాన్ని వందశాతం చేస్తామని మనవి చేస్తున్నాను.

అదే విధంగా శ్రీమతి అనసూయగారు, కాంగ్రెస్ సభ్యురాలు మాట్లాడారు. వారు ఇప్పుడు సభలో లేరు కాని, ప్రజలకు చెప్పవలసిన బాధ్యత మా మీద ఉంటుంది. వారు నిరక్షరాస్యత ఉందని చెప్పారు. బాధగా అనిపిస్తుంది. భారతదేశంలో, తెలంగాణ రాష్ట్రం యొక్క పరిస్థితి క్రింది నుంచి మూడవ స్థానంలో ఉన్నాము. ఇది ఎవరి పుణ్యం అధ్యక్షా? వీళ్లందరూ చదువు చెబితే, మేము నిరక్షరాస్యులుగా చేశామా? వీళ్లు హండ్రెడ్ పర్సెంట్ లిటరసీ చేస్తే, మేము వాళ్ల చదువులు చెడగొట్టామా? వాళ్ల యొక్క దుష్ట పరిపాలన, వాళ్లు పట్టించుకోకపోవడం వల్ల, మాకు వారసత్వంగా వచ్చిన దరిద్రం ఇది. మేము దీన్ని గుర్తించి, ఇటీవలే, అ "Each one, teach One" అనే ప్రోగ్రాం తీసుకువచ్చాము. అది వారికి నచ్చలేదట. మేము చేసేది కూడా తప్పట. వాళ్లు వెలుగులు పెట్టి ఆరు చందమామలు, ఏడు సూర్యులను పెడితే మేము ఒక సూర్యుడిని పీకేసామట. ఆరోపణ చేసేముందు కొంచెం ఆలోచన చేస్తే మంచిది అధ్యక్షా.

మాకు కమిట్‌మెంటు ఉంది. చెప్పింది చేస్తాం. బడ్జెట్‌లో డబ్బులు కూడా పెట్టాం బహుశా. వందశాతం Each one teach One ప్రోగ్రాం తీసుకుని, తెలంగాణ మీద ఉన్న ఈ మచ్చను, ఈ నిరక్షరాస్యతను తీసివేస్తాము. గౌరవ శాసన సభ్యులందరూ ఇందులో చురుకుగా పాల్గొనాలని నేను కోరుతున్నాను. మరొక అంశం డబుల్ బెడ్ రూం ఇళ్ల గురించి చెప్పారు. వారికి సందేహమే అవసరం లేదు. వాళ్లలాగా మేము అబద్దాలు చెప్పం, ప్రజల సొమ్ము దోచుకుని తినం. వాళ్లు తిన్నారు. ఇళ్లు కడతామన్నారు కాని కట్టలేదు. మేము నికార్సుగా కడుతున్నాము. నర్సింహన్‌గారు అదే చెప్పారు, ఈ గవర్నరుగారు అదే చెప్పారు అన్నారు. నిజమే అధ్యక్షా. మమ్మల్ని మెచ్చుకోవాలి. మాకు ఎంత ధైర్యమున్నట్లు? మేము గోల్‌మాల్‌గాళ్లమయితే వేరే చెప్పాలి కదా? మేము నికార్సయిన మనుషులం కాబట్టే అదే చెబుతున్నాము. అసలు ఇళ్లే కట్టలేదంటే ఎలా అధ్యక్షా? తమరి నియోజకవర్గంలో మొన్ననే డబుల్ బెడ్ రూం ఇళ్లను పంచారు కదా. పేపర్లో నేను కూడా ఫొటోలు చూశాను. బాన్సువాడ నియోజకవర్గంలో తమరే వెళ్లి, ఇంటి తాళం చేతులను లబ్ధిదారులకు అప్పగించారు. చాలా చోట్ల ఈ విధంగా జరుగుతున్నాయి. అయినా ఈ సందర్భంగా నేనొక మాట స్పష్టంగా చెప్పదలచుకున్నాను. సమగ్ర సర్వేలో 22 లక్షలు ఇళ్లు అవసరం అని వచ్చింది అంటూ మరొక అసత్యమైన మాట వారు చెప్పారు. అది పూర్తిగా అసత్యం. సమగ్ర సర్వే చేసిన నాడు ఒక ఏడు లక్షల ఇళ్లు కడితే సరిపోతుంది అని ప్రభుత్వానికి లెక్క అందింది. వీళ్లు చెప్పినదాన్ని బట్టి, అది కూడా ఎప్పుడో అయిపోవాలి. కాంగ్రెస్ మరియు తెలుగు దేశం, ఇద్దరూ కూడా పోటీలు పడి చెప్పారు. లక్షలంటే లక్షలే. శాచురేషన్ మోడ్ అన్నారు. మరి అంత ఘనం ఇళ్లు కడితే, అవి ఎక్కడికి పోయాయి? మళ్లీ ఇన్ని ఇళ్లు కట్టవలసిన అవసరం ఎందుకొస్తున్నది? వాళ్లు అరవై, డెబ్భై, ఎనభై లక్షల ఇళ్లు కట్టామని చెబుతున్నారు. ఇదే అసెంబ్లీలో చెప్పారు. మరి ఎక్కడికి పోయాయి? కట్టలేదు. తినేశారు. చాలావరకు మోసాలు చేశారు. మేము అలా చేయడం లేదు. మాకు తొందర కూడా లేదు. దీనికి సంబంధించిన వివరాలు, ఈ సంవత్సరంలో ఏం చెయ్యబోతున్నాము అనేది ఇప్పుడు నేను చెప్పడం కరెక్టు

కాదు. రేపే బడ్జెటు ఉంది. ఆర్థిక మంత్రిగారు బడ్జెటులో ఆ వివరాలు చెబుతారు. అవన్నీ సభ ముందుకు వస్తాయి.

అలాగే దళితులకు మూడు ఎకరాల గురించి కూడా వీళ్లు పదేపదే పాడిందే పాటరా, పాచిపళ్ల దాసర అని పాడుతుంటారు. మేము స్పష్టంగా చెప్పాము. దళిత కుటుంబాలు మన దగ్గర పేదరికంలో ఉన్నాయి. వాళ్లని పైకి తేవడానికి ప్రయత్నాలు జరగాలి. కాంక్రీట్‌గా జరగాలనేది మా ఉద్దేశం. ఇంతకుముందు ఇచ్చిన అసైన్డ్ భూములు తక్కువగా ఇచ్చారు. గుంట ఇచ్చి సర్టిఫికెట్ అన్నారు, పావు ఎకరం ఇచ్చి సర్టిఫికెటు అన్నారు. ఆ పావు ఎకరంతో ఆయన ఏం చేయాలి? ఒక మూడు ఎకరాలు ఇచ్చినట్లయితే వాళ్లకొక ఎకనామిక్ యూనిట్ అవుతుంది. దాన్ని సాగు చేసుకుని బతుకుతారని మా ఉద్దేశం. ఎంతవరకు వీలైతే అంతవరకు భూమి కొనుగోలు చేసి, ఇస్తామని చెప్పాము. ఇప్పటికే కొన్ని వేల మందికి ఇచ్చాము. అది నిరంతరం కొనసాగే కార్యక్రమం అధ్యక్షా. నేను గౌరవ శాసనసభ్యులను వేడుకుంటున్నాను. ఎప్పటికీ ఆ స్కీం కొనసాగుతూనే ఉంటుంది. వారి వారి నియోజక వర్గాలలో, అవెురికాలో ఉన్నవాళ్లుగాని, హైదరాబాద్‌లో ఉన్నవాళ్లు, పెద్ద పెద్ద భూస్వాములుగాని భూమిని అమ్మడానికి ముందుకు వస్తే, దయచేసి చెప్పండి. కొప్పుల ఈశ్వర్‌గారికి చెప్పండి. కార్యక్రమాన్ని యాక్టివేట్ చేసి, ఎంతమందికి ఇవ్వగలిగితే అంతమందికి ఇస్తాము. కాబట్టి ఇది ఒకనాటితో అయిపోయే కార్యక్రమం కాదు. నిరంతరం సాగుతుంది. ఎంతమందికి అవసరమైతే అంతమందికి ఇస్తాం. 400 మంది వస్తే, 400 మందికి ఇస్తాము. వెయ్యిమంది వస్తే వెయ్యి మందికి ఇస్తాము. ఈ విధంగా ఇచ్చుకుంటూ పోతానే ఉంటాము. దీని వల్ల ఎన్ని కుటుంబాలు బాగుపడ్డా మంచిదే కదా అనే ఒక మంచి ఉద్దేశంతో ఈ పథకాన్ని మా ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. రాజకీయ ప్రయోజనాల కొరకు పెట్టింది కాదు. మేము అందరికీ ఇస్తామని ఎక్కడా కూడా చెప్పలేదు. మాకు ఆ అలవాటు కూడా లేదు. కాబట్టి ఇది నిరంతరంగా కొనసాగుతుంది. శాసన సభ్యులు, దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఏ విధంగా ప్రయత్నాలు చేస్తారో, ఆ విధంగా జరుగుతూ ఉంటుంది. కాబట్టి ఎవరి నియోజక వర్గంలో వాళ్లు చేసుకోవాలని నేను కోరుతున్నాను.

అదే విధంగా పోడు భూములకు రైతు బంధు రావడం లేదని చెప్పారు. అది రాదు. ఎట్లా వస్తుంది? ఆర్ఓఎఫ్ఆర్ పట్టా పొందిన వాళ్లకు వస్తుంది. వాళ్లకు ఇస్తున్నాము. పోడు భూములంటే ఎట్లాబడితే అట్లా దున్ని, జెండా పట్టుకుని కూర్చుంటే రాదు. పోడు భూముల సమస్య తమరి జిల్లాలో కూడా ఉంది.

3.20 మ. | దీనిని పూర్తిగా సమస్య లేకుండా రూపుమాపాలంటే, నేనే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని చెప్పాను. తప్పకుండా వస్తాను. ఈ ప్రభుత్వానికి ఆ కమిట్‌మెంట్ ఉంది. పోడు భూముల సమస్యకు చరమ గీతం పాడతాం. ఆ విషయంలో ఆగం కావాల్సిన అవసరం లేదని గిరిజన సోదరులకు మనవి చేస్తున్నాను.

కరోనా వ్యాధి వస్తే మాస్కులు ఇచ్చే పరిస్థితి లేదని గాలి మాటలు చెప్తున్నారు. శాసనసభలో కూర్చున్న ఒక్కరికైనా మాస్క్ ఉందా? అంటే మనం చచ్చిపోతామా? ఇక్కడ ఉన్న ఆరోగ్య శాఖా మంత్రి గారికి కూడా మాస్క్ లేదు. అవసరమైతే డాక్టర్ల కన్నా ముందు ఆయనకే మాస్క్ కట్టాలి. అసలు మాస్క్ కట్టుకునే అవసరమేముంది? అసలు కరోనా వైరస్ మన రాష్ట్రంలో రాలేదు. అది మన రాష్ట్రంలో పుట్టిన జబ్బు కాదు. ఎక్కడో చైనా దేశంలో పుట్టింది. అయితే, విమానాలు మరియు ఓడల ప్రయాణాలు చేస్తున్నారు కాబట్టి, ఎక్కడినుండైనా మన దేశానికి వచ్చిన వారితో ఈ వ్యాధి వస్తోంది. 130కోట్ల భారతదేశ జనాభాలో ఇప్పటి వరకు కేవలం 31 మందికి మాత్రమే వచ్చింది. అందులో ఒకే ఒక్కడు మన రాష్ట్రానికి వచ్చాడు. అతను కూడా మన వద్దకు నేరుగా రాలేదు. చైనా నుండి దుబాయి, దుబాయి నుండి బెంగళూరు, బెంగళూరు నుండి హైదరాబాదు నగరానికి వచ్చాడు. మన నగరానికి రాగానే ఈటల రాజేందర్ గారు అతనిని దొరకబట్టాడు. దొరకబట్టి, గాంధీ ఆసుపత్రిలో ఐసొలేషన్ వార్డు ఏర్పాటు చేసి అందులో పెట్టేశారు.

ట్రీట్‌మెంట్ జరుగుతోంది. రాత్రి కూడా ఆరోగ్యశాఖ మంత్రి వెళ్లి చూసి వచ్చారు. ఆయన కూడా చచ్చిపోయే పరిస్థితి లేదు. ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్క మనిషికి కూడా కరోనా వ్యాధి రాలేదు. భగవంతుడు మాకు ఇచ్చిన శక్తిని బట్టి, అవసరమైతే వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అయినా సరే ఆ వ్యాధిని రానివ్వము. దబ్బున వచ్చిందనుకోండి. దానిని ఎదుర్కొంటాము. సర్వశక్తులు ఓడ్చి అవసరమైతే తమరి అనుమతి తీసుకుని శాసనసభను బంద్ పెట్టైనా శాసన సభ్యులమందరం ఉరుకుతాం. ఎవరి నియోజకవర్గంలో వాళ్లు నిలబడి మాస్క్ కట్టుకోకుండానే పని చేస్తాము. ప్రజలకు లేని మాస్క్‌లు మాకు ఎందుకు?

నేను 40 సంవత్సరాల నుండి ఎమ్మెల్యే లేక ఎంపి ఏదో ఒక పదవిలో పని చేస్తున్నాను. పూర్వం మార్చి నెల వచ్చిందంటే మన చావుకు ఉండేది. కలెక్టరు గాని, ఎమ్మెల్యే గాని ఎటు పోయినా బిందెల ప్రదర్శన ఉండేది. మరి ఇప్పుడు ఆ బిందెలు ఎటు పోయాయి? చౌటుప్పల్ పోయాయా? నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గంటే ఎలా? కాంగ్రెస్ మరియు టి.డి.పి. రాజ్యంలో ఎటు చూసినా బిందెల ప్రదర్శన ఉండేది. ఈరోజు ఆ బిందెలన్నీ మాయం అయిపోయాయి. ఈరోజు బిందెలు పట్టుకుని నకిలీగా రమ్మంటే వస్తారా? రాత్రింబవళ్లూ మన ఇంజనీర్లు కష్టపడి గుట్టలెక్కి, చెట్లెక్కి, అడవుల వెంట తిరిగి, అటవీశాఖ వారిని ఒప్పించి, పైప్‌లైన్లు వేసి అద్భుతమైన స్కీము ద్వారా బంజారా హిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఉన్న మహా మహా కోటీశ్వరులు ఏ రకమైన స్వచ్ఛమైన ట్రీటెడ్ వాటర్ తాగుతారో అదే నీరు ఆదిలాబాదులోని గోండుగూడెంలో కూడా తాగుతున్నారు. నల్గొండ జిల్లాలోని లంబాడ తండాల్లో, శాసన సభ్యులు రేగా కాంతారావుగారి ఖమ్మం జిల్లాలోని కోయ గూడెం మరియు అచ్చంపేటలో కూడా అదే నీళ్లు తాగుతున్నారు. ఒక 30 నుండి 40 గుట్టల మీద ఉన్న ప్రాంతాల్లో మాత్రం నీళ్లు రాలేదు. అక్కడ కూడా ప్రత్యేకమైన పథకం ద్వారా నీటిని అందజేస్తాము. చిల్లర రాజకీయాల కోసం రాత్రింబవళ్లు కష్టపడి పని చేసిన ఇంజనీర్లను అభినందించకపోతే వారు నర్వస్ అవుతారు. అది ధర్మం అనిపించుకోదు. అది పద్ధతి కాదు. 30 నుండి 40 ఏళ్లపరిపాలనలో మీరు చేయకపోతిరి, చేసిన వారిని పట్టుకుని అడ్డం పొడుగు మాట్లాడితే మంచిది కాదు.

కరోనా వ్యాధి వస్తే మాస్క్‌లు ఇచ్చే పరిస్థితి లేదని అంటున్నారు. ఆ వ్యాధి మన దగ్గర రానే రాలేదు. వట్టి దుష్ప్రచారాలు జరుగుతున్నాయి. ఇక్కడ కరోనా వ్యాధి రావద్దని భగవంతుని కోరుతున్నాను. రాదని విశ్వసిస్తున్నాము. తెలంగాణ శాసనసభ ద్వారా తెలంగాణ ప్రజలకు మరొక మాట కూడా చెప్తున్నాను. ఇదంతా బక్వాస్‌గా ఉంది, నేను దానికి సంబంధించిన సైంటిస్టునే అని ఒక సైంటిస్ట్ నాకు ఫోన్ చేశాడు. కరోనా వ్యాధిని గురించి ఏమీ హైరానా చెందాల్సిన అవసరం లేదు. పారాసూటమాల్ గోలి వేసుకుంటే సరిపోతుందని చెప్పాడు. ఎవరికి వస్తుందో రాదో గాని మన తెలంగాణలో మాత్రం రాదు అని మరో మాట చెప్పాడు. ఎందుకు రాదు అని నేను అడిగితే, 22 డిగ్రీల టెంపరేచర్ దాటితే ఫైర్ అయిపోతుందని ఆయన చెప్పారు. అది ఎంత ఖతర్‌నాక్ వైరస్ అయినప్పటికీ, 22 డిగ్రీల ఉష్ణోగ్రత తర్వాత అది చచ్చిపోతుంది అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 30 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది. ఇంత వేడి ఉన్న ప్రాంతంలో ఆ వ్యాధి రమ్మన్నా రాదు. ఒకవేళ వస్తే కూడా బ్రతకదు అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎక్కడా ఆ వైరస్ రాలేదు.

వైరాలో కరోనా అని పేపర్లో రాశారు. శాసన సభ్యులు రాములు నాయక్ గారు వచ్చినప్పుడు అడిగితే వట్టిదే సార్, వంద శాతం అది తప్పు ముచ్చట అని చెప్పారు. మా నియోజకవర్గంలో వైరస్ వస్తే నేను హైదరాబాదుకు ఎందుకు వస్తాను సార్ అని అన్నాడు. ఈ విధంగా ఇదంతా వాస్తవం కాదు.

సభ్యులు రాజగోపాలరెడ్డి గారు ఒక మాట అన్నారు. నిరంతర ఉచిత విద్యుత్తు సరఫరా చేయడం వలన వారికి బాధగా ఉంది. 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా రాజగోపాలరెడ్డిగారికి వద్దట. రేపటి నుండి ఆయన ఇంటికి

విద్యుత్తు బంద్ చేయిద్దాము. 24 గంటల విద్యుత్తు సరఫరా అంశంపై యావత్ ప్రపంచం పొగుడుతుంటే, రైతుల పంటలు పెరుగుతూ ఉంటే, వారికి మాత్రం వ్యతిరేక ఆలోచనలు వస్తున్నాయి. మీరు అప్పులు తెచ్చి విద్యుత్తు సరఫరా చేసి, తరువాత ఛార్జీలు పెంచుతారని అంటున్నారు. అవును పెంచుతాము. ప్రజలకు కష్టనష్టాలు చెప్పి వారితో డిబేట్ చేసి, ఇదే శాసనసభలో చర్చ చేసి, ఛార్జీలు పెంచాల్సి వస్తే ఎందుకు పెంచాల్సి వచ్చింది అనే విషయాలను ప్రజలకు చెప్తాము. ఆరేళ్లలో విద్యుత్తు ఛార్జీలు పెంచలేదు. ఆర్టీసి ఛార్జీలు గాని, విద్యుత్తు ఛార్జీలు గాని ఒకే ఒకసారి స్వల్పంగా పెంచాము. మొన్నీ మధ్య ఆర్టీసి మునిగిపోయే పరిస్థితుల్లో ఉంటే ప్రజలకు చెప్పి కొంత శాతం ఛార్జీలను పెంచాము. రేపు ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయల మొత్తం ఆర్టీసికి కేటాయించడం జరుగుతుంది. అది సరిపోకపోతే మరల ఒకటి లేక రెండు శాతం ఛార్జీలు పెంచాల్సి వస్తే పెంచుతాము. మనకు సర్వీసు చేయాలంటే ఆర్టీసి బ్రతకద్దా? ప్రజల మీద భారం వేసే విధంగా వారిని ఇబ్బంది పెట్టే విధంగా పెట్టకుండా ప్రజలతో చర్చ జరుపుతాము. సంస్థలు బ్రతకాలి, సంస్థ సేవలు మనకు కావాలి అంటే కొంత పెంచాల్సిన అవసరం ఉంది. ఛార్జీలు పెంచిన సమయంలో వాళ్లు ధర్నా చేద్దామని అనుకున్నారు. పాతకాలం మనుషులకు డిపోల ముందు కూర్చోవడం అలవాటు. ఇప్పుడు అది లేదు. సరైన పద్ధతిలో వాస్తవాలను చెప్తే ప్రజలు సహకరిస్తున్నారు.

గ్రామాలు బాగుపడాలి, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి జరగాలని, ఆదర్శ గ్రామాలు తయారు కావాలని ప్రజలు అంటున్నారు. స్థానిక స్వపరిపాలన సంస్థలు కావచ్చు, రాష్ట్ర ప్రభుత్వాలు కావచ్చు, కేంద్ర ప్రభుత్వం కావచ్చు ప్రపంచ వ్యాప్తంగా ఉండే పార్లమెంటరీ ప్రభుత్వాలు కావచ్చు ప్రజల వద్ద వసూలు చేసే పన్నుల మీదనే నడుస్తాయి. ఆ పన్నులు సబబుగా ఉండాలి. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదు. అవసరమైన మేరకు కొంత విద్యుత్తు ఛార్జీలు పెంచాల్సిన అక్కర ఉంటుంది. ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా మనకు కొంత గుర్తింపు ఉంది. పరిశ్రమలు వస్తున్నాయి. పంటలు చాలా బాగా పండుతున్నాయి. రైతులు దర్జాగా కాలు మీద కాలు వేసుకుని పంటలు పండించుకునే పరిస్థితులు ఉన్నాయి. ఎవరో వ్యక్తులు మాట్లాడిన విధంగా మేము నిరంతర ఉచిత విద్యుత్తును బంద్ చేయము. వంద శాతం 24 గంటల ఉచిత విద్యుత్తును ఈ రాష్ట్రంలో కొనసాగించి అన్ని రంగాలకు ఇస్తాము. ఆ విధమైన శక్తిని మేము తయారు చేశాము. విద్యుత్తు లేక రాష్ట్రం చిమ్మ చీకటితో గందరగోళంలో ఉన్న పరిస్థితుల్లో ఇనీసియేషన్ తీసుకుని అద్భుతంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా రాష్ట్రానికి విద్యుత్తుకు సంబంధించిన ఇబ్బందులు లేకుండా చేస్తే, యాదాద్రి పవర్ స్టేషన్ అవసరం లేదని రాజగోపాలరెడ్డి గారి అన్న అంటున్నాడు. రాజగోపాలరెడ్డిగారేమో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో విద్యుత్తు ఉందని ఉచిత సలహా ఇస్తున్నారు.

3.30 మ. యుఫోరియాలో వాళ్ల నోటికి వచ్చినట్లు వాళ్లకున్న పిచ్చి ఆలోచనలు మంచి మీద పెట్టి పిచ్చిపిచ్చి సలహాలు ఇచ్చారు తప్ప ఒక్క మాట కూడా ఉపయోగపడే మాట లేదు. పవర్ సెక్టార్‌లో 2014లో చాలా దారుణమైన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం highly stabilized positionకి వెళ్లాము. నేను దాని గురించి వివరిస్తాను. ఆ ఒక్క మాట చెప్పాల్సిన పరిస్థితి ఉన్నది. 2014వ సంవత్సరంలో 7,778మెగావాట్ల స్థాపిత విద్యుత్తు ఉంటే, ప్రస్తుతం 16,246 మెగా వాట్ల స్థాపిత విద్యుత్తు ఉన్నది. గతంలో మూడు, నాలుగు వేల మెగావాట్లు ట్రాన్స్‌మిట్ చేయలేని పరిస్థితి ఉండేది. Disproportionate distribution system అంటే టపాకాయలు పేలినట్లు ట్రాన్స్‌ఫార్మర్‌లు పేలడం, వేల సంఖ్యలో మోటర్లు కాలిపోవడం వంటివన్ని మనకు అనుభవంలో ఉన్నది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ కూడా ట్రాన్స్‌ఫార్మర్‌లు పేలడం లేదు, మోటార్లు కాలిపోవడం లేదు ప్రశాంతంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా జరుగుతున్నది.

2014వ సంవత్సరంలో దేశంలో తలసరి విద్యుత్తు విషయంలో మన రాష్ట్రం అధ్వాన్నమైన స్థితిలో ఉండేది. జాతీయ సగటు కంటే తక్కువగా ఉండేది. మనం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి ఉండేది. Today, I am proud to announce to the House that Telangana State stands

No.1 in the per capita power utilization in the country. విద్యుత్తు తలసరి వినియోగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉన్నది. ఇది నా స్టేట్‌మెంట్‌కాదు, సెంట్రల్ ఎలక్ట్రికల్ స్టేట్ అథారిటీ ఇచ్చినటువంటి స్టేట్‌మెంట్. ఇది వారు ఇచ్చినటువంటి సర్టిఫికేట్, మాకు మేము ఇచ్చుకున్న సర్టిఫికేట్ కాదు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం జాతీయ సగటు కంటే చాలా ఎక్కువగా ఉన్నది. రాష్ట్రం ఏర్పడిన నాడు పవర్ యూజ్ పర్ యానమ్ 1356 యూనిట్ల పర్‌క్యాపిటా ఉండేది, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం పర్‌క్యాపిటా 1896 యూనిట్లు, జాతీయ సగటు 1100 యూనిట్లు ఉంటే, తెలంగాణ రాష్ట్రం దాదాపు 1800 యూనిట్లు ఉన్నది. రాష్ట్ర సగటు కంటే, జాతీయ సగటు 700 యూనిట్లు తక్కువగా ఉన్నది. అది తెలంగాణ రాష్ట్రంలో మనం సాధించిన ఘనకార్యం. 24గంటల కరెంట్ మాకు వద్దు, జనరేషన్ స్టేషన్లు పెట్టవద్దు అని వాళ్లకు ఆలోచన సక్రమంగా లేక దాని ప్రకారంగా మేము చేయాలని మాట్లాడుతున్నారు. ఎన్నో రంగాలలో తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించింది. నేను షార్ట్‌గా చెప్పి ముగిస్తాను. ఒక రకమైన మూర్ఖధోరణిలో ఉండే వారికి చెవిటివాని ముందు శంఖం ఊదినా లాభం లేదు అన్నట్లు వాళ్లు మేము అననివి అన్నట్లుగా చెబుతుంటారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయం ఇప్పుడు నేను ఎక్కువగా చెప్పదలచుకోలేదు. ఎందుకంటే బడ్జెట్‌లో హౌసింగ్ కోసం ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నం చేస్తున్నది, మేము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ఏ విధంగా నిలబెట్టుకోగలుగుతున్నాము అనే విషయాలు బడ్జెట్‌లో వస్తాయి కాబట్టి I am not going into those details.

ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని చెప్పామంటున్నారు. మేము మా జీవితంలో ఆ మాట అనలేదు. Conceptually wrong, ఇదే శాసనసభలో ఇదే స్థానంలో నేను నిలబడి చెప్పాను. యువకులను తప్పుదారి పట్టించకండి. ప్రభుత్వంలో అన్ని ఉద్యోగాలు లేవు. ప్రభుత్వం అన్ని ఉద్యోగాలను ఇవ్వజాలదు. It is a hard reality.

میں اکبر صاحب سے ایک بات پوچھنا چاہتا ہوں کہ یہ دھندا کب تک چلے گا؟ کب تک ہم لوگ بے روزگار نوجوانوں کو دھوکہ دیتے رہیں گے؟ سیاست میں یہ کیا دھوکہ بازی ہے؟ مجھ میں نہیں آتا۔ وہ حکومت میں ہوں تو ایک بات کرتے ہیں اور اپوزیشن میں ہوں تو دوسری بات کرتے ہیں۔ یہ کیا دھندا ہے؟ کانگریس اور تلگودیشم یہاں ساٹھ سال تک حکومت کیے ہیں۔ انہوں نے کتنے لوگوں کو سرکاری ملازمت دی؟ کیا ان لوگوں نے دی اور ہم نے برخواست کردیا؟ یہ بات مجھ میں نہیں آتی۔

60 సంవత్సరాల కాంగ్రెస్, టిడిపి పరిపాలనలో ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారు. How much you have given? Come on. Give me answer. Come up for a debate.

کب تک لوگوں کو دھوکہ دیتے رہیں گے؟ کب تک جھوٹی باتیں بولتے رہیں گے؟ آج ہندوستان میں یا کسی اور ملک میں سرکاری نوکریاں زیادہ ہیں یا خانگی نوکریاں زیادہ ہیں؟ آج ہمارے شہر حیدرآباد کی حالت کیا ہے؟ شہر حیدرآباد میں سرکاری ملازم کتنے ہیں اور خانگی ملازم کتنے ہیں؟ اس کا فیصد بھی ہم معلوم کرنے کی کوشش نہیں کرتے۔

ప్రభుత్వ ఉద్యోగులు కొన్ని వేల మంది ఉంటే, కొన్ని లక్షలలో ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారు. హైదరాబాదులోని ఐ.టి. ఇండస్ట్రీలో దాదాపు 7లక్షల మంది ప్రైవేటు ఉద్యోగులు పని చేస్తున్నారు. దానికి అనుసరించుకుని ఇంకా చాలా ఉంటాయి. హైదరాబాదు చుట్టూ ఉండే పరిశ్రమలలో దాదాపు 8 లక్షల మంది పని చేస్తున్నారు. హైదరాబాదు నగరం మరియు దాని చుట్టూ విస్తరించుకున్నటువంటి హౌస్‌బిల్డింగ్ యాక్టివిటీలో 15 లక్షల మంది పని చేస్తున్నారు. దాదాపు 20 లక్షల నుంచి 30 లక్షల మంది ప్రైవేటు రంగంలో హైదరాబాదు నగరం చుట్టూ మన కళ్ల ముందు పని చేస్తుంటే దాన్ని మరచిపోయి ప్రతిపక్ష పార్టీ వారు అధికారంలో ఉన్నప్పుడు ఇంటికి ఒక ఉద్యోగం ఇచ్చారా? 40 సంవత్సరాలు మీరు ఏమీ చేయలేదు, మమ్మల్ని ఇప్పుడు అంటున్నారు. ఇది ఏమి అన్యాయం? ఎన్ని రోజులు ప్రజలను మోసం చేస్తారు? ఇటువంటి సత్యదూరమైన, యువతను పెడదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మేము ఓడిపోతాం మళ్లీ

వీళ్లు అధికారంలోకి వస్తే అప్పుడు వాళ్లు ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తారా? ఇండియాలో పాలిటిక్స్‌లో ఒక విచిత్రమైన కల్చర్‌ను డెవలప్ చేశారు. ఎక్కడోఒక చోట బద్దలు కావాలి. మనం కూడా అపోజిషన్‌లో ఉన్నాము. అధికారంలో ఒక పార్టీ, అపోజిషన్‌లో ఒక పార్టీ ఉంటుంది. బస్ చార్జీలు పెంచాలని అనుకుంటే అపోజిషన్ పార్టీ వారు తెల్లారక ముందే ఉదయం నాలుగు గంటలకు వెళ్లి డిపో వద్ద కూర్చుంటారు. వచ్చే టర్మ్‌లో అపోజిషన్ పార్టీ అధికారంలోకి వస్తే ఒక్క పార్టీ వారు అయినా బస్ చార్జీలను తక్కువ చేశారా? అటువంటి ఉదాహరణ చరిత్రలో ఉన్నదా? వాళ్లు చూపిస్తారా? ఇదేమి ధోకా, అపోజిషన్‌లో ఉన్నప్పుడు నేను కూడా కర్మ బాగోలేక వెళ్లి కూర్చున్నాను. మీరు కూడా టిడిపి పార్టీలో ఉన్నప్పుడు కూర్చున్నారు. ఎంత కాలం ఈ ధోకా అనేది నాకు అర్థం కాదు. ఇది ఆత్మ వంచన, ప్రజా వంచన. రాజకీయాలలో దీన్ని healthy practice అని అనరు. ప్రజలకు వాస్తవాలు చెప్పకుండా గోల్‌మాల్ చేస్తే వచ్చేదేమిటి? ప్రభుత్వం ఇవ్వలేని ఉద్యోగాలను ఇస్తామని భ్రమించి ఎందుకు చెప్పాలి? పొరపాటున కూడా నేను చెప్పలేదు. తెలంగాణ ఉద్యమ సందర్భంలో కూడా పొరపాటున నాకు తెలుసు కాబట్టి ఇంటికి ఒక ఉద్యోగం వస్తుందని నేను చెప్పలేదు. ఒక్క మాటను మాత్రం వంద శాతం చెప్పాను. ఇతర ప్రాంతీయులు మన హక్కులను, మన ఉద్యోగాలను హరించారు కాబట్టి మన రాష్ట్రం మనకు వస్తే లక్షమందికి ఉద్యోగాలు దొరికితే లక్షకుటుంబాలు బాగుపడుతాయని ఘంటాపథంగా వేదికలు ఎక్కి చెప్పాను. ఇప్పటికే సుమారు 50 వేల నుంచి 60వేల మందికి ఉద్యోగాలు దొరికాయి. ఇంకా కొన్ని ప్రాసెస్‌లో ఉన్నాయి. వంద శాతం దొరుకుతాయి. అసత్యాలు మేము ఎందుకు చెబుతాము. పోలీసులకు సంబంధించి 80వేల మందికి ఉద్యోగాలు దొరికాయి. ఇటీవల 25వేల మంది పోలీసులను రిక్రూట్ చేశారు. వాటన్నింటిని కలిపితే సుమారు 80 వేల నుంచి 85వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. I will submit the list to the House. ఈ విధంగా వాస్తవాలు చెప్పాలి కానీ అసత్యాలు చెప్పి అనవసరంగా లేని విషయాలను చెప్పి మీరు ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని అన్నామని ప్రతిపక్షాలు అంటున్నారు. మేము అసలు ఆ మాటను అనలేదు. ఆ విషయం మా మానిఫెస్టోలో ఉన్నదా? మేము వాగ్దానం చేశామా? మా స్పీచ్ ఉన్నదా? మీరే జూటా మాటలు చెప్పారు మేము చెప్పలేదు. ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామన్నారని అంటున్నారు. ఎవరు చెప్పారు? మూసిని మురికి చేశామని అంటున్నారు. మూసీని మురికి మేము చేశామా? దాని మీద స్టేకి వెళతారు.

موسیٰ ندی کی صفائی کے لئے ہم بہت اچھا پروگرام لا رہے ہیں۔ ہو سکتا ہے کہ کل وزیر فینانس اپنے بجٹ میں پیش بھی کریں۔ شہر حیدرآباد کی ترقی کے لئے اور موسیٰ ندی کی صفائی کے لئے کیا کیا کرنا ہے، کل وزیر فینانس بتائیں گے۔ کل سب کچھ ایوان کے سامنے آجائے گا۔

3.40 م. Yes, we are very firm and I am promising to the people of Hyderabad that before the end of this term, we will present you clean fresh water Musi. It is a great presentation to the people. Yes, we will do it, we will achieve it. 100% we will achieve it. We will do our best. By the grace of Almighty, we will achieve that.

వారు ఏ ఒక్కటి కూడా వాస్తవం చెప్పింది లేదు. అన్ని ఒట్టి గోల్‌మాల్ విషయాలు, పూర్తి సత్యదూరమైన విషయాలు. జరుగుతున్న దానిని జరగనట్లు చెబుతున్నారు. గొంతు పెంచి మాట్లాడితే నిజం మాట్లాడినట్లు కాదు. ఇంకో విషయం కూడా నేను కుండలు బద్దలు కొట్టినట్లు చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. టీఆర్ఎస్ పార్టీకి చెందిన 88 మంది గెలవడం జరిగింది. ఈ మధ్యకాలంలో హుజూర్‌నగర్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో కూడా గెలిచాం. 89 శాసనసభ్యులు గెలవడం జరిగింది. నామినెటెడ్ ఎంఎల్ఏగా స్టీఫెన్‌సన్ గారు ఒక్కరు ఉన్నారు. 120లో మొత్తం 90 ఎంఎల్ఏలు మేమే ఉన్నాము. కొంతమంది కాంగ్రెస్ పార్టీలో గెలిచిన మిత్రులు ఎన్నికలు జరిగిన కొన్ని రోజులకు వచ్చి, మేము కూడా మీతో కలిసి పనిచేస్తామని చెప్పారు. ప్రారంభంలోనే మేము నిరాకరించాం. సారీ, మీరు మాతో కలిసి పనిచేస్తే, ఇబ్బంది ఎదురవుతుంది, మాకు ప్రజలు ఇంత గొప్ప విజయాన్ని ఇచ్చారు, మామీద లేనిపోని బదనాములు వస్తాయి, ఇంత

గెలిచి మేము చిల్లర విమర్శలకు గురి కాదల్చుకోలేదు అని వారిని తీసుకోలేదు. కాని మేము పని చేయాలనుకుంటున్నాం సార్ అని వారు అన్నారు. ఒకరిద్దరు మిత్రులు ఇండిపెండెంట్‌గా గెలిచారు. వారికి నేను చెప్పాను. Yes, you have independently won, you can come అని చెబితే ఇద్దరు వచ్చారు. కాని కాంగ్రెస్ వారు మా పార్టీ మంత్రి గారి వద్దకు వస్తే అవసరం లేదని నేను ప్రారంభంలోనే నిరాకరించాను. నేను స్పష్టంగా చెప్పాను.

రాజ్యాంగబద్ధంగా, చట్ట బద్ధంగా ఒక అవకాశం ఉంది. 2/3వ వంతు సభ్యులు గనుక నిర్ణయం తీసుకుని వస్తే, అప్పుడు ఏ సమస్య ఉండదు, రాజ్యాంగబద్ధమైన చిక్కులు ఉండవు, అప్పుడు స్పీకర్ గారు కూడా నిర్ణయం తీసుకోగలుగుతారు, మాకు కూడా విమర్శలు ఉండవని చెప్పాను. చాలా సమయం తీసుకుని వారు 2/3వ వంతు సభ్యులుగా ఏర్పడి వచ్చారు. తమరికే పిటిషన్ పెట్టుకుంటే, తమరు ఆమోదించారు. 2/3వ వంతు సభ్యులు వచ్చి మెర్జ్ అయ్యారు. మా పార్టీలో కలవలేదు. పూర్తిగా విలీనమై పోయారు. తమరు ఆదేశాలు ఇచ్చి, వారికోసం సీట్‌లు కూడా కేటాయించారు. దానిమీద కోర్టుకు వెళితే, కోర్టు కూడా వారి వాదన చెల్లదని చెప్పింది. అయిపోయిన దానిని పట్టుకుని, మీరు ఎట్లా చేశారని అంటున్నారు. మీకు చేత కాకనే మీ పార్టీని పట్టి ఉంచుకునే దమ్ము లేక కాపాడుకోలేకపోయారు. భారతదేశంలో ఏ పార్టీ అయిన చీలి వస్తే మేము చేర్చుకోమని చెబుతారా?

ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వ నిన్న గాకమొన్న రాజ్యసభలో నలుగురు ఆంధ్రప్రదేశ్ టిడిపి సభ్యులను ఉన్నఫళంగా మింగేసింది. పాలిటిక్స్‌లో, రాజ్యాంగంలో 2/3వ వంతు అనే నిబంధన ఎందుకు పెట్టారు? రాజస్థాన్ కాంగ్రెస్ పార్టీ కూడా అదే పని చేసింది. వారిని ఎలా కలుపుకున్నారు? వారు చెప్పినట్లుగా ఇద్దరినో, ముగ్గురినో కలుపుకుంటే తప్పు. వారి వచ్చేది ఉంటే రాజీనామా చేసి రావాలి. మళ్లీ ఇక్కడ గెలవాలి. When they come in two thirds, Constitution of India facilitates the same. దానిమీదనే తమరు నిర్ణయం తీసుకున్నారు.

గత సమావేశంలో కూడా నేను చెప్పాను. తమరి నిర్ణయాన్ని కూడా ధిక్కరించే అధికారం మాకు లేదు. ఎలా పడితే అలా మాట్లాడే అధికారం లేదు. తమరు గౌరవప్రదంగా ఓపిక పడుతున్నారు కాని కరెక్ట్ కాదు. కాబట్టి ఆ సభ్యుడి మీద allegation కూడా పరిశీలించాలని తమరిని కోరుతున్నాను. మాటి మాటికి ధిక్కరించేది. రేపు అతన్ని expel చేస్తే కూడా, ఎందుకు చేశామో చెప్పవలసిన బాధ్యత మాకు ఉంటుంది కాబట్టి ఈ విషయాన్ని తమరు పరిగణనలోకి తీసుకోవాలని అలాగే శాసనమండలి కార్యదర్శి గారు కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. Today, he is on record. మేము ఇచ్చలేదు అధ్యక్షా. We didn't do that. రాజ్యాంగ బద్ధంగా 2/3వ వంతు సభ్యుల హక్కు కాబట్టి వాళ్లు భాజాపా చేరుతామని వచ్చారు, మెర్జ్ కావడానికి తమరు ఆదేశాలిచ్చారు. అది ఎప్పుడో గతించిన గతం. దానిని పట్టుకుని వాళ్లు మాట్లాడుతున్నారు.

ఎవరూ, ఎటువంటి పిచ్చి మాటలు మాట్లాడినా మేము కేర్ చేయదలచుకోలేదు. వందకు వంద శాతం మా పద్ధతుల్లో మేము వెళతాం. చౌటుప్పల్ పరిధిలో కాలుష్య పరిశ్రమలు మేము తీసుకువచ్చామా? మా పార్టీ ఎంఎల్‌సి కర్నె ప్రభాకర్ గారు, మిగతా సభ్యులు అక్కడ పరిశ్రమల వల్ల వెలువడే కాలుష్యానికి వ్యతిరేకంగా ధర్నాలు చేసి, కొట్లాడటం జరిగింది. తెలంగాణకు సంబంధించింది కాబట్టి మేము కూడా వెళ్లి కొట్లాడటం జరిగింది. ఈ మధ్యన కొన్ని పరిశ్రమలకు అనుమతులు ఇచ్చి, చాలా సీరియస్‌గా మేము చర్యలు తీసుకుంటూ ఉన్నాం. కొన్ని ప్రత్యేకమైనవి తప్ప, 90 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వవలసిందే అని చెప్పి, దానికి ఆదేశాలు కూడా ఇచ్చాం. ఇప్పుడు లిఖిత పూర్వకంగా కూడా ఆదేశాలు ఇచ్చి, వాళ్లకు ఆర్డర్లు జారీ చేస్తాం. ఈ మధ్య మేము ఫార్మా సిటీ అని చెప్పాం, అలాగే కొన్ని ఫార్మా ఇండస్ట్రీలకు అనుమతులు ఇస్తున్నాం. ఆ అనుమతులు మునుపటి లాగ గుడ్డిగా మీలాగ ఇవ్వడం లేదు. అవినీతికి పాల్పడి ఇవ్వడం లేదు. ఎందుకంటే మాకు అవసరం లేదు కాబట్టి. మేము కచ్చితంగా Zero Liquid Based ఇండస్ట్రీకి పోతున్నాం.

Effluent Treatment Plants ఏర్పాటు చేసే అంశాన్ని చాలా కఠినంగా అమలుపరుస్తున్నాం.

అక్కడ ఫార్మా ఇండస్ట్రీస్ ఎలా ఉన్నాయో చూసి రమ్మని, నేను అధికారుల బృందాన్ని అమెరికా, యూరప్ దేశాలకు పంపడం జరిగింది. In line with them మనం కూడా ఏర్పాటు చేసుకుందామని చెప్పడం జరిగింది. After taking all due care only we are giving permissions. ఆ విధంగా ప్రభుత్వం ఇవ్వడం లేదు. పాతవి ఒక 22 ఉన్నాయి. వాటి మంచి చెడుల గురించి ఆలోచించి, తప్పకుండా దానిని పూర్తి చేస్తాం. వాళ్లు ఎటు పడితే అటు మాట్లాడతారు. ఇటువంటి వ్యక్తులు రాజకీయాలలో ఉండటం కరెక్ట్ కాదు. అందుకు తగిన శిక్ష పడవలసిందే, వారికి గుణపాఠం కావాల్సిందే.

ఎంఎల్ఏల క్యాంపు కార్యాలయాల నిర్మాణాన్ని భారతదేశంలో ఎవరైనా ఏర్పాటు చేశారా అధ్యక్షా? పోయిన టర్మ్‌లో నేనే ఆలోచన చేసి, ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. నిన్న బీఏసిలో నేను, అక్బరుద్దీన్ ఒవైసీ గారు ఎంఎల్‌లకు సరైన గౌరవం లభించేలా చూడాలని తమరిని ప్రొటోకాల్ మీటింగ్ ఏర్పాటు చేసి, చీఫ్ సెక్రటరీ అందరిని పిలిచి ఆదేశాలు జారీ చేయమని తమరిని కోరడం జరిగింది. శాసన సభ్యులకు గౌరవం ఉండాలని నేనే చెప్పాను.

శాసన సభ్యులకు వారి నియోజవర్గంలో వాళ్ల రెసిడెన్స్ కమ్ ఆఫీస్ ఉండాలని ఆకాంక్షించి, మొట్టమొదలు ఆ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. అందులో 15 హైదరాబాద్ నియోజకవర్గాలు మినహాయిస్తే, ఇక్కడ స్థలాలు చూడాలి, కాంపిటీషన్ ఉందని చెప్పారు. ఎంఎల్ఏలు స్థలాలు గనుక చూపిస్తే, అక్కడ కూడా మొదలు పెడతారు. మొత్తం 104 నియోజక వర్గాలకు ఇప్పటికే అనుమతులు ఇవ్వడం జరిగింది. పూర్తయిన 82 చోట్ల ఆ భవనాలను గౌరవ సభ్యులు వాడుతున్నారు. 14 చోట్ల చివరి దశలో ఉన్నాయి. వాటితో 96 పూర్తవుతాయి. ఒక 8 చోట్ల మాత్రం స్థలం వివాదాల్లో ఉన్నాయి. నాకు బాగా గుర్తుంది. జీవన్‌రెడ్డి గారి ఆర్మూరు నియోజకవర్గంలో వేరే స్థలం అడిగారు కాని కాలేదు. నేనే కల్పించుకుని చెబితే ఆ సమస్య పరిష్కారమయింది. ఇప్పుడు దానిని కడుతున్నారు. శ్రీనివాస్ గౌడ్ గారి మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో కూడా వారు కోరింది ఒకటి చూపించింది ఒకటి. ఆ వివాదం ఇప్పుడు పరిష్కరించబడింది. ఇలా 8 మాత్రమే స్థల వివాదాల వల్ల ఆగిపోయాయి. అవి కూడా ఆల్‌మోస్ట్ అయిపోయాయి.

ఆయన ఏమి మాట్లాతున్నాడు అధ్యక్షా. అసలు భవనం పూర్తయి పోయింది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు ఒత్తిడి చేసి, అదనపు నిర్మాణాల కొరకు ఇంకో రూ.90 లక్షలు కావాలని ఆర్ అండ్ బి వాళ్లకు ప్రతిపాదన పంపించారు. అది పరిశీలనలో ఉంది. మొదట్లో మిగతా భవనాల మాదిరిగానే ఆ భవనానికి కూడా సమానమైన బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది. భవనం పూర్తయినా దానిని ఆయన ఉపయోగించుకోవడం లేదు. ఆర్ అండ్ బి బిల్స్ చెల్లించడం లేదని అంటున్నారు, వారు బిల్స్ ఇస్తే ఈయన రాజీనామా చేస్తారా? ప్రస్తుతం ఆర్ అండ్ బి వారి ద్వారా రూ.600 కోట్ల పనులు జరుగుతున్నాయి. దానికి ఏమి సమాధానం చెబుతారు? శాసనసభ అని ఇష్టం వచ్చినట్లు ఏది పడితే అది మాట్లాడుతారా? అలా మాట్లాడకుండా ఒక కొత్త రూల్ తీసుకురావాలి. మాట్లాడాలి కాని, ఏది పడితే అది మాట్లాడటం కరెక్ట్ కాదు. These kind of sweeping remarks are not correct Sir. I am very sorry. అలా అయితే కష్టపడి పనిచేసే ప్రభుత్వాలు ఏమనుకోవాలి? వాళ్లు ఏది పడితే అది ఆరోపించవచ్చునా? ఇది శాసనసభ కాబట్టి ఫ్రీడమ్ ఉంటుందంటే, దానికి కూడా ఒక హద్దు, ఒక పద్ధతి, ఒక ఫ్రేమ్ వర్క్ ఉండాలి. I request the entire House that this is the high time to think on those lines.

నేను మొదటి రోజు నుండి చెబుతున్నాను. సింగపూర్‌లో కొన్ని చట్టాలు ఉన్నాయి. అలిగేషన్ చేయవచ్చు. కాని ప్రూవ్ చేయాలి. 'Prove or Perish' అనే ఒక చట్టం ఉంది. దాని గురించి మనం కూడా ఆలోచన చేయవలసిన అవసరముంది. కాని మన పరిధిలో ఉందో, లేదో నాకు తెలియదు. దయచేసి ఎవరిని పడితే వారిని నిందించే పద్ధతి

మంచి కాదు. ఎక్కడనో ఒక చోట చరమగీతం రావాలి. దయచేసి ఆ విషయంలో తమరు ఆలోచించాలని నేను కోరుతున్నాను. ఈ విధంగా మాట్లాడటం రాష్ట్రానికి గాని, ఎవరికీ కూడా మంచిది కాదు.

3.50 మ. | తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి చాలా విషయాల్లో అనేక ప్రైజ్‌లు వచ్చాయి. సుస్థిరాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అద్భుతంగా ఉందని నీతీ ఆయోగ్ ప్రశంసించింది. 2004-2014వ సంవత్సరం వరకు గత ప్రభుత్వాల పరిపాలనలో మూలధన వ్యయం కింద తెలంగాణలో వారు ఖర్చు పెట్టినది 59వేల కోట్ల రూపాయలు, కానీ గత అయిదు సంవత్సరాల కాలంలో మూలధన వ్యయం మీద పెట్టిన ఖర్చు ఒక లక్ష అరవైవేల కోట్ల రూపాయలు. అది తెలంగాణ పార్టీకు, కాంగ్రెస్ పార్టీకి ఉన్న తేడా. ఇది కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా వారు చెప్పిన లెక్క అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఏ సభ్యుడైనా లేదా పీఏసీ కమిటీ వారు కాగ్ ఆడిట్ రిపోర్ట్స్ కావాలంటే శాసన సభ కార్యదర్శి వద్ద నుంచి తీసుకుని చూడవచ్చని మనవి చేస్తున్నాను. The capital expenditure incurred in Telangana State has increased manifold and it is accounted for Rs.1,60,000 crores during the last five years, whereas it was only Rs.59,000 crores in the last ten years of Congress Rule. It is a fact audited by the C & A.G. It is not my story. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు Gross State Domestic Produce నాలుగు లక్షల కోట్ల రూపాయలు మాత్రమే ఉండేది. ఈరోజు అది ఎనిమిది లక్షల యాభై వేల కోట్ల రూపాయలకు చేరువలో ఉంది. ప్రస్తుత 2020-2021 సంవత్సర అంచనా ప్రకారం తొమ్మిది లక్షల యాభైవేల కోట్ల రూపాయలకు పోబోతుంది. ఇది కూడా కాగ్ లెక్క, కేంద్ర ఆర్థికశాఖ యొక్క లెక్క. This figure can be verified by anybody.

వ్యవసాయం, ఇరిగేషన్ సెక్టార్‌ను గత ప్రభుత్వాలు ఏ విధంగా నాశనం పట్టించాయే అందరికి తెలుసు. సమైఖ్య పాలకులకు వీరు ఏ విధంగా తాళాలు కొట్టుకుంటు కూర్చున్న సంగతి అందరికీ తెలుసు. కుక, జనం వారికి ఓట్లు వేయడం లేదు. తెలంగాణ విభజన విషయం ఎవరు ఏ విధంగా వ్యవహరించారు ప్రజలకు స్పష్టంగా తెలుసు. చెరువులు పునరుద్ధరించడం వీరికి అసలు ఇష్టం లేదు. సమైఖ్య పాలకులు నాశనం చేస్తుంటే సన్యాసుల్లా నోరు మూసుకుని కూర్చున్నారు తప్పా, నియోజకవర్గ అభివృద్ధికి పది రూపాయలు అడిగిన పాపానా పోలేదు. ఈ రోజు మిషన్ కాకతీయ కార్యక్రమం క్రింద పదిహేను లక్షల ఎకరాలు అదనపు ఆయకట్టు వస్తోంది. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఇరవై లక్షల ఎకరాలు ఆయకట్టు వస్తుంది. తద్వారా అద్భుతమైన పంటలు పండుతున్నాయి. పంటలు 123.5శాతం పెరిగాయి. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా అద్భుతం తెలంగాణ రాష్ట్రంలో జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ యాసంగిలో 38,19,419ఎకరాల వరి సాగు అవుతోంది. ఇది చాలా పెద్ద రికార్డుగా నేను భావిస్తున్నాను. 2014-2015వ సంవత్సరంలో 12లక్షల ఎకరాలు సాగు అయ్యింది. 2015లో కరువు వస్తే ఎడు లక్షల ఎకరాలకు కుదించుకుపోయింది. 24 గంటలు కరెంటు ఇవ్వకూడదని అంటున్నారు. 24 గంటలు విద్యుతు సదుపాయం లేకపోతే అంత పంట ఎలా సాగు చేయాలి. వీరి ప్రభుత్వ హయాంలో ఇవ్వడం వీరికి చాతకాలేదు. వరి పంట పండించకూడదనే తప్పుడు ప్రచారం చేశారు. అది కరెక్టు కాదని నిన్న వ్యవసాయశాఖ మంత్రిగారు చెప్పారు. రాష్ట్రంలో అధిక వరి దిగుబడి వచ్చేదే ఈ సంవత్సరం. 40 లక్షల ఎకరాల పై చిలుకు వరి పంట వర్షాకాలం పంటలో సాగు చేశారు. ప్రస్తుతం 38లక్షల 19వేల ఎకరాలు సాగవుతోంది. మొత్తం 72 లక్షల ఎకరాల వరకు సాగవుతావుంది. ఎన్ని ఎకరాలు పంట సాగు చేస్తున్నారనే విషయం గురించి తమరి ఆఫీసుకు కూడా ఫోన్ చేసి తెలుసుకున్నారు. తమరు కూడా రైతే కాబట్టి. నేను చెప్పిన లెక్కలో వ్యత్యాసం వచ్చినా కూడా తెలంగాణ వానాకాలం, యాసంగి రెండు పంటలు కలిపి వచ్చే వరి ధాన్యం దిగుబడి రెండు వందల ఇరవై అయిదు లక్షల టన్నుల పంట పండుతుంది. వరి కొనుగోలు చేయరు, గిట్టుబాటు ధర రాదు అనే అపోహను రైతులలో సృష్టించారు. దానిని నుంచి

రైతులు బయట పడాలని ఈ సభ ద్వారా రైతులకు తమరి ద్వారా మనవి చేస్తున్నాను. బ్రహ్మాండంగా కొనుగోలు చేస్తారు. ఎలా అంటే తెలంగాణ రాష్ట్రంలో Domestic Consumption వంద లక్షల టన్నులు మనమే తింటాము. 65లక్షల టన్నుల బియ్యం తింటాము. లక్ష టన్నుల వరి ధాన్యాన్ని గిర్నీకి వేస్తే ధాన్యం యొక్క రకాన్ని బట్టి 65-67 టన్నుల బియ్యం వస్తోంది. మిగిలిన 125లక్షల టన్నులను తీసుకోవడానికి ఎఫ్‌సీఐ సిద్ధంగా ఉంది. ఇది కాకుండా మన తెలంగాణ రాష్ట్రంలో రెండువేల పై చిలుకు రైస్ మిల్లులు ఉన్నాయి. వారికి అవసరమైన ప్రోత్సాహకాలు అందించి, ఎక్స్‌పోర్ట్ పర్మిట్లు ఇచ్చి వారిని కూడా ఒక ఇన్స్ట్రుమెంట్‌లాగా మనం వాడే అవసరం ఉంది. మన రైతాంగానికి గిట్టుబాటు ధర రావాలి కాబట్టి, మన రైతాంగం పండించిన పంట కొనుగోలు కావాలి కాబట్టి ఇది జరగాలి. తెలంగాణ రాష్ట్రంలో ఇసుక పొలాలు, నల్ల రేగడి, ఎర్ర రేగడి, తేలికపాటి నేలలు, ఇలా నాలుగైదు రకాల నేలలు మంచి పంటలు పండే భూములు ఉన్నాయి. మనం సన్న బియ్యం తక్కువ పండిస్తున్నాము. ఎందుకంటే ఇంతకు ముందు మన తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పండించాలంటే సరైనా సమయానికి కరెంట్ వస్తుందో రాదో, సరైనా సమయానికి నీళ్లు వస్తాయో రావో అనే బాధలు ఉండేవి. మొన్న నేనే గౌరవ మంత్రి ఈటల రాజేందర్ గారు కలిసి ప్రయాణం చేస్తుంటే వారు అన్న ఈసారి రోహిణి కార్తెలో నారు బోసుడేనా అని అడిగితే, ఖచ్చితంగా ఈ సారి రోహిణ కార్తెలో నారు బోయాల్సిందే, నాటు వేయాల్సిందే అని చెప్పాను.

అదే విధంగా కాకతీయ కాలువ వరంగల్, కరీంనగర్, సూర్యాపేట జిల్లా కొదాడ వరకు 120 రోజుల నుంచి నిరంతరం నీళ్లు పారుతున్నాయి. ఇది చరిత్రలో మొట్టమొదటిది. ఇంతకు ముందు గద్వాల్ శాసన సభ్యులు రెండు రోజులు నీళ్లు కావాలి అని, దేవరకద్ర శాసన సభ్యులు ఒక్క రెండు రోజులు కావాలని, కొల్లాపూర్ శాసన సభ్యులు గోపాల దిన్నె నింపితే మాకు నీళ్లు వస్తాయని, గౌరవ మంత్రి నిరంజన్ రెడ్డిగారు చెప్పారు. ఇప్పుడు వాటన్నింటిని నింపుతున్నాము. ఎందుకంటే కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి అయినాయి కాబట్టి నీటి లభ్యత ఉంది కాబట్టి పంటలు పండుతున్నాయి. అదేవిధంగా కాళేశ్వరం పూరైంది కాబట్టి వంద శాతం నీళ్లు పారుతున్నాయి. రాబోయే వారం పదిరోజుల్లో సిద్ధిపేట జిల్లాకు గోదావరి జలాలు ముద్దాడబోతున్నాయి. దానికై ముమ్మర ఏర్పాటు ఆ శాఖ వారు చేస్తున్నారు.

అదేవిధంగా ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టుగానీ, వరంగల్ చివరి దశలో ఉన్న దేవాదుల ప్రాజెక్టులన్నీ పూర్తవుతాయి. పూరైన తరువాత ఈ రోజు మన కండ్ల ముందు వరి సాగు లెక్క 78 లక్షల ఎకరాలు, రేపటి నాడు అది కాస్త 88 కావచ్చు, 98 లక్షల ఎకరాలు కూడా కావచ్చు. కోటి ఎకరాలైతే I am happy. కోటి ఎకరాలల్లో పండే వరిని ఏ విధంగా వాడుకోవాలో, ఏ విధంగా అమ్ముకోవాలనే దానికి మనం కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. మన స్థానిక అవసరాలకే కాకుండా దేశ వ్యాప్తంగా కూడా సన్న రకాల వరి ధాన్యానికి చాలా డిమాండ్ ఉంది. రైతు సోదరులకు తమరి ద్వారా మనవి చేస్తున్నాను. అందులో తెలంగాణ సన్న రకాల చాలా డిమాండ్ ఉంది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటి, రాజేంద్రనగర్ వారు మరో కొత్త వరి వంగడాన్ని రూపకల్పన చేశారు. సోనా వెరైటీ అనే ఒక సన్న బియ్యాన్ని తయారు చేశారు. అది చాలా షుగర్ ఫ్రీ రైస్. షుగర్ వ్యాధిగ్రస్తులు కూడా మంచిగా తినేయవచ్చు. కాబట్టి ఈ విషయాలన్నీ రైతు సోదరులకు తెలియచేసి విరివిరిగా సన్న రకాలను ఎక్కువగా పండించే విధంగా చేయాలని గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. రాబోయే జూన్ నెల వరకు రైతాంగానికి సిద్ధం చేసినట్లైతే అద్భుతంగా అభివృద్ధిని సాధించవచ్చని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

4.00 సా. మేము ఈ పనుల్లో ఉన్నాం. ఎవరు ఏమి అరిచినా, ఏడ్చినా, శాపాలు పెట్టినా మేము పట్టించుకోదలచుకోలేదు. ప్రజలు మాకు ఆల్‌రెడీ క్లియర్‌గా ఆ సందేశం ఇస్తున్నారు. ఏ సన్నాసి అరచినా మీరు

పట్టించుకోనక్కర్లేదు, మీకేమీ బాధ లేదు, మీ పనులు మీరు చేసుకోండని చెబుతున్నారు. ఎలక్షన్స్ తర్వాత ఎలక్షన్స్ జరిగినపుడు ప్రజలు మాకు ఆ మెస్సేజ్ ఇచ్చారు. ఈ అరుపులకు, పెడబొబ్బలకు, పిచ్చి కూతలకు మేము ఆగిపోయే వాళ్లం కాదు. ఎవరేమి చేసినా స్థిర సంకల్పంతో మన అభివృద్ధి కొనసాగుతూనే ఉంటుంది, మా పని కొనసాగుతుంటుంది. ఖచ్చితంగా 24 గంటలు రైతుకు ఉచిత కరెంటు ఇస్తాం, రైతుబంధు పథకాన్ని కొనసాగిస్తాం, రైతులు పండించే ప్రతి గింజనూ కొంటాం, రైతును రాజు చేసేదాకా నిద్రపోమని మనవి చేస్తున్నాను. రైతులకు దుఃఖం, బాధ కలిగిస్తున్నటువంటి, ఇప్పుడు దుర్మార్గంగా ఉన్న రెవెన్యూ చట్టాన్ని ఖచ్చితంగా మారుస్తాం, కొత్త చట్టం తెస్తాం. రైతులకు ఇబ్బంది కాకుండా చేస్తామని మనవి చేస్తున్నాను. ఈ అరుపులు, పెడబొబ్బలను లెక్కబెట్టదలచుకోలేదు. నూరు శాతం యధేచ్ఛగా, మంచిగా మా తెలంగాణ రైతులు అద్భుతంగా పని చేసుకోవచ్చని మనవి చేస్తున్నాను.

మంచినీటి సరఫరా గురించి నేను చెప్పనవసరం లేదు. మిషన్ భగీరథ గురించి ఇంతకు ముందే చెప్పాను. తెలంగాణలో శాంతిభద్రతలు బ్రహ్మాండంగా ఉన్నాయి. రాజాసింగ్ గారు కూడా అన్నారు. దిశ రేప్ కేసు విషయంలో అందరమూ బాధపడ్డాం, నేను కూడా బాధ పడ్డాను. మనందరి ఇళ్లల్లో తల్లులు, భార్యలు, బిడ్డలున్నారు. ఇది అందరికీ కన్సర్న్ ఉన్న ముచ్చటే. దాని మీద ఎంత ఖండించినా తక్కువే. తప్పకుండా మహిళల రక్షణ కోసం తెలంగాణ ఫోర్‌ఫ్రంటులో ఉంది. అదొక్కటే దురదృష్టకరమైన సంఘటన జరిగింది తప్ప వేరే లేదు. శాంతిభద్రతల విషయంలో మనం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నాం. లా అండ్ ఆర్డర్ కోసం దేశంలో మొత్తం ఎన్ని సిసి కెమెరాలు వాడుతున్నారో అందులో 66 శాతం తెలంగాణాలోనే ఉన్నాయని నేను గర్వంగా తెలియజేస్తున్నాను. గతంలో తెలంగాణలో హార్డ్‌లీ ఐదు, పది కూడా లేకుండె. కానీ టిఆర్ఎస్ గవర్నమెంటు హయాంలో ఆరు లక్షల సిసి కెమెరాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇది మన డిజిపి మహేందర్ రెడ్డి గారు, మన పోలీసు శాఖ సాధించిన ఘనత. గౌరవ శాసనసభ్యులు తమ నియోజకవర్గ నిధుల నుంచి కూడా చాలా డబ్బులు ఇచ్చారు. వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రేపు మీకు ఫైనాన్స్ మినిస్టర్ గారు డబ్బులు ఇస్తారో లేదో నాకు తెలియదు. వారు ఏమి ప్రతిపాదించారో నాకు తెలియదు. ఫైనాన్స్ మినిస్టర్ గారు ఇచ్చినట్లయితే దానికి ఫర్‌దర్‌గా మీరు ఇవ్వాలని కోరుతున్నాను. దీనికి ఎంత ఇస్తే అంత మంచిది. ఇది శాంతిభద్రతల అంశం, మన రాష్ట్ర ప్రజల రక్షణకు చెందిన అంశం కాబట్టి ఎంకరేజ్ చేయాలని కోరుతున్నాను.

ఐటి ఎగుమతుల్లో మనం సూపర్ డూపర్‌గా ఉన్నాం. మనల్ని మనం ఎప్పుడూ పొగుడుకోనవసరం లేదు. ఐటి ఎగుమతుల్లో ఐటి వృద్ధిలో జాతీయ సగటు 7 నుంచి 8 శాతం ఉంటే మనం 16 శాతంలో ఉన్నాం. ఇది అద్భుతమైన ప్రగతి.

చివరగా రెండు విషయాలు చెప్పి ముగిస్తాను. నేను ఎక్కువ సమయం కూడా తీసుకోను. మేము కొంత సామాజిక సమతూకం పాటించే విషయంలో ముందుకు పోతున్నాం. కొన్ని ఫలితాలు వచ్చాయి, కొంత సంతోషం కలుగుతోంది. గతంలో లేని పరిస్థితి ఇప్పుడు కనబడుతోంది. చాలా మంచిది. అన్ని రంగాలలో, అంతటా అన్ని వర్గాల ప్రజలకు ప్రాతినిధ్యం పెరిగితేనే కడుపు నిండినట్లుగా ఉంటుంది. అందరికీ అవకాశాలు రావాలి. రానప్పుడు ఆ grouse ఉంటుంది, ఆక్రోశం ఉంటుంది. అది మంచిది కాదు కాబట్టి మేము విశ్వప్రయత్నాలు చేస్తున్నాం. రిజర్వేషన్లు లేని చోట్ల రిజర్వేషన్లు తెచ్చాం. మార్కెట్ యార్డులలో గతంలో రిజర్వేషన్ లేదు, తెచ్చాం అక్కడ కూడా అందరికీ అవకాశాలు వచ్చాయి. తెలంగాణ రాష్ట్రంలో మాపార్టీలో చాలా ఎక్కువగా ఉంది. స్టేట్‌వైడ్‌గా చూస్తే మేము చేపట్టిన చర్యల వల్ల సామాజిక సమతూకం వచ్చింది. ఇది స్టోరీ కాదు. ఇది బాజాప్తు అకౌంట్, ఇది లెక్క. కమిషనర్ ఆఫ్ పంచాయతీరాజ్ కార్యాలయంలో, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో లభించే లెక్కలు ఇవి. ఇవి అసత్యాలు కాదు, రాజకీయ స్టోరీలు కాదు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 538

జడ్‌పిటిసి మెంబర్స్ ఉంటే అందులో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు చెందిన వాళ్లు 65 శాతం ఉన్నారు, ఇతరులు 35 శాతం ఉన్నారు. 65 శాతం వీకర్ సెక్షన్స్ వాళ్లుంటే, 35 శాతం ఇతరులున్నారు. ఎంపిపి ప్రెసిడెంట్స్‌లో 69 శాతం వీకర్ సెక్షన్స్ వాళ్లు, 31 శాతం ఇతరులున్నారు. అదే విధంగా జడ్‌పి ఛైర్మన్లలో 53 శాతం వీకర్ సెక్షన్స్ వాళ్లున్నారు, 47 శాతం ఇతరులున్నారు. అలాగే మున్సిపాలిటీస్, కార్పోరేషన్స్‌కు మొన్న ఎన్నికలు జరిగాయి. వాటికి సంబంధించిన ఛైర్మన్లు, మేయర్లలో 64 శాతం వీకర్ సెక్షన్స్ వాళ్లున్నారు. 36 శాతం మాత్రమే ఇతరులున్నారు. గతంలో డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్‌కు ఎప్పుడు ఎన్నికలు జరిగినా వీకర్ సెక్షన్స్‌కు చాలా తక్కువ అవకాశాలు దొరికేవి. అది ఓపెన్‌గా ఉంటుంది కాబట్టి 90 శాతం ఓపెన్ కేటగిరీ వాళ్లు ఛైర్మన్లుగా వచ్చేది. కానీ ఈరోజు మా పాలమూరు జిల్లా నాయకులు ఒక మైనారిటీ సోదరుణ్ణి డిసిసిబి ఛైర్మన్‌గా చేశారు. వారిని నేను అభినందిస్తున్నాను. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గారి నాయకత్వంలో ఆదిలాబాదు జిల్లా నాయకులు చరిత్రలో తొలిసారిగా ఒక దళిత సోదరుణ్ణి డిసిసిబి ఛైర్మన్‌గా చేశారు, వారిని నేను అభినందిస్తున్నాను. అలాగే ఖమ్మంలో రవాణ శాఖామంత్రి అజయ్‌గారి నాయకత్వంలో బిసికి చెందిన ఒక యాదవ సోదరుణ్ణి డిసిసిబి ఛైర్మన్‌గా చేశారు, వారిని కూడా అభినందిస్తున్నాను. గతంలో డిసిసిబిలు, డిసిఎంఎస్‌ల ఛైర్మన్లలో 90 శాతం ఓ.సి.లే ఉండేవారు, కానీ నేడు రెండూ కలిపి చూస్తే ఓసిల పర్సంటేజీ 56 శాతం మాత్రమే ఉంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా వీకర్ సెక్షన్స్‌కు నేడు 44 శాతం ఇందులో అవకాశం వచ్చింది. ఇది టిఆర్ఎస్ పాలన. ఇది ఎవరైనా చూసుకోవచ్చు. కావాలంటే గౌరవ సభ్యులందరికీ ఈ వివరాలు పంపించాలని మున్సిపల్ మినిస్టర్ గారిని కోరుతున్నాను. మున్సిపల్ మినిస్టర్ లేదా పంచాయతీరాజ్ మినిస్టర్ .. ఇద్దరిలో ఎవరో ఒకరు వివరాలను సభ్యులందరికీ సర్క్యులేట్ చేయండి. రేపు బడ్జెట్ ప్రజెంటేషన్ ఉంది, దాని తర్వాత అందరూ మాట్లాడుతారు కాబట్టి ఇవ్వండి. సామాజిక సమతూకం పాటించడంలో మేము తీసుకున్న వివిధ చర్యల వల్ల ఇటువంటి సత్ఫలితాలు వచ్చాయి. ఇదొక మంచి healthy aspect. ఈ విధంగా ముందుకు పోతున్నామని తమరికి తెలియజేస్తున్నాను.

మేము మాత్రమే పని చేయాలి, మేము మాత్రమే సిపాయిలమని అనడం లేదు. అందరినీ కలుపుకొని చేయాలనే ప్రయత్నంలో ముందుకు పోతున్నాం. ఇంకా చాలా విషయాలున్నాయి చెప్పడానికి. కానీ నేను కౌన్సిల్‌లో కూడా రిప్లై ఇవ్వవలసివుంది. నేను కౌన్సిల్‌కు పోతున్నాను. కాంగ్రెస్ రాజ్యంలో అనేక కథలు జరిగాయి. హాస్పిటల్స్ బాగా లేవని మాట్లాడారు. ఈరోజు హాస్పిటల్స్ గురించి చెబితే వాళ్లు సిగ్గుతో తలదించుకోవాలి. కాంగ్రెస్ పరిపాలనలో, వాళ్ల జమానాలో తెలంగాణలో ఒక్కటంటే ఒక్కటి డయాలిసిస్ కేంద్రం లేదు. కిడ్నీ రోగులు వాళ్ల చావు వాళ్లు చచ్చారు.

4.10 సా. | హైదరాబాదు నగరంలో ఒక్క బస్తీ దవాఖానా గానీ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ గానీ లేదు. కాంగ్రెస్ హయాంలో ఒక్క పిహెచ్‌సీకి కూడా గుర్తింపు లేదు. ఇప్పుడు 84 పిహెచ్‌సిలకు మా ఈటల రాజేందర్ గారి ఆధ్వర్యంలో గుర్తింపు తీసుకురావడం జరిగింది. మేం చెప్పదల్చుకుంటే ఇలాంటివి చాలా విషయాలున్నాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడి ఏది పడితే అది చేయగల్గుతామనుకోవడం తప్పు, అది పద్ధతి కూడా కాదు, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి వైఖరి మార్చుకోవాలి. వారికి ప్రజలు కంటిన్యూగా శిక్ష విధిస్తున్నప్పటికీ వారు సోయిలేని పని చేస్తున్నారు. అది కరెక్ట్ కాదు. గతంలో అడుగంటిన భూగర్భ జలాలు, కాలిపోయే కరెంటు మోటార్లు, భయంకరమైనటువంటి బాధలు, అంతులేని, ఎడతెరిపిలేని కరెంటు కోతలు, కల్తీ విత్తనాలు, నకిలీ విత్తనాలు, రైతులు మరణిస్తే వారి కుటుంబాలు వీధిపాలు, మార్కెట్లలో గిట్టుబాటు ధర లేకపోవడం, విత్తనాలు అడిగితే లాఠీచార్జ్, కరెంటు అడిగితే పోలీసు కాల్పులు, ఆకలి చావులు, వలసలు, పాలమూరు జిల్లా నిండ బొంబాయి బస్సులు వంటివి నేను చదివితే చాన్‌తాడంత దుర్మార్గాలు కాంగ్రెస్ హయాంలో ఉన్నాయి. ఇవన్నీ జరిగినటువంటి సత్యాలు.

ఇదే శాసనసభలో మా శాసనసభ్యులే మా తెలంగాణ ప్రజల బతుకులు ఇలా ఉన్నాయని మాట్లాడారు. తెలంగాణ కవులే "పల్లె పల్లెలో పల్లేర్లు మొలిచె" అనే పాటలు రాశారు. ఇవన్నీ సత్యాలు. ఇటువంటివన్నీ పోవాలంటే ఏ ఒక్క వ్యక్తో, ఏ ఒక్క మంత్రో, ఏ ఒక్క ఎమ్మెల్యేనో పనిచేస్తేనో సాధ్యం కాదు. మొత్తం సమాజం చైతన్యవంతం కావాలి. దాని కోసమే ఒక ఇంటిగ్రేటెడ్ రూరల్, అర్బన్ పాలసీని మేం తెచ్చాము. తూచా తప్పకుండా మేం ఉపవాసమున్నా మంచిదే కానీ గ్రామ పంచాయతీలకు, స్థానిక సంస్థలకు కచ్చితంగా టంచన్‌గా కొత్త సంవత్సరం నుంచి నెలకు రూ.339 కోట్లు విడుదల చేస్తామని మనవి చేస్తున్నాను. అదే విధంగా మునిసిపాలిటీల అభివృద్ధి కోసం ప్రతినెలా రూ.148 కోట్లు విడుదల చేస్తామని మనవి చేస్తున్నాను.

పల్లె ప్రగతి సందర్భంగా నేను కోరిన విధంగా గౌరవ శాసన సభ్యులు, మంత్రులు, జడ్.పి ఛైర్మన్‌లు, మండలాధ్యక్షులు పాల్గొన్నారు. తమరు కూడా పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్నారు. దాంట్లో గెలిచిన ప్రజాప్రతినిధులే కాకుండా ప్రజలను కూడా విశ్వాసంలోకి తీసుకోవాలి, గ్రామంలో ఉండే చదువుకున్న వారు, మేధావులు, పెద్దలు అందరినీ కలిపి కమిటీ వేయమని చెప్పాము. మొత్తం ప్రజాసంఘాల నిర్మాణం జరిగాయి. గ్రామీణ సైన్యం ఈరోజు మొత్తం తెలంగాణ వికాసం కోసం 12వేలా 751 గ్రామ పంచాయతీలలో 8 లక్షలా 20 వేలా 727 మంది ఈ కమిటీలలో సభ్యులయ్యారు. నా అంచనా ప్రకారం గ్రామ సర్పంచులు, జడ్.పి ఛైర్మన్‌లు, మండలాధ్యక్షులు, మా గౌరవ శాసనసభ్యులు, గౌరవ మంత్రివర్యులు ఈ సైన్యాన్నంతా కదిలించి నడిపితే మన గెలిచిన వారితో కలిపితే 10 లక్షల పైచిలుకు ఈ గ్రామాలను బాగు చేయడానికి ఒక మహత్తరమైన సైన్యం కదులుతుంది. 10 లక్షల మంది గ్రామ వికాస సైనికులు కదిలిన తరువాత గ్రామాల నుంచి చెత్తా, చెదారం పోవాలి. గ్రామాలలో పచ్చదనం పెరగాలి. గ్రామాలు పరిశుభ్రంగా కళకళలాడాలి. కరోనా లాంటి దిక్కుమాలిన జబ్బులు రమ్మన్నా మన దగ్గరకు రానటువంటి పరిశుభ్రమైన గ్రామాలు ఉండాలి. అలాగే పరిశుభ్రమైన పట్టణాలు ఉండాలి. దాని కోసం కూడా 3వేలా 465 వార్డులలో 13వేలా 620 ప్రజా సంఘాలు నిర్మాణం జరిగాయి.

మొన్న జరిగిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో 2 లక్షలా 4వేలా 300 మంది ప్రజలు కమిటీల రూపంలో భాగస్వాములయ్యారు. అంటే వెరసి మునిసిపాలిటీలలో గెలిచిన మరో 50వేల మందిని పెట్టుకున్నా మొత్తం కలిపి దాదాపుగా 2 లక్షలా 25వేల మంది వరకు ఉంటారు. అంటే రెండూ కలిపి దాదాపు 12 లక్షల మంది వరకు గ్రామ, పట్టణ ప్రగతికి సైనికులు తయారయ్యారు. మనం గెలిచిన వాళ్లమే గొప్పవాళ్లం అనుకోకుండా వీళ్లను కూడా మనవెంట తీసుకొని అందరం కలిసి ఒక స్ఫూర్తిదాయకమైన పద్ధతులలో ఈ పల్లెలు, పట్టణాలు బాగు చేసుకోవడానికి మేం స్థిర సంకల్పంతో ఉన్నాము. రాష్ట్రంలో అన్ని రకాల ఎన్నికలు ముగిసిపోయాయి. ఇప్పుడు ఎలాంటి ఎన్నికలు లేవు, రాజకీయాలు లేవు. అనవసరమైన, కుచ్చితమైన రాజకీయాలకు లోను కాకుండా ప్రతిపక్షంలో ఉన్న వాళ్లకు కూడా మేం పిలుపునిస్తున్నాము. సుహృద్భావంతో కలిసిరండి. కలిసి పనిచేయడానికి మీరు కూడా భాగస్వాములు కండి. కానీ ప్రతిపక్ష సభ్యులు చిల్లర మల్లర ఆలోచనలతో ప్రగతి నిరోధక శక్తులుగా మారి మాకు ఆటంకం కల్పిస్తామంటే వారిని బుల్డోజ్ చేసి, పక్కకు తోసి ముందుకు పోతాం తప్ప మా ప్రస్థానం కానీ, మా ప్రయాణం కానీ ఆగదు. ఎట్టి పరిస్థితులలో ప్రగతి దిశగా తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతాం.

ఎన్ని ఇబ్బందులొచ్చినా కఠినమైన క్రమశిక్షణతో ఆర్థిక క్రమశిక్షణ కాపాడుతూ ముందుకు పోతున్నాం. ఇదే కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడినా, మేం అప్పులు చేశామని చెప్పినా అది తప్పు అని కేంద్ర ప్రభుత్వమే ఇటీవల పార్లమెంటులో బాహాటంగా ప్రకటన చేసింది. కాబట్టి పూర్తి క్రమశిక్షణతో, పూర్తి నియంత్రణతో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని పోతున్నాము. మాకు ప్రజలందరి దీవెన, సహకారం ఉండాలని, తప్పకుండా అనుకున్న లక్ష్యం సాధించడం కోసం ఏ మాత్రం రాజీ పడకుండా ముందుకు పోతామని గౌరవ

కوشش کی جاری ہے۔ حالیہ عرصہ میں میں نے سی ایم صاحب سے ملاقات کی تھی اور ان سے ایک درخواست کی تھی کہ پرانے شہر کے لال دروازہ میں کالی کی مندر کے نام سے ایک مندر مشہور ہے۔ وہاں پر صرف 120 گز پر وہ مندر ہے۔ اس مندر کی توسیع کے لئے اطراف کے گھر والے اپنی زمینات دینے کے لئے تیار ہیں۔ تو میں نے سی ایم صاحب سے درخواست کی تھی کہ یہ حیدرآباد کی ایک پرانی مندر ہے جہاں پر لاکھوں عقیدت مند آتے ہیں۔ اگر اس مندر کے اطراف کی زمین کو حاصل کیا جائے تو 800 گز پر اس مندر کی تعمیر نو ہو سکتی ہے۔ میں اس ایوان میں آپ کے ذریعہ سی ایم صاحب کا شکریہ ادا کروں گا کہ انہوں نے کہا کہ ہم اطراف کی زمین حاصل کرنے اور اس کی تعمیر نو کے لئے دس کروڑ روپئے منظور کرتے ہیں۔

اس کے ساتھ ہی ساتھ افضل گنج کی مسجد کے لئے بھی سی ایم صاحب نے تین کروڑ روپئے دینے کا اعلان کیا۔ میں اس کے لئے بھی سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں۔

میں آخر میں سی ایم صاحب سے کہوں گا کہ آلیر کے انکاؤنٹر کی جوڈیشل رپورٹ ہے، اس کو منظر عام پر لائیے۔ ایک خانہ مسجد جس کو جی ایچ ایم سی نے شہید کیا تھا، اس کی بھی اگر آپ دوبارہ تعمیر کریں گے تو مسلمانوں میں اور اعتماد پیدا ہوگا۔ یہ یکجہتی کا ہم جو پیغام دے رہے ہیں، اس کے بارے میں میڈیا میں حیرت کا اظہار کیا گیا کہ اکبرالدین اویسی اور ایم آئی ایم نے مندر کے لئے آواز اٹھائی۔ میں سمجھتا ہوں کہ میں عوام کا نمائندہ ہوں اور بحیثیت عوامی نمائندہ میری نظر میں مسلمان بھی اتنا ہی عزیز ہے جتنا ہندو ہے، اور ہر آنے والے فریادی کی فریاد سننا ہماری ذمہ داری ہے، اور حکومت نے بھی یہ واضح کیا کہ ہاں، ہمارے لئے سب برابر ہیں، ہم افضل گنج کی مسجد کی تزئین نو کے لئے بھی دیں گے، مکہ مسجد کے لئے بھی دیں گے اور لال دروازہ کی مندر کے لئے بھی دیں گے۔ میں اس کے لئے سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں۔

جناب کے۔ چندر شیکھر راؤ (SRI K.CHANDRASHEKAR RAO): اکبر صاحب نے جن چیزوں کا ذکر کیا ہے، میں بالکل ان باتوں سے متفق ہوں۔ ہم سپریم کورٹ میں ہر حال میں لڑیں گے۔ ہم نے اچھے سے اچھے وکلا کو رکھا ہے۔ اس میں کوئی فکر کرنے کی ضرورت نہیں ہے۔ میں نے سب ہی چیزوں کو نوٹ کیا ہے۔ ان ساری باتوں کے بارے میں مجھے کوئی اعتراض نہیں ہے۔ حکومت ہر چیز پر عمل کرنے کے لئے تیار ہے۔ اس سے پہلے بھی اکبر صاحب نے مجھ سے مل کر لال دروازہ کی کالی کی مندر کے لئے اور افضل گنج کی مسجد کے لئے رقم مانگی تھی۔ میں ان کا شکریہ ادا کرتا ہوں۔ آپ نے مندر کے لئے جو پیسے مانگے، اور جس انداز سے مانگے، یہ ہمارے لئے بہت فخر کی بات ہے کہ تلنگانہ کی گنگا جمنی تہذیب کا ایک اچھا پیغام آپ نے بھیجا ہے۔ اسی طرح تلنگانہ جئے، لاکھوں سال تک جئے، جب تک سورج چاند رہے تب تک تلنگانہ اسی طرح امن و شانتی اور بھائی چارہ سے جئے، یہ میں دل سے چاہتا ہوں۔ میں پھر ایک بار آپ کا شکریہ ادا کرتا ہوں۔ آپ نے جو بھی باتیں کہی ہیں، میں نے ان کو نوٹ کر لیا ہے۔ میں سو فیصد ان باتوں سے متفق ہوں۔ آگے آپ کو اختیار ہے۔

శాసనసభ్యులకు, ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ మనవిచేస్తూ తమరిచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానాన్ని ఆమోదించాల్సిందిగా సభ్యులను కోరుతూ నేను ముగిస్తున్నాను.

4.20
సా.

جناب اکبرالدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): محترم اسپیکر صاحب! میں سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں کہ ہم نے بہت سارے مسائل اٹھائے تھے، جن کا انہوں نے مکمل جواب دیا۔ میں صرف تین، چار clarifications آپ کے ذریعہ سی ایم صاحب سے چاہوں گا۔ سب سے پہلے تو میں کہوں گا کہ چار فیصد تخفظات جو متحدہ آندھرا پردیش میں مسلمانوں کو دیئے جا رہے تھے، اس کا مقدمہ سپریم کورٹ میں آیا ہے۔ میں آپ کے ذریعہ سی ایم صاحب سے درخواست کروں گا کہ وہ ماہرین اور وکلاء کی ایک میٹنگ بلا کر ان کو خاص طور پر احکامات دیں کہ ان چار فیصد تحفظات کا تحفظ ہونا چاہئے اور ان کی بقاء کے لئے جو بھی قانونی جدوجہد ہے، وہ کی جائے۔

دوسری چیز میں نے عثمانیہ یونیورسٹی کے تعلق سے بھی مسئلہ اٹھایا تھا کہ اس کے سو برس ہو چکے ہیں۔ میں سی ایم صاحب سے پھر سے کہنا چاہوں گا کہ عثمانیہ یونیورسٹی کی حالت بہت خراب ہے اور اگر اس پر توجہ نہیں دی جائے گی تو اس کا UGC recognition بھی ختم ہو جائے گا۔ تو میں سی ایم صاحب سے یہ بھی درخواست کروں گا کہ اس پر بھی توجہ دیں۔

سی ایم صاحب نے اس ایوان میں اعلان کیا تھا کہ اردو اسکولس کی مخلوعہ جائیدادوں کو پر کرنے کے لئے ایک علحدہ ڈی ایس سی کا انعقاد عمل میں لایا جائے گا۔ اس علحدہ ڈی ایس سی کا انعقاد ابھی تک نہیں ہوا۔ اس تعلق سے بھی میں سی ایم صاحب کو توجہ دلانا چاہوں گا۔

وقف بورڈ کے تعلق سے سی ایم صاحب واقف ہیں کہ اوقافی جائیدادیں تباہ و برباد ہو رہی ہیں۔ ایم ایل ایز اور ایم پیز کی category میں جن ممبروں کا انتخاب ہوتا ہے، وہ نہیں ہوا ہے۔ تو میں سی ایم صاحب سے درخواست کروں گا کہ آپ اوقافی جائیدادوں کے تعلق سے اگر ایک میٹنگ بلا لیں تو بہت اچھا ہوگا۔

میں آخر میں سی ایم صاحب کا شکریہ ادا کروں گا کہ انہوں نے مکہ مسجد کی تزئین نو کے لئے آٹھ کروڑ روپئے دیئے کام ہو رہا ہے لیکن سست رفتار ہے، اور اس کی وجہ یہ ہے کہ محکمہ آثار قدیمہ سے مشاورت کے بغیر تزئین نو کا کام نہیں کیا جا سکتا، اور فی الحال محکمہ آثار قدیمہ کے ڈائرکٹر کے نہ ہونے کی وجہ سے کام تاخیر سے ہو رہا ہے۔ اگر کسی کو اس کا اضافی چارج دے دیا جائے تو مکہ مسجد کے کام تیزی سے ہو سکتے ہیں۔ رمضان کی آمد قریب ہے اور رمضان میں وہاں پر مصلیوں کی بڑی تعداد آتی ہے۔

میں سی ایم صاحب سے یہ بھی کہوں گا کہ اسلامک کلچرل سنٹر کی آپ نے منظوری دی اور اس کے لئے زمین الاٹ کی گئی۔ اگر آپ اس کا افتتاح کر دیں تو میں آپ کا ممنون و مشکور رہوں گا۔

اسپیکر صاحب! میں آخر میں آپ کے ذریعہ ایوان کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ نفرت کا ماحول پیدا کرنے کی

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు శ్రీ కె. రాజగోపాల్ రెడ్డి గారు మాట్లాడిన un-parliamentary expressionsలను రికార్డుల నుండి తొలగించడం జరుగుతుంది. The question is:

That an Address be presented to the Governor as follows:-

"That the Members of Telangana Legislative Assembly, assembled in this Fifth Session are deeply grateful to the Governor for the Address, which she has been pleased to deliver to the Members of Second Telangana Legislative Assembly on 06.03.2020."

(PAUSE)

The Motion was carried and Address was presented to Hon'ble Governor.

MR. SPEAKER:- The House is adjourned to meet again at 11:30 A.M. on Sunday, the 8th March, 2020.

(The House then adjourned at 04:25 P.M., to meet again at 11.30 a.m., on Sunday, the 8th March, 2020)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."